

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



**17 వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 316 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఫిబ్రవరి, 19, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## డ్రగ్స్,ఫుడ్ సేఫ్టీ విభాగాలను

### వైద్య,ఆరోగ్య శాఖకు అధిక నిధులు కేటాయిస్తాం..

# ఆధునికీకరణ చేస్తాం

- ప్రజా ప్రభుత్వంలో డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాల బలోపేతం: డిప్యూటీ సీఎం
- జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లాంటోరియంలు: భట్టి విక్రమార్క
- రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధుల కేటాయింపు
- అందుబాటులోకి పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు
- రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



**హైదరాబాద్,ఫిబ్రవరి,18,తెలంగాణ పత్రిక : పేద,మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయిం పులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో నేడు జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో సమావేశంలో భట్టి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు.** గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వంలో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరణ చేస్తాం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి, పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందు బాటులోకి తీసుకొస్తాం అన్నారు. రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమా ర్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెట రీ హరిత తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు...

### - సీఈసీ ఎంపికపై రాహుల్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి,18 : భారత ఎన్నికల సంఘం నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఈ ఎంపికపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా నియామకం సరికాదని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అర్ధరాత్రి సమయంలో నిర్ణయం తీసు కోవడం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల కమిషనర్ ఎంపికకు సంబంధించి కమిటీ సమావేశంలో అభ్యంతరాల నివేదికను మోదీ, అమిత్ షాలకు అందించామని రాసుకొచ్చారు. కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యంలేని స్వతంత్ర ఎన్నికల కమిషన్లో అత్యంత ప్రాథమిక అంశం ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ అని తెలిపారు సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అర్ధరాత్రి సమయంలో నూతన సీఈసీని ఎంపిక చేశారని విమర్శించారు.



## చరిత్ర సృష్టించి నేటికి పదకొండేళ్లు: హరీశ్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి,18, తెలంగాణ పత్రిక : చరిత్ర సృష్టించి 11 ఏళ్లు అయిందని, సరిగ్గా 2014 ఫిబ్రవరి 18వ తేదీన లోక్ సభలో తెలంగాణ బిల్లుకు (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు) ఆమోదం లభించిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందని, 2014లో ఇదే రోజున నవచరిత్రకు పునాది పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ కృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఫలించింది ఈరోజే(2014 ఫిబ్రవరి 18) అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని ప్రజా ఉద్యమం కారణంగా పదకొండేళ్ల క్రితం లోక్ సభలో తెలంగాణ బిల్లు పాసైందని గుర్తు చేసుకున్నారు.

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఖరీదైన కార్లతో స్టంట్...

### అరెస్ట్ చేసిన పోలీసులు - టయోటా ఫార్చ్యూనర్, బీఎండబ్ల్యూ కార్లతో రింగ్ రోడ్డుపై స్టంట్ నిందితుల అరెస్ట్ - లగ్జరీ కార్లను సీజ్ చేసిన పోలీసులు



హైదరాబాద్, ఫిబ్రవరి,18, తెలంగాణ పత్రిక: హైదరాబాద్లో రెండు లగ్జరీ ఎస్యూవీ కార్లతో ప్రమాదకర స్టంట్ చేసిన నిందితులను రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లగ్జరీ కార్లతో స్టంట్ చేసిన యువకులను అబ్దుల్లా, సిద్ధిక్గా గుర్తించారు. వారిని పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. స్టంట్ చేసిన రెండు లగ్జరీ కార్లను పోలీసులు సీజ్ చేశారు. ఫిబ్రవరి 9వ తేదీన ఔటర్ రింగు రోడ్డులోని ఐదు వరుసల రహదారిపై టయోటా ఫార్చ్యూనర్, బీఎండబ్ల్యూ కార్లతో విన్యాసాలు చేసినట్లు సీసీ కెమెరా ఫుటేజీ రికార్డు అయింది. ఆ కార్లను ఒకేచోట సర్కిల్గా తిప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్గా మారింది.

## ఫేక్ న్యూస్... ప్రధానమైన ముప్పు..

### షీల్డ్-2025' సదస్సులో సీఎం రేవంత్



హైదరాబాద్, ఫిబ్రవరి,18, తెలంగాణ పత్రిక: తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నేటి నుంచి రెండు రోజుల పాటు 'షీల్డ్-2025' కాన్క్లేవ్ నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కొనుగొనడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే సైబర్ సేఫ్టీలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్గా నిలపడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు షీల్డ్ 2025ని నిర్వహించుకున్నట్లు వెల్లడించారు. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు.. ప్రభుత్వం నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంద న్నారు. తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్గా మార్చాలని తెలిపారు.దేశ ంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812కోట్లు దోచుకున్నారని ఒక అంచనా ఉందని, ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు అని తెలిపారు. ఈ రోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు.

### తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో నిందితులకు ముగిసిన

## సిట్ విచారణ

**నలుగురు నిందితులను ఐదు రోజుల పాటు విచారించిన సిట్ నిందితులకు తిరుపతి రుయా ఆసుపత్రి లోవైద్య పరీక్షలు..**



హైదరాబాద్, ఫిబ్రవరి,18, తెలంగాణ పత్రిక : తిరుమల కల్తీ నెయ్యి కేసులో నిందితులకు సిట్ విచారణ నేటితో ముగిసింది. తిరుపతిలో సిట్ కార్యాయంలో ఐదురోజుల పాటుఈ విచారణ సాగింది.సిట్ అధికారులు కస్టడీలో వివిధ అంశాలపై సమాచారం రాబట్టారు. భోలేబాబా డెయిరీ మాజీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, శ్రీవైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్ కాంత్చావ్డా, ఏఆర్ డెయిరీ ఎండీ రాజశేఖరన్ లనుసిట్ప్రశ్నించింది. నలుగురు నిందితులకు తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

# మిర్చి మార్కెట్లో రైతుల ధర్నా

### - బోర్డు ఏర్పాటునకు డిమాండ్ - మిర్చి బోర్డు ఏర్పాటు చేస్తేనే రైతులకు మేలు
### - నాఫెడ్ ద్వారా క్వింటా 25 వేలకు కొనుగోలు చేయాలి
### - మిర్చి ధర తగ్గింపునకు పాలకులదే బాధ్యత - రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



ఖమ్మం,ఫిబ్రవరి,18, తెలంగాణ పత్రిక : పడిపోతున్న మిర్చి ధరలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు అన్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈ ఏడాది సగానికి ధర పడిపోయింద ని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింపయ్యాయని ఆయన తెలిపారు. మంగళవారం ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డులో రైతులు ఆందోళన చేశా రు. సీపీఐ,రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో రైతులు పలు నినాదాలు చేశారు.మిర్చికొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మార్కెట్ ముట్టడి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రైతులకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడంతో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతించారు.

**ధర పెంపునకు చర్యలు**

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హన్మంతరావు ఆందోళనకారులకు సర్ధిచెప్పారు. త్వరలో రైతులు, వ్యాపారుల సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. మిర్చి ధర పెంపునకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతు సంఘం నేతలతో కూడా ఆయన మాట్లాడారు. మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

**నాఫెడ్ ద్వారా ధర పెంచాలి**

ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ నాఫెడ్ ద్వారా మిర్చిని క్వింటా ఒక్కింటికి రూ. 25 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలన్నారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని కోరారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తోందని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేటర్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తోంద న్నారు. వ్యవసాయ ఉత్పత్తి ధరలను స్థిరీకరించి సాగుకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్సీ వర్గీకరణ అంశం...

### - ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగింపు
### - ఎస్సీ వర్గీకరణ అంశంపై జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో కమిషన్
### - షమీమ్ అక్తర్ కాలపరిమితిని మార్చి 10 వరకు పొడిగించిన ప్రభుత్వం
### - గతంలో ఒకసారి గడువు పొడిగించిన ప్రభుత్వం



హైదరాబాద్, ఫిబ్రవరి,18, తెలంగాణ పత్రిక : ఎస్సీ వర్గీకరణ అంశంపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ను ఏ ర్పాటు చేసింది. ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేసి సి ఫార్సు చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమి షన్గా గత ఏడాది నవంబర్ 11వ తేదీన బాధ్యతలు చేపట్టారు. వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసి రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. మొదటిసారి, జనవరి 10వ తేదీన గడువు ముగియడంతో ఈ కమిషన్ కాలపరిమితిని ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. కమిషన్ ఇటీవలే ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో అభ్యంతరాలను పునఃపరిశీలించాలని సూచిస్తూ కమిషన్ కాలపరిమితిని మార్చి 10వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలుగు జానపద కళారూపాలలో

# చిందు భాగోతం ప్రముఖమైనది

### - ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య
### - తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ, ఇండస్ బుక్ ట్రస్టు ఆధ్వర్యంలో
### - ఘనంగా తెలంగాణ చిందు యక్షగాన నాటకోత్సవాలు

పాలకుర్తి,ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక): తెలుగు జానపద కళారూపాలలో చిందు భాగోతం ప్రముఖమైనదని, అనేకమైన అంశాలతో ప్రత్యేకత కల్గిన జానపద నాటకం శతాబ్దాలుగా ప్రజల్లో జీవిస్తున్న భారతం, భాగవతం, రామాయణం పురాణ గాథాలను సామాన్య ప్రజలకు జన రంజకంగా ప్రదర్శనలు చేస్తున్న పురాతన జానపద కళారూపం చిందు యక్షగానం అని, ప్రాచీనమైన చారిత్రక నేపథ్యం కల్గివుందని ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య అన్నారు. తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ, ఇండస్ బుక్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆరూరి సుధాకర్ ఆధ్వర్యంలో చిందు యక్షగాన నాటకోత్సవాలు మంగళవారం మండల కేంద్రంలో కన్నుల పండువగా సాగాయి. చిందు యక్షగానంలో పౌరాణిక కథలతో పాటు పలు సామాజిక అంశాలపై ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం సంజీవ, గడ్డం రఘుపతి, గడ్డం సోమరాజు బృందాలు ప్రదర్శనలిచ్చారు. పౌరాణిక పాత్రల్లో కళాకారులు ఒదిగిపోయారు. అనంతరం పద్మశ్రీ గడ్డం సమ్మయ్య తో కలిసి డాక్టర్ సుధాకర్ కళాకారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో నిచ్చెన మెట్ల అసమానతలతో నిర్మాణమైన కుల వ్యవస్థ పైన దిక్కార స్వరం వినిపించిన ఏకైక జానపద కళారూపం చిందు భాగోతమని అన్నారు. ఈ కళారూపం తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి పొందిందని, తెలంగాణ ప్రాంతంలోనే కాక మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో కూడా చిందు భాగోతం ప్రదర్శిస్తున్నారని అన్నారు. యక్ష గాన కళారూపాలను ప్రదర్శిస్తూ చిందు కళాకారులు నేటికీ ఈ కళకు జీవం పోస్తున్నారని తెలిపారు.



యక్షగాన కళారూపాలు ఎంతోమందికి జీవనోపాధిని అందించడంతోపాటు ప్రజలకు విజ్ఞాన వినోదాలను అందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమాల ప్రారంభానికి ముందు తెలంగాణ తల్లీ, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిందు నాటక ప్రదర్శనాలు, కళాకారులకు సన్మానం చేసి గౌరవించుకున్నారు. వారి కళ విశిష్టత, సంప్రదాయం, సంస్కృతిని కాపాడుకోవాడానికే ప్రముఖ పరిశోధకులతో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఆచార్య భట్టు రమేష్, తాడి ప్రకాశ్ రావు, డాక్టర్ గడ్డం వెంకన్న, డాక్టర్ మార్గం లక్ష్మినారాయణ, గుడిపల్లి రవి అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం సంజీవ, గడ్డం రఘుపతి, గడ్డం సోమరాజు బృందాలు పాల్గొన్నారు.

## కుదువ పెట్టిన పుస్తెలతాడు దొరకడంతో

# రైతుకు అందజేసిన బ్యాంకు మేనేజర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 18 :రాజాపేట పట్టణ కేంద్రంలోని ఎస్. బి. ఐ. బ్యాంకులో కాకర్ల కమరాకర్ దంపతులు కుదువ పెట్టిన పుస్తెలతాడును ఎట్టకేలకు కనుగొన్న బ్యాంకు మేనేజర్ మంగళవారం రైతుకు అందజేశారు.11 నెలల క్రితం కాకర్ల కమలాకర్ అనే రైతు నాలుగు తులాల పుస్తెలతాడు కుదవపెట్టి మూడు లక్షల రూపాయలు లోన్ తీసుకున్నారు.గత శనివారం వడ్డీ అసలు చెల్లించేందుకు బ్యాంకుకు కమలాకర్ రాగా కుదవ పెట్టిన బంగారు పుస్తెలతాడు దొరకపోవడంతో బ్యాంకు మేనేజర్ గడువు అడిగి ఎట్టకేలకు సోమవారం రాత్రి దొరకబట్టారు.కుదువ పెట్టిన బంగారం భద్రంగా ఏర్పాటు చేసిన సంచి నంబర్ నమోదు చేయడంలో అస్పష్టత ఉండడంతో ఈ గందరగోలం పరిస్థితి నెలకొందని బ్యాంకు మేనేజర్ ఉస్మాన్ పాష తెలిపారు. సుమారు 900 మంది అకౌంట్లు ఉన్నాయని అందుకే కొంత జాప్యం జరిగిందని మేనేజర్ తెలిపారు.



## ఆర్టీసీ పై ప్రయాణికులు లేరు-ప్రయానికులపైనే మనం ఆధారపడి ఉన్నామనే సంగతి మర్చిపోవద్దు-ఆదిలాబాద్ ఆర్.యం



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 18:- ఆర్టీసీ ఎం.డి. సజ్జనార్ సూచనల మేరకు నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో ప్రోజెక్టర్ ద్వారా పవర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ రీజియన్ డిప్యూటీ ఆర్.ఎం. (ఎమ్) ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని, సృజనాత్మకతను పెంచుకోవడానికి ఈ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగులు ఇది నాది ఈ సంస్థ నాది అనేల పనిచేయాలని, అప్పుడే మనం తృప్తి చెందు తామని, ప్రతి ఒక్క ఉద్యోగి స్వంత పనిలాగా భావించి పనిచేయాలని, ప్రయాణికుల మన్ననలు పొందాలని, ప్రయాణికుల పట్ల మార్యదగా ప్రవర్తించాలని, ప్రయాణికుడు మనపై ఆధార పడి లేదని ప్రాణికుని పైనే మనం ఆధారపడి ఉన్నామని అందరూ ఆలోచించాలని డిప్యూటీ ఆర్ ఎం.( ఎమ్ ) ప్రవీణ్ కుమార్ తెలిపారు. డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ ద్వారా అందరూ నేర్చుకోవలసింది ఎంతో ఉ ందని, ఈ క్లాసులు రోజు ఉంటాయని, మన డిపో లో ఉన్న ప్రతి ఉద్యోగి ఈ క్లాసులకు రావాలని ప్రతి రోజు ఉదయం 9 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు నిర్వహిస్తామని తను తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్, ఏ.ఈ.( ఎం) నవీణ్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 18: భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు.ఈ సందర్భంగా మంగళవారం చొప్పదండి పట్టణంలో అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలిలో ఏనాడు ప్రస్తావించలేదని, తెరాసకు అభ్యర్థులు కరువయ్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ ఎమ్మెల్సీఅభ్యర్థి లేరని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గ్రూప్1 ఉద్యోగుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర బిజెపి కార్యకర్తలదే అని, 317జీవోను



రద్దు చేయాలని ఉపాధ్యాయుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దే అని నిరుద్యోగుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొమరారాం రేంజ్ కార్యంలో ఏసీబీ దాడులు

### ఏసీబీకి చిక్కిన రేంజర్ ఉదయ్ కిరణ్,మరియు బీట్ ఆఫీసర్ నోనావత్ హరిలాల్.



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందరు మండల కేంద్రంలోని, కొమరారం రేంజ్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగినాయి, కొమరారం గ్రావెల్ తోలుకునేందుకు, ఓ వ్యక్తి నుంచి 30 వేల రూపాయలు డిమాండ్ చేయగా సదురు వ్యక్తి ఏసీబీ ని ఆశ్రయించగా, ఈరోజు కొమరారం రేంజ్ కార్యాలయంలో 30 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా, ఏసీబీ వారు రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగింది, ఇలాంటి అవినీతి పాల్పడుతున్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, గత కొద్ది కాలముగా ఏసీబీ దాడులు ముమ్మరంగా, జరుగుతున్న గాని, ఎలాంటి భయం లేకుండా అవినీతికి పాల్పడుతున్నారు, ఇలాంటి అవినీతి దారులను, ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని, అమాకులైన ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తూ, వాని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, ఇలాంటి అవినీతి ఆఫీసర్లను, నుండి మమ్మల్ని కాపాడండి అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి క్యాంప్ ఆఫీస్ లో

# ఘనంగా క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం

### గిరిజన ఉపాధ్యాయులు శ్రేయస్సు టిఎస్ టిడబ్బులుటియు సంఘం కృషి చెయ్యాలి :ఖుష్బ గుప్తా

కొమురంభీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18,తెలంగాణ పత్రిక : ఐటీడీ ఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయం లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాఖల తరపున ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం టిఎస్ టిడబ్బులుటియు తరుపున ఘనంగా సన్మానించారు, తొలత పూల బొకే ఇచ్చి శాలువా మెమోంటో తో ఘనంగా సన్మానం చేసారు, ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ గిరిజన మారుమూల ప్రాంతం లో పని చేస్తున్న ఉద్యోగ ఉ పాధ్యాయులు శ్రేయస్సు కోసం సంఘం ఎల్లపుడు ముందు ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు మద్దతు ఉంటుందని చెప్పారు, ఆమె మాట్లాడుతూ 1983 లో ప్రారంభించిన ఈ సంఘం గిరిజన సంక్షేమ శాఖా లో పని చేసే ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకెళ్లాలని ఇది గిరిజన సంక్షేమ శాఖా ఉద్యోగులకు మాతృ సంఘం అని పేర్కొన్నారు, ఈసందర్భంగా టిఎస్ టిడబ్బులుటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి.అశోక్ మాట్లాడుతూ ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా మారుమూల గిరిజన అటవీ ప్రాంతం లో విధులు నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ శాఖా ఉపాధ్యాయులు సంక్షేమం కోసం ఎప్పటికి ముందు వరుస లో ఉంటుందని, ఆశ్రమ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు,ఈసందర్భంగా ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు మడావి లక్ష్మన్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలు నుండి అపరిష్కృతంగా ఉ న్నా ఉపాధ్యాయులు సమస్యలు పైనా ప్రాజెక్ట్ అధికారి స్పందించాలని చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులు ను ఇబ్బంది పెట్టకుండా పెద్ద మనసు తో మానవతా దృక్పధం తో అలోచించి ఇప్పటి వరకు ఉపాధ్యాయులు పైనా తీసుకున్న చర్యలు ఉపసంవరించాలని కోరారు, తదనంతరం కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ముఖ్యంగా



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఐదుగురు సి ఆర్ టి లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అదేవిదంగా రెగ్యులర్ ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ కొత్త ఉ త్తర్వులు కూడా వాపసు తీసుకోవాలి గిరిజన సంక్షేమ శాఖా ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్ గా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నుండి సస్పెండ్ అయినా వారిని తిరిగి విధుల్లోకి నియామకం చేయాలనీ, అదే విధంగా గిరిజన సంక్షేమ శాఖా ప్రాథమిక విద్యా ను పటిష్టం చేయాలంటే పి ఏం ఆర్ సి లను బలోపేతం చేయాలనీ ఎస్ సి ఆర్ పిల ఎఫ్ టి ఏ పెంచాలని ప్రాజెక్టు అధికారి కీ విన్నవించడం జరిగింది, అన్ని సమస్యలు ఓపికగా విన్న ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ముక్యంగా సి ఆర్టీ ల తొలగింపు విషయం పైన ఆలోచిస్తానని చెప్పారు, ఈసందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోషం వ్యక్తం చేసారు, చాలా సాహూర్దయ వాతావరణం లో చర్చలు జరగడం శుభపరిణామం అని సంఘం భాద్యులు అభిప్రాయం వ్యక్తం చేసారు. కార్యక్రమం లో పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ శివాజీ, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మంగ నారాయణ,కార్యదర్శులు జగ్గారావ్ ,పర్చాకి హన్మంత్ రావ్,మహిళా కార్యదర్శి చంపావతి, మున్నిబాయి నాయకులు రాథోడ్ పార్తిరామ్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల లో బీజేపీ అభ్యర్థి నే గెలిపించండి



హుజురాబాద్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక)పట్టభద్రుల ఎమ్మెల్సీ కరీంనగర్, నిజామాబాద్,మెదక్,అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల బీజేపీ అభ్యర్థి డాక్టర్ చిన్నమలై అంజిరెడ్డి కి మద్దతుగా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట మండల మండల కేంద్రం లో మరియు సిరిసేడు, కనగర్తి, టేకుర్తి, మల్యాల గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సి నియోజకవర్గ కన్వీనర్ రాంగోపాల్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి సంపత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి ఇంటికి వెళ్లి గ్రాడ్యుయేటర్స్ ని కలిసి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కౌన్సిల్ లోకి నిరుద్యోగుల ప్రశ్నించే గొంతుగా డాక్టర్ చిన్నమలై అంజి రెడ్డిని పంపించండి అలాగే ప్రభుత్వ ఉద్యోగుల అనేక సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి డాక్టర్ చిన్నమాలై అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థించారు. దేశం కోసం నరేంద్ర మోదీ సుపరిపాలన కోసం నిరంతరం కష్టపడుతూ ఉన్నారు కానీ ఈ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరని ప్రజల మనసు నుండి విశ్వాసం కోల్పోయిందని రకరకాలుగా పథకాలను ప్రకటనలు చేస్తూ తికమకలకు గురి చేస్తున్నారని రేవంత్ రెడ్డి పరిపాలన పూర్తిగా విఫలమైందని అన్నారు రాబోయేది ఈ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమని అదేవిధంగా మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి బలపరిచిన అభ్యర్థి అయిన అంజిరెడ్డి కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరనైనది. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,348బూతు ఇంచార్జి అబ్బిడి తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు,ప్రబారీలు తడిగోప్పుల రమేష్, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి, రావుల అశోక్, కనుమల్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊక దంపుడు ఉపన్యాసాలకే

# పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు

### - గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 :కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు గీత కార్మికుల కుటుంబాల పట్ల అమలు చేయక పోవడంతో ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ఊక దంపుడు ఉ పన్యాసాలేనని రాష్ట్ర గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బోలగాని జయరా ములు విమర్శించారు.రాజపేట మండలం నెమిల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పాలసిద్ధులు ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందగా మంగళవారం మృతి విషయాన్ని కుటుంబ పరిస్థితిని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజ్ గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు కు సమాచారం చెప్పిన వెంటనే జయరాములు కాన సంస్థ వారికి వివరించారు. వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తక్షణమే అందజేశారు.ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య పాల స్వాతికి కేజీకే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అందజేసి పరామర్శించారు.ఈ సందర్భంగా బొలగాని జయరాములు మాట్లాడుతూ.. నిత్యం ప్రమాదం అంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్న కల్లుగీత కార్మికుల పట్ల ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపెట్టకపోవడం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమని వృత్తి లో ప్రమాదాలను నివారించడానికి సేఫ్టీ మోకులను ఇస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాల వరకే పరిమితం అయ్యారని కార్మికులకు సేఫ్టీ మోకులను అందించడంలో



విఫలమయ్యారని అందరికీ అందించి ఉంటే వృత్తి లో ప్రమాదాలు తగ్గేవని ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ తక్షణమే సేఫ్టీమోకులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికుడు పాల సిద్ధులు కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు విషయం తెలుపగానే స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి సేవలు కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఎంతో ఉ పయోగపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నేమీలె మహేందర్ గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య గౌడ్. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్ నెమిలే గీత సొసైటీ అధ్యక్షులు నమిలె పాండు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నపల్లి పల్లె దవాఖాన (సబ్ సెంటర్) ప్రారంభించాలి

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): భద్రాచలం ఏజెన్సీ మండలంలో మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందుబాటులో తేవాలని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ అన్నారు, కుర్నపల్లి గ్రామంలో ప్రభుత్వం పల్లె దావాఖాన కేటాయించిన, గాని పారంబానికి నోచుకోక ఎన్నో నెలల తరబడి ఉన్నదని, దీనివల్ల మారుమూల అటవీ ప్రాంత ప్రజలు వైద్యం కొరకు ఎదురుచూపు చూస్తున్నారని,ప్రజా ప్రతినిధులు కానీ ప్రభుత్వ అధికారులు సొరవ చూపకపోవడంతో చుట్టుపక్క గ్రామాలు పూర్తి ఆదివాసి గ్రామాల నుండి వైద్యం అందక నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, గత సంవత్సరం డిసెంబర్ లో అర్ధరాత్రి పురిటి నొప్పులతో సమయానికి వైద్యం అందక పసికందు మరణించిందని, ఇలా ఎన్నో ప్రాణాలు పోయే అవకాశం ఉన్నదని, వైద్యం తక్షణమే పల్లె దవాఖాన ప్రారంభించి వైద్య సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,



# సంపాదకీయం

## పెట్టుబడి రహిత పంటల సాగు సాధ్యమేనా?

ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం లేక శూన్య పెట్టుబడి (కృత్రిమ రసాయన రహిత లేక పర్యావరణ హిత) వ్యవసాయాల ప్రచారం నడుస్తున్నది. ఈ తరహా వ్యవసాయం రైతుల్ని వ్యవసాయ సంక్షోభం నుండి బయట పడెయ్యటమేకాక రైతు సాధికారతకు, రైతు రక్షణకు దోహద పడుతుందని చెప్పబడుతున్నది. ఇది ఎంత వరకు సాధ్యం? శాస్త్ర విజ్ఞానం ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసి, ప్రగతికి దోహద పడాలని ఆశించే 'జన విజ్ఞాన వేదిక' ఆ అంశం మీద చర్చ నడవాలని ఆశిస్తున్నది. శ్రమకు తగ్గ ఫలితం, పొం దుతున్న ప్రతిఫలానికి తగిన శ్రమ సమాజానికి ఇరుసుగా ఉం డాలి! అందరికీ పోషకాహారం, సౌకర్యవంతమైన నిలువ నీడ, విద్య, వైద్య సౌకర్యాలు ఇవ్వగల సమాజం కావాలి! అయితే దానికి సోషలిజమే పరిష్కారమన్న 'మార్క్సిజం'ను అందుకొన్న లెనిన్, స్టాలిన్, మావో, హెూచిమిన్, కాస్ట్రోల వరవడిని ఆపేదెలా? ప్రపంచంలో "సోషలిస్టు జాడ్యం తగ్గేదెలా"? వంటి అంశాలతో అమెరికా రూజ్‌వెల్ట్ ప్రవేశ పెట్టిన 'న్యూ డీల్' (అమెరికా మార్క్ సోషలిజం) థియరీ ఫలితమివ్వలేదు. ఆ కూడలిలో ఉద్భవించిన మేధావుల (మాయగాళ్ల) ప్రతిరూపమే "రీగన్-థాచర్-కిసింజర్" స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం. దాని ప్రభావితులైన గోర్బచేవ్-డెంగ్ సియావులు (తాత్వికత) ప్రపంచ వరవడిని మరో వైపుకు తిప్పారు. ఫలితంగా గాంధీలు, నరసింహారావులు, చిదంబరంలు, ముఖర్జీలు, మన్మోహన్లు భారతదేశంలో ఉద్భవించారు. వారి వారసులు మన రాష్ట్ర పాలకులలోనూ వున్నారు. వీరి వల్ల వర్ధమాన దేశాలకు కీలకమైన సంక్షేమ పథకాలు, సామాజక సంస్కరణలు అటకెక్కించబడ్డాయి. 'అభివృద్ధి'కి అర్థం మారిపోయింది. వాణిజ్య వ్యవస్థల దిశ మారింది. ప్రపంచీకరణ రూపాంతరం చెందింది. 'స్వేచ్ఛా వాణిజ్యం' రెక్కలు విప్పిన ఫలితంగా అభివృద్ధి చెందే దేశాల కీలక రంగం – వ్యవసాయం – బలి చేయబడ్డది. దానికి తార్కాణమే భారత వ్యవసాయ ముఖ్య పాత్రధారులైన రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యలకు పాల్పడే, నిత్యం వలసలు వెళ్లే స్థితి వచ్చింది. ఆహార భద్రతకు తిలోదకాలిచ్చే మార్పులు వచ్చాయి. ఆయుధాలతో పాటు ఆహారం కూడా దిగుమతి చేసుకోవచ్చనే ధోరణి ప్రబలింది. సమాంతరంగా కుటుంబ వ్యవసాయ పతనం బడుగు దేశాలకు నష్టమనే విశ్లేషణను "ప్రపంచ వ్యవసాయ ఆహార సంస్థ" ముందుకు తెచ్చింది. ధరిత్రీ సదస్సుల ద్వారా పర్యావరణ పతనం, ప్రజారోగ్య నిర్లక్ష్యం, బీదరికం తీవ్రతలు చర్చకొచ్చాయి. ధరిత్రీ సదస్సులు, సహస్రాబ్ది లక్ష్యాలను బడుగు దేశాలు ముందుంచాయి. వ్యవసాయాన్ని (ఆహార రంగాన్ని) మార్చాల్సిన అవసరాన్ని హేతుబద్ధంగా ముందుకు తెచ్చాయి. నిరంతర భద్రతల్ని పెంచే లక్ష్యంతో ప్రతి ఏటా 'కాప్' (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) సదస్సులు జరిపి, అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతల్ని గుర్తు చేస్తూ వచ్చింది (తాజాగా కాప్ 29 సదస్సు బాకూ నగరం, అజర్‌బైజాన్‌లో జరిగింది). పర్యావరణ సంక్షోభాలు, పరిష్కారాలపై చర్చ జరుగుతూనే ఉంది. నూతన శతాబ్ది ప్రారంభంలో మళ్లీ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామనే పాలకులు (పాత వాళ్లే) రూపాంతరం చెందారు. మానవీయ కోణాన్ని ముందుకు తెచ్చి అభివృద్ధి దిశ మార్చబోతున్నట్లు నమ్మబలికారు. ఆ దశలో ముందుకు తెచ్చినదే భారతదేశ కృత్రిమ రసాయన రహిత వ్యవసాయం లేక ప్రకృతి సేద్యం. దానికి జపాన్ దేశ 'మసానొబు పుకువొకా' వంటి వారు దారి చూపారు. రైతు సాధికారత, బీదరికం తొలగింపు వంటి నినాదాలు ఊపందుకున్నాయి. ఆహార భద్రతా చట్టాలు, ఉపాధి హామీ పథకాలు, మానవీయ కోణంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందాయి. ఈ వరవడి ప్రపంచ వాణిజ్య సంస్థకు, విత్తన రంగ సంస్థలకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సరిపడలా. అందుకే బుష్-రైస్-మోన్‌శాంటో-క్లింటన్-బిల్‌గేట్ల అభివృద్ధి పథకాన్ని ముందుకు తెచ్చారు. మళ్లీ వ్యవసాయ అభివృద్ధి పథకాలు మార్చారు. దాన్నే 'ఇండో-యు.ఎస్ నాలెడ్జ్ ఇనీషియేటివ్ ఆన్ అగ్రికల్చర్' అనమన్నారు. అమెరికన్ విశ్వవిద్యాలయాల విత్తన ప్రణాళిక భారత దేశానికి అనువైనదనే వైఖరిని చొప్పించింది. అయినా వ్యవసాయ సంక్షోభం ఆగలేదు. పర్యావరణ పతనం, ప్రజారోగ్య క్షీణత పెరుగుతూనే వచ్చింది. రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ అధ్యయనాలు ముందుకొచ్చాయి. సాంద్ర వ్యవసాయం (హరిత విప్లవాన్ని) "చాంద్ర వ్యవసాయంగా" (ఇజ్రాయిల్-కుప్పం పంటల సాగు) మార్చగలిగిన సంస్కరణల వెతుకులాట మొదలయ్యింది. కంపెనీలతో కూడిన సహకార వ్యవసాయం ప్రతిపాదించబడింది. ఆహార ఉత్పత్తిదారుడి కేంద్రంగా వ్యవసాయాన్ని మరల్చాలని, రైతు అజమాయిషీలో ప్రాథమిక వ్యవసాయ వనరు (భూమి, సాగు నీరు) ఉండాలని, ప్రత్యామ్నాయ వ్యవసాయంపై అవగాహన పెంచాలని, ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రభుత్వ అజమాయిషీలో ఉండాలని సూచించిన జస్టిస్ చౌదరి, జయతీ ఘోష్, రాధాకృష్ణన్, స్వామినాథన్‌తో కూడిన కమిషన్ చేసిన సిఫార్సులు పాలకులకు నచ్చలేదు. మత-మిత వాదులకు స్వాతంత్ర్య ఫలాలను (అజాదీ కా అమృతాన్ని) పంచేందుకు అనుకూలమైన పరిస్థితిని కల్పించారు. పాలక వర్గాలు వాస్తవ రైతుల్ని వెనక్కు నెట్టి, కార్పొరేట్లకు లాభాల్ని పెంచగలిగే నూతన వ్యవసాయ చట్టాలు చేశాయి. వ్యవసాయ సంక్షోభాలు తీవ్రతరమైనాయి. రైతు సంఘాల సమాఖ్యలు ఉద్యమాల్ని తీవ్రం చేశాయి. సమాంతరంగా ప్రభుత్వ శాఖలు ఆవు కేంద్ర వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు, కంపెనీ సహకార సేద్యం వంటి వాటిని ముందుకు తెచ్చాయి. ఆజాదీ కా అమృతాన్ని పంచుతున్నట్లు రైతుల్ని కూడా ఊరిస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం పెరుగుతూనే ఉంది. అయినా పాలకుల తీరు మారడం లేదు. మొన్నటి క్యూబా, నిన్నటి శ్రీలంక దేశాల అనుభవం వారి తలకెక్కడం లేదు. ఇంకా రైతు సాధికార నినాదాలతో వ్యవసాయ రంగ ఉద్ధరణే కీలక లక్ష్యంగా ప్రచారం చేస్తూనే ఉన్నాయి ప్రభుత్వాలు. తాజాగా, 2024-25 వార్షిక బడ్జెట్ సమయంలో ప్రకటించిన 'జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం' ద్వారా కోటి మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయంలోకి చేర్చాలనే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాన్ని "భారతీయ ప్రాకృతిక కృషి పథాతి:" అనమన్నారు. దీనికోసం రూ.4,646 కోట్లు కేటాయించామని ఆర్థికమంత్రి గొప్పగా పార్లమెంట్‌లో ఉటంకించారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ కృత్రిమ రసాయనాలకు బదులుగా, ఆవు ద్వారా లభించే సేంద్రియ ఎరువులు, అడవి మొక్కల కషాయాలు వాడేలా చూస్తారట. ఈ వ్యవసాయం పలు రకాల పంటల సాగు, పశు పాలన, అడవి చెట్ల పెంపకంలో భాగంగా ఉంటుందట. ఈ సాగు భూసారాన్ని రక్షించటమేగాక, పర్యావరణ, ప్రజారోగ్య రక్షణలకు తోడ్పతుందని చెప్తున్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం యొక్క ఫలితాలను అంచనా వేసే నిమిత్తం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలిలో భాగమైన జాతీయ వ్యవసాయ విజ్ఞాన అకాడమీని నియమించింది. సమాంతరంగా ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ (సెస్)-హైదరాబాద్ కూడా అంచనా వేసింది. అలానే స్వయం సహాయక వ్యవస్థ ఎన్విరాన్‌మెంట్ సపోర్ట్ గ్రూప్ కూడా అధ్యయనాల్ని ప్రకటించింది .

## కుల సర్వే జనాభా లెక్కల్లో అందరూ భాగస్వామ్యం కావాలి

### జిల్లా కాంగ్రెస్ నాయకుడు బిసి నేత. సాయిలి. ప్రభాకర్




వరంగల్ జిల్లా ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది కుల సర్వేలో పాల్గొనని వారు సమాచారం ఇవ్వనివారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరు ఎంతో వారికంత న్యాయం జరగాలనీ కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్టబద్ధత చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందికులగణనలో పాల్గొనని వారు ఈ నెల 28 వరకు నమోదు చేసుకోవచ్చు దీని కోసం టోల్ ఫ్రీ నెంబర్ 040, 211 11111ను ఏర్పాటు చేయడం జరిగింది తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసినా వారి ఇంటికి వెళ్లి వివరణ నమోదు చేయనున్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వచ్చు లేదా ఆన్లైన్లో తమ సమాచారాన్ని ఇవ్వచ్చు కుల గణన సర్వేలో 3.56.323 కుటుంబాలు పాల్గొనలేదు వారు తప్పనిసరిగా ఈ సర్వేలో పాల్గొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి ఎక్కడ ఎక్కడ కుల సర్వేలో పాల్గొనలేదు అక్కడ కుల సంఘాల నేతలు మేధావులు ప్రొఫెసర్లు కాంగ్రెస్ నాయకులు వారికి అవగాహన కల్పించాలి. వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాకొందరు కుల సర్వేలో పాల్గొంటే వారి ఆస్తులు పోతాయని వారి రేషన్ కార్డు పోతాయని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు బీసీలకు ద్రోహం చేయాలని చూస్తున్నారు ఇది ఎవరు నమ్మద్దు ఈ సర్వేలో అందరూ పాల్గొని బీసీ కులగణన సర్వేలో అందరూ భాగస్వాములై బీసీల 42 శాతం రిజర్వేషన్లకు సహకరించాలని సాయిలి. ప్రభాకర్ కోరారు

## సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో ఎండి ఆదేశాలు అమలు చేయాలి భూ నిర్వాసితులను ఉపాధి కల్పించాలి

### ఏరియా ఎస్ ఓ టు జిఎం డి. శ్యాంసుందర్ కి,వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు.



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా లో ఎక్స్ ప్లోజివ్ విభాగం ఎస్ఎంఎస్ ప్లాంట్ లో సింగరేణి ఎండి ఎన్ బలరాం. ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని, భూనిర్వాసులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం నాడు ఏరియా ఎస్ఓడి జిఎం డి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు, విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ ,(ఎక్స్ ప్లోజివ్స్) విభాగం కాంట్రాక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని మరో కొద్ది రోజుల్లో టెండర్ ముగియనుంది. ఈ మధ్యకాలంలో సుమారు పదిమంది వరకు కాంట్రాక్ట్ కార్మికులను, కొత్తగా వచ్చిన సింగరేణి ఎక్స్ ప్లోజివ్ క్యారియర్స్ డ్రైవర్, లను నియమించుకున్నారని. కాంట్రాక్ట్ కార్మికులు గా నియమించుకున్న వారిలో సింగరేణి భూనిర్వాసితులు (పిడిఎఫ్) లు ఇద్దరు లేదా ముగ్గురు మించి లేరని అది కూడా ముగ్గురు మహిళలు మాత్రమే ఉన్నారని, మణుగూరు ఓసి విస్తరణలో భూములు కోల్పోబోతున్న తిర్లాపురం, గ్రామస్తులు అసలు లేనేలేరన్నారు. ఈ విషయమై గతంలో కూడా నేను ఏరియా యాజమాన్యానికి, ఎస్ఎంఎస్ ప్లాంట్ సింగరేణి అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్ కి కూడా వినతి పత్రాలు అందజేసి ఉన్నానని. ఈ విషయమై ఆరా తీయాలని అక్కడ అధికారులను కలిసి వివరణ అడగాలని ఎస్ఎంఎస్ ప్లాంట్ కి ఎప్పుడు వెళ్లిన అక్కడి ప్రస్తుత ఇన్ చార్జ్ గారు నన్ను ఒక దళితుడు, పాత్రికేయుడు అని కూడా చూడకుండా నోరు జారుతున్నారని సెక్యూరిటీ వాళ్ళ ముందు చులకనగా మాట్లాడుతున్నారని ఆయన వాపోయారు.సింగరేణిలో దొంగతనాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు యాజమాన్యానికి ఇవ్వడం నేను చేసిన తప్పా అవకతవకలను బయట తీయడం తప్పా ఇంచార్జ్ గారే చెప్పాలని ఆయన నిలదీశారు . అదేవిధంగా నిర్వాసితులను కాదని కొత్తగా ఎంతమంది ఎలా పనిలోకి చేరారని. ఇన్ ఛార్జ్ గారు మరియు కాంట్రాక్టర్ సూపర్వైజర్ ని ఇద్దరిని మెప్పిస్తే ఒకేనా రేపు గ్రామసభల ప్రజాభిప్రాయ సేకరణలో వీళ్ళిద్దరూ విస్తరణకు అనుకూలంగా గ్రామస్తులను ఒప్పిస్తారా ఈ విషయమై ఏరియా యాజమాన్యం దృష్టిపెట్టాలని డీజీఎంఎస్ గైడ్ లైన్స్ ప్రకారం ఎక్స్ ప్లోజివ్ క్యారియర్ డ్రైవర్లుగా ప్రత్యేకంగా శిక్షణ పొంది సంబంధిత సర్టిఫికెట్ కూడా ఉండాలని ఇవేవీ లేని వారిని బయట బొలెరో ఇలాంటి చిన్న వాహనాలు లైట్ వెహికల్స్ నడిపించే వారిని భారీ వాహనాలపై ఎలాంటి శిక్షణ లేకుండా డ్రైవర్లుగా నియమిస్తే అనుకోని అవాంతరం ఎదురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు, ఇప్పటికైనా ఏరియా జిఎం దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## డాక్టర్.కొలిపాక వెంకటస్వామిని మీ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి -

### మద్దతు తెలిపిన. బీసీ సంక్షేమ సంఘం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమేల శంకర్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, మేదర బస్తీ నందు తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం టౌన్ లో జాతీయ బిసి సంక్షేమ సంఘం కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమిళ్ల శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ముఖ్య అతిథులుగా బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం యం ఎల్ సీ గా బరిలో వున్నా (టి ఎస్ సి పి ఎం యు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామి కి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నారని అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల హక్కులు సాధించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శిలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులు గా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డా. కొలిపాక వెంకట స్వామి ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ అలాగే అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్



యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేయడం జరుగుతుంది, అలాంటి వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవా చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారు,బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు..... ఈ సమావేశంలో రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, దూడల బిక్షపతి,భూపతి శ్రీనివాస్ మున్నూరు కాపు,బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

## బంగారు బతకం సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి

### - అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన కావ్యకు ఘన సన్మానం.

### - సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ ఘన సన్మానించారు .



హుజురాబాద్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్ ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరెక్ట్ ఛాంపియన్షిప్ పోటీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు మూడు వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా జన్ను కావ్య 15 -17 విభాగంలో అత్యధిక ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలలో కటాస్ లో బంగారు పతకం సాధించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకొచ్చారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతూ హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటాకాన్ కరాటే దూ ఇండియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణ పొంది ప్రతి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరుస్తూ పతకాలు సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంగళవారం రోజున సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో హై స్కూల్లో కరస్పాండెంట్ సునీల్ కావ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు అంతర్జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకమే సాధించడమే కాకుండా ఒలంపిక్స్ లో పథకాలు సాధించాలని అన్నారు.అదేవిధంగా ఆడపిల్ల అయినా తన కూతురు కావ్యను చదువుతో పాటు క్రీడల్లో , కరాటే రంగాలను ప్రోత్సహించిన తన తండ్రి రమేష్ ను, ప్రత్యేక కరాటే శిక్షణను ఇచ్చిన ఎస్కే జలీల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



నల్లబెల్లి ఫీబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): ఎంపీడీవో నరసింహమూర్తి వాచ్ఐవి గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని నల్లబెల్లి ఎంపీడీవో నరసింహమూర్తి అన్నారు. మండలంలోని బోలోనిపల్లి గ్రామంలో వై ఆర్ జి కేర్ ఎల్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో నరసింహమూర్తి పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో హెచ్ఐవి గురించిన అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని, హెచ్ఐవి ప్రధానంగా అసురక్షిత సూదులు వాడడం, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రుల నుండి పిల్లలకు, అసురక్షిత లైంగిక సంబంధాలు, పరీక్షించని రక్త మార్పిడి ద్వారా ఒకరి నుంచి ఒకరికి హెచ్ఐవి వ్యాపిస్తుందని అన్నారు, ఇతర ఏ పద్ధతుల ద్వారా ఒకరి నుంచి ఒకరికి హెచ్ఐవి వ్యాపించదు అని అన్నారు. హెచ్ఐవి వారిపట్ల వివక్షత చూపకుండా ప్రజలలో సమానంగా చూడాలని అన్నారు. గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పిస్తున్న వైఆర్జి కేర్ లింక్ వర్కర్ స్కీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవి, పంచాయితీ కార్యదర్శి మౌనిక, వై ఆర్ జి కేర్ సూపర్వైజర్ రజిని, క్లస్టర్ వర్కర్ వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఎక్సలెంట్ స్కూల్లో పదవ తరగతి పరీక్షల పైన అవగాహన సదస్సు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో , సాయి ఎక్సలెంట్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల భయాన్ని పోగొట్టి పరీక్షల్లో మంచి మార్క్స్ సంపాదించే విధంగా వ్యక్తిత్వ వికాస శిక్షకులు సురేంద్ర మోటివేట్ చేయడం జరిగింది. ఇష్టపడి చదివితేనే మంచి మార్క్స్ వస్తాయని, పరీక్షల టైంలో పొద్దున్నే లేచి మెడిటేషన్ చెసి ఏకాగ్రత తో చదివితే సబ్జెక్టు గుర్తుంటుంది అని, సమయ పాలన, తీవ్రమైన కోరిక, అత్మ దైర్యం, ఒత్తిడిని అధికమించే మార్గాలు, వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగిందీ. స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన శ్రీ సివి రామన్ జూనియర్ కాలేజ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి మంచి మార్కులు సంపాదించేందుకు ఈ శిక్షణ చాలా అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హుస్సేన్, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో అనాథ వృద్ధురాలు మృతి



మందమరి టౌన్ ఫిబ్రవరి18 (తెలంగాణ పత్రిక) పోయిన సంవత్సరం డిసెంబర్ నెల 9 వ తారీఖున రాత్రి 10 గంటల సమయంలో గుర్తు తెలియని వృద్ధురాలు, మందమర్రి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మతిస్థిమితం లేకుండా కనబడడంతో, ఆరోజు పెట్రోలింగ్ లో ఉన్న మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి ఆమె యొక్క వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించగా, ఆమెను గురించిన ఎటువంటి సమాచారం తెలియలేదు. మందమర్రి పట్టణానికి చెందిన అమ్మ స్వచ్ఛంద సంస్థ ద్వారా మంచిర్యాల లో గల " కల్వరి యువశక్తి అనాథ వృద్ధుల మరియు మానసిక వికలాంగుల ఆశ్రమం" లో చేర్పించగా, ఆ వృద్ధురాలికి ఆరోగ్యం బాగలేకపోవడం తో జనవరి 23 వ తేదీన , ఆమెను మంచిర్యాల లోని ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్సా పొందుతూ ఈ రోజు ఉదయం చనిపోయింది. ప్రస్తుతం శవం మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ రూం నందు ఉన్నది. ఫోటో లో ఉన్న వృద్ధురాలి గురించి ఏమన్నా సమాచారం తెలిసిన యెడల మందమర్రి ఎస్సై 8712656570 కి సమాచారం ఇవ్వగలరు.

## యువజన కాంగ్రెస్ శిక్షణ క్యాంపు

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ లోని సోనియా గాంధీ కుటీరంలో నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ మూడు రోజుల శిక్షణ క్యాంపులో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నుండి నయీమ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ బలోపేతం పై రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తో ప్రత్యేకించి చర్చించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరడం జరిగిందిని తెలిపారు.



## అధికారిక శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుక జయప్రదం చేయండి..



కొత్తగూడెం ఆర్సీ ఫిబ్రవరి 18ది (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో , తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ,సూచన మేరకు క్రాస్ రోడ్ వద్ద ఉన్న హరిత హోటల్ ప్రాంగణంలో బోగ్ బండారో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, అనునిత్యం గిరిజనులతో సంబంధాలు ఆదరణ పొందిన గిరిజనులతోనే ప్రయాణం, సాగుతూ గిరిజనుల హక్కుల సాధన కొరకు గిరిజనుల అభిమానించే తెలంగాణ రాష్ట్ర సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్ టైగర్ కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో, ఈ రోజు 2:35 నిమిషాలకి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది,ఈ ప్రెస్ మీట్ కి కుల సంఘాలు నాయకులు ఉద్యోగాల సంఘాలు బంజారా నాయకులు సానుభూతిపరులు అభిమానులు కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనగలరు, గిరిజన బంజారా సంఘాల నిర్వహణ కమిటీ ఉపాధ్యాయ ఉద్యోగాల ఐక్య కమిటీ

## కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18:కేంద్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతులను ఆర్మూర్ పట్టణంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం దహనం చేశారు. నాయకులు పల్లపు వెంకటేశ్, సూర్య శివాజీ మాట్లాడుతూ.. బడ్జెట్లో రాష్ట్రానికి తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడ్జెట్ను సవరించి తెలంగాణకు అధిక నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అధ్యక్ష పదవి స్వీకారానికి బిజెపి నాయకులు..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 18: మానుకోట జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా వల్లపు వెంకటేశ్వర్లు మంగళవారం చేపట్టిన పదవీ బాధ్యత స్వీకరానికి బిజెపి అగ్రనేత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు.మండలంలోని మునిగల వీడుకు చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు తోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాపారావు ఈటెల రాజేందర్ తో పాటు, జిల్లా కొత్త అధ్యక్షులు వెంకటేశ్వర్లు ను శాలువాలతో సన్మానించారు. తరలిన నాయకులలో రాస యాకిరెడ్డి,దుస్స యాకయ్య తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్ఫోన్ల అప్పగింత



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 నగరంలోని టూటౌన్ పరిధిలో సెల్ఫోన్లు పోగొట్టుకున్న పలువురికితిరిగి అప్పగించినట్లు ఎస్హెచ్ యాసిర్ అరాఫత్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 9 సెల్ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఫోన్లు రికవరీ చేసిన కానిస్టేబుల్ రామును సీఐ శ్రీనివాస్ రాజ్ అభినందించారు.

## డ్రంకెన్ డ్రైవ్లో ముగ్గురికి జైలు

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. గ్రామానికి చెందిన మహమ్మద్ నబీ, అబ్బాపూర్ (బి)కు బాబు, నిర్మల్ జిల్లా కుభీర్కు చెందిన రాకేష్ డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడగా, మంగళవారం కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు. స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నిందితులకు రెండురోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు చెప్పారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి.ప్రణవ్

- హుజురాబాద్ నుండి మెజారిటీ దిశగా పనిచేయాలి- నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనకు కాంగ్రెస్ కృషి చేస్తే,వాటిని బిజేపీ నిర్వీర్యం చేస్తుంది
- నియోజకవర్గంలోని అన్ని పట్టణ,మండల కేంద్రాల్లో విస్తృత స్థాయి సమావేశాలు
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యహాలపై కార్యకర్తలకు దిశా-నిర్దేశం

హుజరాబాద్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై హుజురాబాద్ పరిధిలోని అన్ని మండలాల్లో,పట్టణాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహలపై కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం నిరుద్యోగులకు 55 వేల పైచిలుకు ఉద్యోగాలు అందజేసిందని,42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీన్ని ఓటర్లలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఇతర అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని విద్యాసంస్థల పేరునే తన ఇంటిపేరుగా మార్చుకొని,పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో గట్టిగా కొట్లడతారని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పట్టభద్రులు ఇబ్బందులకు గురి చేసిందనీ,సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో అడుకుం దని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు



ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నామని తెలిపారు.బీజేపి పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని,దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్రభుత్వ రంగంతో పాటు,ప్రయివేటు రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని దీనికి సూచికగా ఇటీవలి దావోస్ పర్యటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే నిదర్శనమని అన్నారు.రాబోయే మూడు,నాలుగు నెలల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తామని తెలిపారు.

## నర్రగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక

- ఎన్నుకున్న ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన
- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి,నర్రగిరి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఆర్.ఆర్.గౌడు)ఫిబ్రవరి 16న జూబ్లీహిల్స్ లోని రావి నారాయణరెడ్డి హాలులో జరిగిన జిల్లా నాలుగవ మహాసభల్లో, నర్రగిరి రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంషాబాద్ మండల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు.భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ:శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.శంషాబాద్ లేబర్ అడ్డపై ఐదు రూపాయల భోజనం ఏర్పాటుకు పని చేస్తానని ప్రకటించారు. కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తానని, కార్మికుల చట్టాలను అమలుపరిచే విధంగా పోరాటం చేస్తానని, కార్మికులందరికీ ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పించే విధంగా పనిచేస్తానని చెప్పారు. కార్మికులకు సాయం, సహకారాలు అందించే విధంగా ఎల్లప్పుడూ సేవ చేస్తానని స్పష్టం చేశారు.తనను ఈ పదవికి ఎన్నుకున్న ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుని శాలువాతో సన్మానించిన వలిగొండ మండలం బిజెపి నాయకులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 18:భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా వలిగొండ మండలంలో వివిధ పాఠశాలల్లో సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమించబడి తొలిసారి మండలానికి వచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు. ఉట్కూరి అశోక్ గౌడ్ ని మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్చార్జి వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ , సహ ఇంచార్జ్ చందా మహేందర్ గుప్తా , ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జి దంతూరి సత్తయ్య , జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి , రాచకొండ కృష్ణ , కనతాల అశోక్ రెడ్డి , మంద నరసింహ , కందుల తానేష్ , బచ్చు శ్రీనివాస్ , మండల నాయకులు నాగేల్లి సుధాకర్ , లోడేలింగస్వామి గౌడ్ , దయ్యాల వెంకటేశం , వెంకటేశం , రామచంద్ర యాదవ్, పల్లెర్ల నరసింహ రాధారపు



మల్లేశం , పోల్ నాగయ్య , నాగరాజు,రేగూరి అమరేందర్, మహేష్, రంజిత్, శివకుమార్, మచ్చ గిరి, వెంకటేశం, శివరంజన్, రమేష్, దానయ్య, మల్లేశం తదితర నాయకులు కార్యకర్త బంధువులు పాల్గొన్నారు.

## మరో సుందరయ్య గారు కాసాని అయిలయ్య



సుందరయ్య నగర్ గ్రామంలో జరిగినటువంటి కాసాని అయిలయ్య గారి సంస్మరణ సభలో కాసాని అయిలయ్య గారి చిత్రపటానికి పూలమాల చేస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు సట్టు తిరుపాలు గారు కంచర్ల కామేశ్వర రావు గారు ఈ సందర్భంగా సుందరయ్య నగర్ గ్రామంలో జరిగిన కాసాని అయిలయ్య గారు సంస్మరణ సభలో సట్టు తిరుపాలు గారు అధ్యక్షతన సంస్మరణ సభలో కంచర్ల కామేశ్వరరావు గారు మాట్లాడుతూ కాసాని అయిలయ్య గారితోనే నా ఉద్యమ ప్రస్థానం 40 ఏళ్లుగా కొనసాగిందని ఆయనతో పాటు 40 ఏళ్ల ఉద్యమ సహచర్యంలో క్రమశిక్షణగా మెలిగానని ఒక స్నేహితుడిగా అనేక కష్టనష్టాల్లో ఈ ప్రాంతంలో ఇళ్ల స్థలాల పోరాటంలో గాని అనేక సందర్భాల్లో పేదల పక్షాన కాసాని గారు నిలబడ్డాడని వారి మరణం సమాజానికి తీరనిలోటని సుందరయ్య నగర్ ప్రాంతాన్ని తీర్చిదిద్ది ఈ రోజున సుమారు 100 మందికి ఇళ్లస్థలాలు ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపించిన మరో సుందరయ్య కాసాని ఐలయ్య అని ఆయన మరణం ఈ ప్రాంతానికే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని ఆయన ఆశయాన్ని లక్ష్యాలను కొనసాగించడమే కామ్రేడ్ కాసాని అయిలయ్య గారికి ఇచ్చే ఘనమైన నివ్వాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సిరిగిరి మురళి సిరిగిరి భాస్కర్ బాలు భద్రమ్మ ఈశ్వరమ్మ భూపతి లక్ష్మయ్య భూపతి సురేష్ కళ్యాణ మారయ్య కళ్యాణ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదంగా ఉన్నగుంతను పూడ్చిన జర్నలిస్టులు

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18:జనం కోసం జర్నలిస్టులు అనే నినాదంతో ఓ బ్రిడ్జిపై పడిన గుంతను జర్నలిస్టులు కలిసి సిమెంట్తో పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండ చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామం వద్ద సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన హైవేపై పెద్ద గుంత ఏర్పడి నిత్యం ఆక్సిడెంట్స్ జరుగుతున్నాయి. మంగళవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, గౌరవ అధ్యక్షులు ఎదురుగట్ల ముత్తయ్య, సంయుక్త కార్యదర్శి కులేరి కిషోర్, బుర్క బాబ్జి, షరీఫ్, నరేష్ రెడ్డి, కొండ్లెపు జగదీష్, రవికాంత్, ప్రవీణ్, కృష్ణ, మోయిజ్, సురేష్, విజయ్ బాబు, సందీప్ లు కలిసి గుంతను పూడ్చారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక18చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం నాడు స్వయం పరిపాలనా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ చిన్నారుల బోధనా కార్యక్రమాలు అలరించాయి. ఒకరోజు కలెక్టర్ గా వీ.లహరి జిల్లా విద్యాశాఖ అధికారిగా పి. వైష్ణవి డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా,బి.భవాని మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా ఏ. అఖిల పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బి. మునీశ్వరి లతోపాటు మొత్తము 18 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను విద్యార్థులే పరిపాలించుకోవడం జరిగింది ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చాలా ఆనందంగా ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుడు పవన్ కుమార్ తాజా మాజీ సర్పంచ్. లక్ష్మి అనిల్ ఆధ్వర్యంలో, ప్రయాగ్ రాజ్ కుంభమేళా, అయోధ్య, కాశి తీర్థయాత్ర ప్రయాణం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18 రాయికోడ్ 12 యేండ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా వైభవం అత్యదుమిక పరంపరకు ప్రముఖ్యత కలిగిన మహాసమారోహం. హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రదేశాలు కుంభమేళా జరిగే పవిత్ర క్షేత్రలుగా స్థిరపడ్డాయి. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మోక్షన్ని ప్రసాదిస్తుందని విశ్వాసం. పుణ్యక్షేత్రనికి బయలుదేరిన వారిలో, బీఆర్ఎస్ యువనాయకుడు, దాడువై పవన్ కుమార్, తాజా మాజీ సర్పంచ్. అనిల్ కుమార్. సంగమేశ్వర్. మల్లికార్జున్, వారితో పాటు ఉన్నారు.

## డెడ్ బాడీతో ఎస్ ఆర్ డి జి స్కూల్ ముందు ధర్నాకు ప్రయత్నం అడ్డుకున్న పోలీసులు



చుంచుపల్లి మండలం ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ఎస్ ఆర్ డి జి స్కూల్ బస్ లో క్లీనర్ గా దేశబోయిన శ్రీనివాస్ 45 విధులు నిర్వహిస్తూ ఐదు రోజుల క్రితం స్కూల్ పిల్లల్ని జూలూరుపాడు లో దించే క్రమంలో వేరొక వాహనం ఢీకొట్టడంతో గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం పరిస్థితి విషమించడంతో వి కేర్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్న తరుణంలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందడంతో పోస్టుమార్టం అనంతరం స్కూల్ దగ్గరికి బాడిని తీసుకెళ్తున్న తరుణంలో బంధువులు స్కూలు ముందు ధర్నా ప్రయత్నిస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు నడి రోడ్డుపై మాకు న్యాయం చేయండి అంటూ డెడ్ బాడీ ముందు బోరున విలపిస్తున్న కుమార్తె....


## పోలీస్ లైన్లో అగ్నిప్రమాదం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 జిల్లాకేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ సమీపంలో అగ్నిప్రమాదం సంభవించింది. పోలీస్ లైన్ లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో పలు పాత వాహనాలు దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

## మార్కెట్ యార్డ్ ఘటనలో ఐదుగురి రిమాండ్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 నగరంలోని మార్కెట్ యార్డులో ఇటీవల జరిగిన దాడి ఘటనలో ఐదుగురిని రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. శ్రద్ధానంద్ గంజ్లో సెక్యూరిటీ గార్డులపై కొంతమంది దాడి చేశారు. ఈ ఘటనలో అక్కడకు వెళ్లిన పోలీసుల కారు అద్దం కూడా పగిలిపోయింది. దీంతో మూడో టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఐదుగురిని కోర్టులో హాజరపర్చగా.. జడ్జి వారికి 14 రోజుల రిమాండ్ విధించారు.



## కారుకొండ గుట్టలో అక్రమ మైనింగ్ తవ్వకాలు, అనే శీర్షికతో

# అప్రమత్తమైన రెవిన్యూ సిబ్బంది

### ఆర్ ఐ శివకుమార్, ఆధ్వర్యంలో మట్టి తవ్వకాలు నిలిపివేత





తెలంగాణ పత్రిక

www.telanganapatrika.in
16 Feb 2025 - Page 11

కారుకొండ గుట్టలో అక్రమ మైనింగ్ తవ్వకాలు

-చోద్యం చూస్తున్న రెవిన్యూ అండ్ మైనింగ్ అధికారులు.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, కారుకొండ గ్రామపంచాయతీలో, ఉన్నటువంటి గుట్ట అక్రమార్కులకు నిలయమైంది, ప్రతిరోజు జెసిబి తో తవ్వకాల జరిపి, ఆ తర్వాత పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతమైన ప్రదేశాలకు నిత్యము తరలిస్తుంటున్నారు, హేమ చంద్రాపురం శేషగిరి నగర్, చుంచుపల్లి ,కొత్తగూడెం, మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాలకు తరలిస్తుంటున్నారు, కానీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్నారు, ఇకనైనా ఈ మైనింగ్ ని ఆపేదెవరు లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, గత పది రోజుల నుండి, తెలంగాణ పత్రికలో నిత్యం వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, అధికారులు చూసినట్టుగా వ్యవహరిస్తున్నారు, ఇకనైనా జిల్లా అధికారులు, మైనింగ్ అధికారులు, రెవిన్యూ డిపార్ట్మెంట్ స్పందించి, తక్షణమే ఈ తవ్వకాలను ఆపాలని, మట్టి దందాను, చేస్తున్న దళారులను అరికట్టాలని, అయా ట్రాక్టర్లకు జరిమానా విధించాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్కు నివేదిక పంపిస్తామని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, కారుకొండ గుట్టలో అక్రమ మైనింగ్ తవ్వకాలు, జరుగుతున్న నేపథ్యంలో, గత వారం రోజుల నుంచి, (తెలంగాణ పత్రిక )లో వార్తలు వెలువడిన నేపథ్యంలో, రెవిన్యూ సిబ్బంది అప్రమత్తమై, కారుకొండ గుట్టను సందర్శించి, గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయడం జరిగింది, ఇకనుంచి మట్టిని అక్రమంగా తవ్వి, వ్యాపారం చేస్తున్న, దళారుల పైన కేసులు నమోదు చేస్తామని, వారిపైన పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్ గా ఉందని, వారికి తెలియజేయడం జరిగింది, దీనిపైన మైనింగ్ అధికారులకు కూడా స్పందించి, ప్రతిరోజు నిత్యం పదుల సంఖ్య ట్రాక్టర్లతో, పారిశ్రాక ప్రాంతమైన కొత్తగూడెం, పరిసరాల ప్రాంతాల్లో ఈ మట్టిని అమ్ముకుంటూ, ప్రభుత్వ ఆదానికి గండు కొడుతున్న దళారులను, అడ్డుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు, అదేగాక ఈ గుట్ట నుంచి బండరాయిని కూడా బాంబులతో పేర్చి, ఈ బ్లాంబు బ్లాస్టింగ్ చేసేటప్పుడు, చుట్టుపక్కనున్న గ్రామాలు భయభ్రాంతులకు గురవుతున్నారు, అసలు వీరికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు, ఒకవేళ పర్మిషన్ ఇచ్చి ఉంటే కలెక్టర్ ఆధ్వర్యంలో మైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, పర్మిషన్ తీసుకొని, మట్టితో తవ్వకాలు అయితే ఏమి, రాయి బ్లాస్టింగ్ నైతేనేమి, పర్మిషన్ తీసుకొని, ప్రభుత్వానికి సహకరించగలరని, ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు, ఎవరైతే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారో , వారి మీద చట్టపరంగా చర్యలు ఉంటాయని, అధికారులు హెచ్చరిస్తున్నారు, ఒక మాజీ ప్రజాప్రతినిధి, అండదండలతో నిత్యం జెసిబి పెట్టి, ఈ గుట్టని కొల్లగొడుతున్నారు, ఇకనైనా మాజీ ప్రజా ప్రతినిధి ఎవరో తెలుసుకొని, ఆ ప్రజా ప్రతినిధి మీద కేసులు పెట్టాలని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## షెడ్యూల్ కులాల బాలికల

# వసతి గృహంలోని గోడని పునః నిర్మించాలి

### భద్రాచలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) స్థానిక భద్రాచలంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం లోని గోడ గడిచిన వేసవి కాలంలో పడిపోవడం జరిగిందనీ, ఆ గోడకు ఆ నుకొని షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం ఉన్నదనీ దీనివల్ల బాలికలు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ దానికి సంబంధించిన నిధులు కావాలని,ఆ హాస్టల్ సంబంధిత ఇన్చార్జులు పై అధికారులకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్న, స్పందించడం లేదనీ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి దృష్టికి రావడంతో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఆర్డిఓ ని కలిసి తక్షణమే ఆ గోడను పునః నిర్మించాలని మెమోరాండం తో తెలియజేయడం జరిగినది, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క దినేష్ మాదిగ, మహిళా మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ, ఆధ్వర్యంలో ఆర్డిఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క మాట్లాడుతూ భద్రాచలం నడి బొడ్డున యసి గర్ల్స్ హాస్టల్ ప్రహరీ కూలిపోవడం వలన ఇక్కడ చదువుకుంటున్న ఆడపిల్లలు భయభ్రాంతుల, మధ్య చదువు కొనసాగిస్తున్నారని, గోడ కూలి పోవడం వలన కూడా నిర్మాణం చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. కూనవరం రోడ్డు నందు బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ డిగ్రీ జూనియర్ కాలేజ్ లు ఉన్నాయని, నిత్యం విద్యార్థినీ విద్యార్థులు ఉండే ప్రాంతంలో మద్యం బెల్ట్ షాపులు సిగరెట్ పాన్ షాపులు విచ్చలవిడిగా నడిపిస్తున్నారని, మద్యం సిగరెట్లు తాగి యువకులు మద్యం బాటిల్ ని పగలగొట్టి బీభత్సం సృష్టిస్తున్నారని, బాలికలను అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ కూడా ఆర్డీవో కి వివరించామని ఆమె తెలిపారు.ఆర్డీవో స్పందించి తక్షణమే సంబంధిత అధికారులకు ఈ విషయాల పైన చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని, చుట్టూ ఉన్న మద్యం బెల్ట్ షాపులు సిగరెట్ పాన్ షాపులను ఎత్తివే వేషాల తక్షణమే చర్యలు చేపడతామని,అలాగే మహిళల వసతి గృహం ప్రహరీ విషయాన్ని ఉన్నత అధికారులకు వివరించి, ప్రహరి నిర్మాణం అయ్యేలా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క రాంబాబు మాదిగ, మరియు బొక్క పున్నయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం కోసం కాదు-సేవ చేయడం కోసం వస్తున్న-

# స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు








నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 18:- మంగళవారం నిర్మల్ పట్టణం, ఖానాపూర్, భైంసా లోని ప్రైవేట్ పాఠశాల టీచర్ లతో పాటు, పట్టభద్రుల తో ఎమ్మెల్సి అభ్యర్థి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ తనను గెలిపించినట్లయితే ఆరు సంవత్సరాల కాలానికి పొందే జీతం మొత్తాన్ని ఉమ్మడి ఆదిలాబాద్-కరీంనగర్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సి నిజయోజక వర్గ నిరుద్యోగుల మరియు ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉపయోగిస్తానని హామీ ఇచ్చారు. తనకు గన్ మన్ లు కూడా అవసరం లేదని మీలో ఒకడిగా వుంటూ నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పుతానని హామీ ఇచ్చారు . అలాగే ప్రైవేట్ టీచర్స్ కు మరియు నిరుద్యోగులకు 3 లక్షల హెల్త్ ఇన్సూరెన్సు కలిపిస్తానని హామీ ఇచ్చారు. ఎల్లవేళలా నిరుద్యోగులందరికీ అందుబాటులో ఉంటానని, ఏ సమస్యవచ్చిన్న 24 గంటలు తన ఫోన్ ఆన్ లో ఉంటుందని ఫోన్ నంబర్ 9985401894 కు సంప్రదించాలని కోరారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికలలో సీరియల్ నంబర్-47 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఆద్యాధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రాస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పుంద్రూ సుధాకర్ రెడ్డి, స్టేట్ ఈసి మెంబెర్ షబ్బీర్, నిర్మల్ జిల్లా ట్రస్మా సెక్రటరీ పడాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతిర్మయి, నిర్మల్ టౌన్ ప్రెసిడెంట్ అయ్యన్నగారీ శ్రీధర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్బాస్ పాల్గొన్నారు.

## చిల్కానగర్ మైనారిటీ కబ్రిస్తాన్ లో మౌలిక సదుపాయాలకు

## అన్ని చర్యలు చేపడతాం : కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ మైనారిటీ సోదరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల చిల్కానగర్ డివిజన్ లో నీ మైనారిటీ కబ్రిస్తాన్ లో పెద్ద పెద్ద బండ రాళ్లు (బోల్డర్స్) తొలగించు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నీ మైనారిటీ ఖబరస్థాన్ లో కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ మరియు వారి కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు చనిపోయిన వారికి పూడ్చి పెట్ స్థలంలో పెద్ద పెద్ద బండరాళ్ల ఉండడం వల్ల ఇబ్బంది కలుగుతుందని విషయానికై బండరాళ్లు తొలగించు పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారంగా మైనారిటీ సోదరులకు కబురస్థాన్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానన్న హామీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు.కాంట్రాక్టర్ మల్లేష్ ని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నాడని ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పని చేయిస్తున్నాడని అభినందించారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్, సంతోష్ నాయక్, శ్యామ్, మైనారిటీ కబ్రాస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ కమిటీ సభ్యులు ఎండీ షఫీ, ఎండీ హనీఫ్ ,ఎండీ మహమూద్, ఎండీ మహమ్మద్, చోటే , బాబా, కాసిం,మొదలగు వారు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణకే పట్టంకట్టాలి

### - నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా గొంతుకగా వస్తున్న ప్రసన్న హరికృష్ణ

### - నిరుద్యోగ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ పిలుపు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): పదవుల కోసం కాదు... సమస్యల పరిష్కారం అనే నినాదంతో ముందుకు వస్తున్న ప్రసన్న హరికృష్ణను గెలిపించి శాసనమండలికి పంపాలని నిరుద్యోగ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, తాను 19 యేండ్లుగా చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి.. నిరుద్యోగుల, ఉద్యోగుల అండగా ఉండటానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నిరుద్యోగులు ఉద్యోగులు పట్టబద్రులు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు 3వ నెంబర్ పై మొదటి(1) ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినా... నిరుద్యోగ సమస్యలు ఎట్లా ఉన్నాయో అట్లనే ఉన్నాయని, గత టీఆర్ఎస్ ప్రభుత్వములో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు తీవ్రమైనటువంటి అన్యాయం జరిగుతూనే ఉందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు కేవలం 12వేల ఉద్యోగాలే భర్తీ చేశారని ఆరోపించారు. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి ఇబ్బందుల గురి చేశారని... అలాగే ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఎద్దేవా చేశారు. విద్యార్థుల గురించి, నిరుద్యోగుల గురించి మాట్లాడే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ఓయూ విద్యార్థి గౌస్ మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించిన, అలాగే ఒక లెక్చరర్ గా పనిచేసినటువంటి ప్రసన్న హరి కృష్ణకి నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మేధావి యూనివర్సిటీలలో చదువుకున్నటువంటి వ్యక్తి అయినటువంటి ప్రసన్నను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరఫున తమ వానిని వినిపించి వాళ్ళ గలాన్ని వినిపించి, వాళ్ళ సమస్యల పరిష్కారానికి ఆయన ముందుండి పోరాడుతారని స్పష్టం చేశారు. డబ్బుల సంచులతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ వ్యక్తులను గెలిపిస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయి తప్ప.. సమస్యలు పరిష్కారం కావన్నారు. ఇంగ్లీష్ ఫ్యాకల్టీ కేవిఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడి మూత పడుతుంది, కార్పొరేట్ రాజ్యమేలుతుంది. జీఓ.46, 29, 317 లతో నిరుద్యోగులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారని అన్నారు. పట్టభద్రుల ఓటర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర చారీ, ఓయూ విద్యార్థి నేత సుకేశ్, ప్రణీత్, రంజీత్ పాల్గొన్నారు.

# గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

### మద్యం సిండికేట్ దందా ఆగదు -ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోరు





పినపాక, ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక ) ఉదయం 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంట వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. అశ్వాపురం మండలంలో సుమారు వెయ్యి కి పైగా మద్యం బెల్టు షాపులు ఉన్నాయి వీటికి సిండికేట్ బినామీలు పర్మిషన్లు ఇస్తున్నారా లేదా ఎక్సైంజ్ శాఖ వారు పర్మిషన్ ఇస్తున్నారా ఇళ్ల పక్కనే బెల్ట్ షాపులు నిర్వహించడానికి లేదా సిండికేట్ బినామీలే పర్మిషన్లు ఇస్తున్నారా అని అన్నది ప్రజలకు అర్థం కాని ప్రశ్నలాగా ఉంది. ఇంత జరుగుతున్న ఎక్సైంజ్ శాఖ అధికారులు పట్టనట్లు ఉంటున్నారు. సామాన్యులకు వైన్ షాపుల్లో దొరకని మద్యం బెల్ట్ షాపుల్లో దొరికే లాగా ఏర్పాట్లు చేసిన సిండికేట్ రాయుల్లు బడి, గుడి అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా బెల్టుషాపు లో దొరికే లాగా సిండికేట్ బినామీలు ఏర్పాటు చేశారు. బెల్ట్ షాపులకు ఎక్కువగ యువకులే.. కనబడుతున్న దృశ్యాలు ఉదయం నుంచి అర్ధ రాత్రి వరకు మత్తులో ఉంటున్నారు. మద్యానికి బానిసలుగా మారి కుటుంబాలను వీధిపాలు చేస్తున్నారు. అనేక చెడు అలవాట్లకు పాల్పడుతున్నారు. దారి లో వెళ్లే ఆడ వాళ్లను వెళ్ళనివ్వకుండా చేస్తున్నారు. పక్కన ఉన్న కిరాణా కొట్టు కి కూడా ఆడవాళ్ళు వెళ్ల లేకపోతున్నారు. ఆడవాళ్ళ మీదకు అరుచుకుంటూ వెళుతున్నారు. వెంట పడి ఏడిపిస్తున్నారు అక్కడ ఉండే బెల్ట్ షాపు యజమానులు మాకు ఎందుకని వదిలేస్తున్నారు. గ్రామాలలో ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి అయినా సరే పట్టించుకోని ఎక్సైంజ్ శాఖ అశ్వాపురం మండలంలో మద్యం దందా మూడు బీర్లు, ఆరు క్వార్టర్లుగా సాగుతుంది. మద్యం సిండికేట్ కౌంటర్ నుండి బెల్ట్ షాపులకు ముఖ్యమైన మద్యం బ్రాండ్ల ను బాటిల్ పై అదనంగా రూ.20 నుండి 40 రూపాయలు ఎక్కువ ధరకు అమ్ముతు సొమ్ముచేసుకుంటున్నా సిండికేట్ బినామీలు మద్యంవైన్ షాపుల్లో దొరకని బ్రాండెడ్ మద్యం బెల్టుషాపుల్లో మాత్రమే దొరుకుతుందంటే ఈ మద్యం దందా ఏ స్థాయిలో జరుగుతుందనేది స్పష్టంగా అర్థమవుతోంది. మమ్మల్ని ఎక్సైంజ్ శాఖ అధికారులు ఏమి చేయలేరని సిండికేట్ బినామీలు చెప్పగానే చెప్తున్నారు. మద్యం దుకాణాల్లో అన్ని రకాల ఏర్పాటు చేస్తున్న సిండికేట్ బినామీలు ఈ మద్యం, ముఖ్యంగా అశ్వాపురం మండలం లోని బెల్టుషాపులను సీజ్ చేసి మద్యం మాఫియా ఆగడాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అనేక సార్లు పలు పత్రికల్లో, సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ, మణుగూరు ఎక్సైంజ్ శాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటలేదని, ఎవరి పైన చర్యలు తీసుకోవడం లేదని, అశ్వాపురం మండల నీకి సంబంధించిన పలువురు ఈ బెల్టుషాపులపై ఫిర్యాదు లు చేసిన ఎక్సైంజి శాఖ అధికారులు స్పందించడం లేదని అంటున్నారు. ఎక్సైంజ్ శాఖ అధికారులు మౌనాన్ని బట్టి ఎక్సైంజ్ శాఖ అధికారులు నెలాఖరుకు సిండికేట్ బినామీలు ఇచ్చే ముడుపులు తీసుకుంటారని ఇప్పుడు ఇప్పుడే మాకు అర్థమవుతుంది. ఇప్పటికైనా ఎక్సైంజ్ మణుగూరు శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు యువత డ్రగ్స్ కి బానిసలు అవకూడదని స్టేజ్ మీద స్పీచ్ లు ఇస్తున్నారు. మరి గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పరచుకున్న కూడా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని బెల్ట్ షాపులను నిర్మూలం చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మందమరి ఏరియా వర్క్‌షాప్ లో ఏ ఐ టి యూ సీ ప్రతినిధి బృందం



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో ఏఐటీయూసీ ప్రతినిధి బృందం పాల్గొనికార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ముఖ్య అతిథిగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ. రావడం జరిగినది. ముఖ్యంగా టెడ్స్ మెన్ టూల్ కిడ్స్ ఇవ్వాలని కోరారు.తదితర సమస్యలు యూనియన్ దృష్టికి తీసుకురాగా యాజమాన్యం తో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారు. టూల్స్ కిట్స్ ఈరోజు ఇస్తామని యాక్టింగ్ డి వై జి ఎం కృష్ణ రెడ్డి అన్నారు. మరియు అవుట్ డోర్ వెళ్లే కార్మికులకు వెహికల్ కన్వేన్స్ ఇవ్వాలని అడిగినారు ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని డి వై జి ఎం అన్నారు అదే విధంగా గ్యారేజ్ సెక్షన్ సర్వీసింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అడుగగా దానిని కూడా త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. తదితర సమస్యలు యూనియన్ దృష్టికి తీసుకురాగా యాజమాన్యం తో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా మందమర్రి ఏరియా లోని బర్నింగ్ సమస్య అయినటువంటి కేకే 1 డిస్పెన్సర్ నుండి ఎం వి టి సి వరకు మెయిన్ రోడ్డు గుంతల మయంగా ఏర్పడి డ్యూటీలోకి వెళ్లి కార్మికులకు ఇబ్బందిగా ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయి. కార్మికులకు కార్మికేతర్లకు ఈ మధ్యకాలంలో కొంతమందికి ఆ గుంతలలో పడి చిన్న చిన్న ప్రమాదాలు జరుగుచున్నాయి. ఈ మార్గం గుండా సిహెచ్ పీ లకు కోల్ ట్రాన్స్పోర్ట్ కూడా జరగడం జరుగుతుంది. తక్షణమే ప్రియతమ జనరల్ మేనేజర్ చొరవ తీసుకొని. సానుకూలంగా స్పందిస్తూ ఈ యొక్క రోడ్డును మరమ్మతులు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బ్రాంచి ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్. బ్రాంచ్ సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం. బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్. ఏరియా నాయకులు ఏ గ్గేటి రాజేశ్వర్ రావు. ఆంథోని దినేష్. పిట్టు నాయకులు కన్నం వేణు. పారి పెల్లి రాజేశం. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ తోట వెంకటస్వామి .మైన్ కమిటీ. సేఫ్టీ కమిటీ నాయకులు కిరణ్. కే రాజయ్య యాదవ్. కే రమేష్ . కే వెంకట్రావు. బొడ్డు పెల్లి సదానందం. డ్రైవర్స్ కుమార్. సత్యనారాయణ. రవీందర్. సురేషు. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికల

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి18 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం బిజెపి నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ వెల్దుర్తి మండల అధ్యక్షుడు పడిగే దాసు శేఖర్ గౌడ్ కర్రి వెంకటేశం బాలకిషన్ విక్రమ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గ్రాడ్యుయేట్ అభ్యర్థి అంజిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# ప్రజల భద్రత కోసమే నిర్బంధ తనిఖీలు చేపట్టిన పోలీసులు

## - సరైన ధ్రువపత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలు 10 ఆటోలు స్వాధీనం- అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి- తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి సిఐ రంగాకృష్ణ





వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి18 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మంగళవారం నాడు పోలీసులు కాటన్ సెర్చ్ నిర్వహించారు తెల్లవారుజాము నుండే డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో 105 మంది సిబ్బంది తో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు ఈ తనిఖీలలో





సరైన ధ్రువపత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలను, పది ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంలో స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల అప్రమత్తంగా ఉండాలని అన్నారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలకు గాని, ఫోర్ వీలర్స్ కి గాని సరైన ధ్రువపత్రాలు లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపిస్తే చట్ట ప్రకారం వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు వారం రోజుల్లో ధ్రువపత్రాలు సమర్పించాలని లేనిపక్షంలో వాటిని సీజ్ చేస్తామని డీఎస్పీ వెంకట్రెడ్డి అన్నారు ప్రజల భద్రత కోసమే ఈ నిర్బంధ తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సర్కిల్ డివిజన్ ఎస్సైలు పోలీసు బృందాలు పాల్గొన్నారు అని తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి సిఐ రంగాకృష్ణ తెలిపారు

# జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్ యాదవ్

నేరేడుచర్ల: (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి :–ఫిబ్రవరి 18: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి పద్మల కుమారుడు. గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత



అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. కబడ్డీ ఆటలో నిత్యం తండ్లాడుతూ కల్లూరు కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# భూసారా పరీక్ష పత్రాల ఆధారంగా సిఫారసు మేరకు ఎరువుల వాడుకోవాలి- మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్



వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18.వాజేడు మండల కేంద్రంలో అరుణాచల పురం,మరియు టేగులగూడెం, గ్రామాల లోని రైతులకు భూసారా పరీక్ష పత్రాల ప్రాముఖ్యత ను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ గారు రైతులకు వివరించారు. భూసార పరీక్ష పత్రాల ఆధారంగానే సిఫారసు చేసిన పంటలను వేసుకొని, సిఫారసు మేరకు ఎరువులను వాడుకోవాలి అని తెలిపినారు, ఎక్కువ మొత్తం లో ఎరువులు వాడితే భూమి పొరల్లో వున్న ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోయి భూసరం తగ్గే అవకాశం ఉందని తెలిపినారు, అంతేకాకుండా, జనుము, జీలుగా, పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట ఎరువులు పంట కు ముందు వేసుకొని భూమి లో కలియదున్నితే సేంద్రియ కార్బణం పెరగడం తో పాటు భూమి సారవంతం అవుతుందని తెలిపారు. పంట కోతలు అయిపోయన తర్వాత వేసవి కాలం లో వ్యవసాయ శాఖ తరుపున భూసారా పరీక్షల కొరకు మట్టి నమూనాలు మళ్ళీ సేకరిస్తామని తెలిపినారు, ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారు లు హరీష్, జాఫర్, రైతులు పాల్గొన్నార%శ్రీ

# శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి25000 రూపాయలు విరాళం:యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్

గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18):గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి, శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి గానూ రూ. 25,000 ల నగదు, రెండు ఆలయాలకుగానూ గర్భగుడులకు ప్రధాన ద్వారాలను విరాళంగా ఇచ్చిన చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్ వారి స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేయడం జరిగింది.



# ఎమ్మెల్సీ గా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 18. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీఅభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇస్తానని నిరుద్యోగుల ఓట్లను దండుకొని మోసం చేసిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని.,నిరుద్యోగులను, ఉ ద్యోగస్తులను, మోసం చేసిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా కోల్పోయిందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టబద్రుల, టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని మాట్లాడినారు,



# డివైడర్ ఏర్పాటు చేసి,సర్వీస్ రోడ్డు నిర్మించాలి

నార్సింగి ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక :నార్సింగి మండల పరిధి గ్రామం జప్తి శివునూరు జాతీయ రహదారి 44 పై గ్రామంలోకి వచ్చి పోయే వాహనాల కోసం రహదారి పై దారి కోసం కొద్దిగా డివైడర్ ను నిర్మించకుండా వదిలారు. అక్కడి నుంచి రాకపోకలు సాగించే వాహన దారులు తరుచూ ప్రమాదాలకు గురవుతుండడం తో ఆందోళన చెందిన గ్రామ ప్రజలు అక్కడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రజా ప్రతినిధులను, జాతీయ రహదారి అధికారులను అనేక సార్లు వేడుకున్నారు.చివరగా వారి పోరాటం ఫలించి ఎట్టకేలకు ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగి వాడకంలోకి వచ్చి రోడ్డు ప్రమాదాలు నిలిచి పోయాయి.కానీ, బ్రిడ్జి నుంచి దాదాపు మూడు వందల మీటర్ల దూరంలో శంకాపూర్,ఖాజాపూర్ గ్రామాలకు వెళ్ళే వారి కోసం రోడ్డు మలుపు ఉండడం, వాహనాలు బ్రిడ్జి పై నుంచి వేగంగా రావడం తో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి.అసలే జాతీయ రహదారి,ఆ పై నూతన బ్రిడ్జి, వాహనదారుల యమా స్పీడ్ గా వెళ్ళడం మలుపు వద్ద రోడ్డు దాటుతున్న వాహనాలను గమనించక పోవడం తో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో శంకాపూర్ మలుపు వద్ద ప్రమాదల సంఖ్య బాగా పెరగడం తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం అనంతరం శంకాపూర్ మలుపు వద్ద రోడ్డు డివైడర్ నిర్మించి,



ఆయా గ్రామాలకు వెళ్ళే వాహనాల రాకపోకలను ఖచ్చితంగా బ్రిడ్జి క్రింది నుంచి వచ్చేలా మల్లిస్తే,కాస్త దూరం ప్రయాణించాల్సి వచ్చినా ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రహదారి పై ప్రయాణించే వాహనాలు వేగంగా రావడం,రాత్రుళ్ళు మలుపు తిరుగుతున్న చిన్న వాహనాలను గమనించక పోవడం వల్ల ప్రమాదాలు సంభ విస్తున్నాయని, సంభందిత అధికారులు వెంటనే స్పందించి మలుపు వద్ద డివైడర్ నిర్మించి,వాహనాల రాకపోకలను బ్రిడ్జి క్రింది నుంచి సర్వీస్ రోడ్డు పై ప్రయాణించేలా చేయాలని పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18:రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు,నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు.రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి



విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జడ్పీ సీఈఓ శోభా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా




సుజాతనగర్ మండలం ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసుబుక్కులను ఇవ్వాలని,సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని,సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్–%ూ×ఖజ% ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సిఎంపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.మంగళవారం నాడు కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజియన్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటియుసిఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రీజినల్ కమిషనర్ శ్రీమతి ఎం కనకమ్మ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ కిష్టోఫర్ లు ఈ ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎం పిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎం పీఎఫ్ సంస్థ వారు మరియు సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు.గత రెండు సంవత్సరాల నుండి సీఎం పిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ డబ్బులను ఖాతాబుక్కులలో అప్డేట్ చేసి వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఫ్ లో పర్మినెంట్ కార్మికుల మాదిరిగా లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు. దిగిపోయిన కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ జాప్యం కాకుండా వచ్చేటట్లుగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్,సురేష్, సంజీవరావు, రమణ, వినోద్, ఏసు, వెంకటలక్ష్మి, వాసవి, శ్రీను, నిర్మల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు సేకరించి కాలువలు పూర్తి చేయని బిఆర్ఎస్ నాయకులు



## - టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): రైతుల నుంచి భూములు సేకరించినా... కాలువలను పూర్తి చేయడంలో బీ ఆర్ ఎస్ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు.

సిద్దన్నపేట రైతులతో కలిసి ఎర్రకుంట, ఇప్పల్లకుంట చెర్వులలోకి నీళ్లు వెళ్లేందుకు వీలుగా మంగళవారం కాలువను తవ్వించారు. కేవలం బిఆర్ఎస్ నాయకులు తమకు ప్రయోజనం కలిగే పనులను మాత్రమే చేపట్టి, రైతులకు ప్రయోజనం కలిగే పంట కాలువల తవ్వకం పట్టించుకోలే దన్నారు. ఫలితంగా రంగనాయక సాగర్ ద్వారా వదిలిన గోదావరి నీళ్లు చెరువులు చేరకుండా చెల్కలలో పారుతున్న దుస్థితి నెలకొంది అన్నారు. పది సంవత్సరాలుగా పూర్తి చేయని సాగు నీళ్ల కాలువల పనులు తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు సిద్ధన్నపేటలోని ఎర్ర కుంట, ఇప్పల్ల కుంట చెరువులకు నీళ్లు వెళ్లే కాలువలను పూర్తిగా తవ్వక మధ్యలోనే వదిలేసి రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల లో నీళ్లు లేక భూగర్భ జలాలు అడుగంటి పంటలు, మామిడి తోటలు ఎండి పోతున్నాయని రైతుల ఆవేదనను సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ దృష్టి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనికి తక్షణమే స్పందించిన హరికృష్ణ సంబంధిత కాలువలలో వచ్చిన పరుపు బండను తొలగించడానికి కలెక్టర్, పోలీస్ కమిషనర్ గారితో మాట్లాడి అనుమతులు మంజూరు చేయించారని తెలిపారు.

వెంటనే బండలను తొలగించి శాశ్వత పరిష్కారం చేయాలని జిల్లా నీటి పారుదల అధికారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు సమస్యలు సృష్టించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీంట్లో భాగంగానే కొంత మంది స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలతో చెరువుల్లోకి నీళ్లు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, ముస్త్యాల యాదగిరి, గోనెపల్లి శివ, పంగ శేఖర్ రెడ్డి, అనరాజు గణేశ్, బాపూరావు, బెదురు కైలాస్, మనోహర్ రెడ్డి, బొల్లు రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పిల్లి నాగరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ ప్రధాత తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావును ఆయన జన్మదిన సందర్భంగా ఆయన వ్యవసాయ క్షేత్రంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజ్ అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు పని చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని అన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి





కొండపాక, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని.. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, టీజీ కాబ్ చైర్మన్ రవీందర్ రావులు కలిశారు. డీసీసీబీ, సహకార సంఘాల పదవి కాలం ఆరు నెలలు పొడిగించిన మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను, మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జానారెడ్డిని, డిసిసిబి చైర్మన్లతో కలిసి ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్లు సత్తయ్య, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోజారెడ్డి, వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణ రావ్ పాటిల్ ని కలిసిన కిర్గుల్ కె గ్రామస్తులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–భైంసా–ఫిబ్రవరి 18:– బాసర మండలం కిర్గుల్ (కె) గ్రామానికి చెందిన గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన అనంతరం తమ గ్రామ సమస్యలను తీర్చాలని విన్నవించారు. దీంతో తప్పకుండా గ్రామ అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ. భోజరాం పాటిల్, అటల్ దేవిదాస్, వెంకట్ రావ్, మరియు సాయినాథ్ లు మరియు పలువురు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పసుపు వ్యాపారుల సిండికేట్ పై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:–18 పసుపువ్యాపారుల సిండికేట్ దోపిడీపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆయన మాట్లాడారు. పసుపు మార్కెట్ నిర్వహిస్తున్న డైరెక్ట్ పర్చేస్ సెంటర్ను వెంటనే ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఇతర మార్కెట్లలో పసుపు క్వింటాలుకు రూ.15వేలు ఉండగా, జిల్లాలో రూ. 7%–%10వేల లోపు చెల్లిస్తూ రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు గంగారాం, లింగారెడ్డి, నరేష్ రెడ్డి, నర్సయ్య, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఊక దంపుడు ఉపన్యాసాలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు

### - గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 :కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు గీత కార్మికుల కుటుంబాల పట్ల అమలు చేయక పోవడంతో ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ఊక దంపుడు ఉపన్యాసాలేనని రాష్ట్ర గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు విమర్శించారు.రాజపేట మండలం నెమిల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పాలసిద్ధులు ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందగా మంగళవారం మృతి విషయాన్ని కుటుంబ పరిస్థితిని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజ్ గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు కు సమాచారం చెప్పిన వెంటనే జయరాములు కాన సంస్థ వారికి వివరించారు. వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తక్షణమే అందజేశారు.ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య పాల స్వాతికి కేజీకే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అందజేసి పరామర్శించారు.ఈ సందర్భంగా బొలగాని జయరాములు మాట్లాడుతూ.. నిత్యం ప్రమాదం అంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్న కల్లుగీత కార్మికుల పట్ల ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపెట్టకపోవడం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమని వృత్తి లో ప్రమాదాలను నివారించడానికి సేఫ్టీ మోకులను ఇస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాల వరకే పరిమితం అయ్యారని కార్మికులకు సేఫ్టీ మోకులను అందించడంలో



విఫలమయ్యారని అందరికీ అందించి ఉంటే వృత్తి లో ప్రమాదాలు తగ్గేవని ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ తక్షణమే సేఫ్టీమోకులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికుడు పాల సిద్ధులు కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు విషయం తెలుపగానే స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి సేవలు కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నేమీలె మహేందర్ గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య గౌడ్. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్ నెమిలే గీత సొసైటీ అధ్యక్షులు నమిలె పాండు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిఅందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 18:– మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి త్రాగునీరు, విద్యుత్ వినియోగం, రైతు భరోసా, ఆహార భద్రత కార్డుల పరిశీలన, రబీ సీజన్ సాగు నీరు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రానున్న వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికీ నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈవీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని



మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

## చలో విద్యుత్ సౌదా కార్యక్రమం విజయవంతం చేయాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 18:– రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆర్జిజన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఈనెల 20 న నిర్వహించే చలో విద్యుత్ సౌదా కార్యక్రమం విజయవంతం చేయాలని జేఏసీ కన్వీనర్ సైదు రాజు అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఆర్టిజన్లను సంస్థ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున ఆర్జిజన్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ యుగేందర్ క్రాంతి కుమార్ మహేందర్ స్వామి అశ్వక్‌వసీం తదితరులు పాల్గొన్నారు.

## కుదువ పెట్టిన పుస్తెలతాడు దొరకడంతో రైతుకు అందజేసిన బ్యాంకు మేనేజర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 18 :రాజాపేట పట్టణ కేంద్రంలోని ఎస్. బి. ఐ. బ్యాంకులో కాకర్ల కమరాకర్ దంపతులు కుదువ పెట్టిన పుస్తెలతాడును ఎట్టకేలకు కనుగొన్న బ్యాంకు మేనేజర్ మంగళవారం రైతుకు అందజేశారు.11 నెలల క్రితం కాకర్ల కమలాకర్ అనే రైతు నాలుగు తులాల పుస్తెలతాడు కుదవపెట్టి మూడు లక్షల రూపాయలు లోన్ తీసుకున్నారు.గత శనివారం వడ్డీ అసలు చెల్లించేందుకు బ్యాంకుకు కమలాకర్ రాగా కుదవ పెట్టిన బంగారు పుస్తెలతాడు దొరకపోవడంతో బ్యాంకు మేనేజర్ గడువు అడిగి ఎట్టకేలకు సోమవారం రాత్రి దొరకబట్టారు.కుదువ పెట్టిన బంగారం భద్రంగా ఏర్పాటు చేసిన సంచి నంబర్ నమోదు చేయడంలో అస్పష్టత ఉండడంతో ఈ గందరగోలం పరిస్థితి నెలకొందని బ్యాంకు మేనేజర్ ఉస్మాన్ పాష తెలిపారు. సుమారు 900 మంది అకౌంట్లు ఉన్నాయని అందుకే కొంత జాప్యం జరిగిందని మేనేజర్ తెలిపారు.

## శంషాబాద్ లో కార్గో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్




రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బ్లుడార్ట్ కార్గో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. చెన్నై నుండి బయలుదేరిన కార్గో విమానంలో గేర్ సమస్య తలెత్తడంతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు సమాచారం ఇవ్వగా శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావలసిన అంతర్జాతీయ విమానాలను ఆపి బ్లుడార్ట్ కార్గో విమానాన్ని ల్యాండ్ చేసినట్లు ఏర్పోర్ట్ అధికారులు తెలియజేశారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

### -::రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి- రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి- 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి- ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్






సిరిసిల్ల, ఫిబ్రవరి18, (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయెతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్రూట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిపిఓ శేషాద్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మిషన్ భగీరథ సి అమరేందర్ ఈ జానకి ఇరిగేషన్ అధికారులు అమరేందర్ రెడ్డి సివిల్ సప్లై అధికారులు వసంత లక్ష్మి రజిత సెస్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి మండల హెడ్ క్వార్టర్స్ లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రచారం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో బీజేపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాల్కా కొమురయ్య, తరుపున ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో భాగంగా టీచర్స్ ఓటర్స్ ఐన ఉపాధ్యాయులను కలుసుకొని బీజేపీ అభ్యర్థి మాల్కా కొమురయ్య,కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారిని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో టీచర్స్ ఏమ్మెల్సీ బోయినిపల్లి మండల ఇంచార్జీ పాలోజు రాజేంద్ర ప్రసాద్ (రాము), టీచర్స్ ఏమ్మెల్సీ మండల ప్రభారి మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ నరసింహ చారి, గ్రాడ్యూట్ ఏమ్మెల్సీ బూత్ ఇంచార్జీ మరియు మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు సారంపల్లి రాజు, పాల్గొనడం జరిగింది.



# రైలులో తప్పిపోయిన వ్యక్తి అప్పగింత

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18నాందేడ్ కుచెందిన షేక్ బాబా ఈ నెల 14న రైలులోప్రయాణిస్తూ తప్పి పోగా, అతని ఆచూకీకనుగొన్నట్లు నిజామాబాద్ రైల్వే ఎస్ హెచ్ ఓ సాయిరెడ్డి తెలిపారు. కరీంనగర్ లోని తన చిన్న కూతురు వద్దకు వెళ్లి,అక్కడి నుంచి తిరిగి నాందేడ్ కు రైలులోబయలుదేరి వెళ్లగా, నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి కనిపించకుండా పోయాడు. దీంతో అతని కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా,ముత్కేడ్ రైల్వేస్టేషన్ లో ఆచూకీలభ్యమైనట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారంఅతనిబంధువులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) తెలంగాణా రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు వెంగల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఈ రోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో పోస్టు కార్డు ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమ కారులకు 250 గజాల స్థలాన్ని. కేటాయించాలని అన్నారు. ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు ఆకునూరి శంకరయ్య , వెంగళ లక్ష్మణ్. కుంబాల మల్లారెడ్డి. కొండ శంకర్. కొక్కుల ఆంజనేయులు. బింగి ఇజ్జగిరి. కొల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఏమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా బోయినిపల్లిలో ప్రచారం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 18) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి,కి మద్దతుగా బోయినిపల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డి,కి వేసి గెలిపించగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# బంగారం మైసమ్మ దేవాలయ 16వ వార్షికోత్సవం





(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 18) సదాశివపేట పట్టణంలో బంగారం మైసమ్మ దేవాలయ 16వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని కలశాల ఊరేగింపును ప్రారంభించినారు. అంతకుముందు ఆలయ కమిటీ పెద్దలు అడ్డగట్ల మనోహర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, చండీ హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద లతోపాటు అన్నదాన కార్యక్రమం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్ధన్, మాజీ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, ఎన్నం మల్లేశం, కోట రవీందర్, కోట రుక్మయ్య, అడ్డగట్ల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని వాహనం ఢీ: ఎస్సైకి గాయాలు

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ పోలీసు అధికారి గాయపడ్డాడు. నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలో ఈ ఘటన చోటు చేసుకుంది. నాలుగో టౌన్ లో ఎస్సై-2గా విధులు నిర్వహిస్తున్న ఉదయ్ కుమార్ వాహనాలు తనిఖీ చేసే క్రమంలో అటువైపు వెళ్తున్న ఓ గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. అనంతరం ఎస్సై కింద పడిపోవడంతో తీవ్ర గాయాలై స్పృహ కోల్పోయాడు. స్థానికులు గమనించి హుటాహుటిన నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా.. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ కనీసం వాహనం కూడా నిలపకుండా తప్పించుకుని పారిపోయాడు. పోలీసులు హిట్ అండ్ రన్ కింద కేసు నమోదు చేశారు.



# దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ...

**- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):మహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుకని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పేర్కొన్నారు. భాగ్యరెడ్డివర్మ 86వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి ప్రతిమకు ఏగొండస్వామి పూలమాలతో ఘనంగా నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యరెడ్డి దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, ఆది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యాప్రదాత, దీనజన బాంధవుడని కొనియాడారు. ఆయన గొప్ప సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయమని కొనియాడారు. దళిత జనోద్ధరణకై, వారి హక్కుల సాధనకై, హిందూ సమాజ పరిరక్షణకై జీవిత చరమాంకం వరకు పోరాడి ఎందరికో మార్గదర్శకుడుగా నిలిచిన మన భాగ్యనగరపు భాగ్యరత్నం భాగ్యరెడ్డివర్మ క్షయ వ్యాధితో 1939 ఫిబ్రవరి 18న మరణించాడన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రాధకార్యదర్శి బ్యాగరి వేణు, నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య, శ్రావణ్, లింగం, శేఖర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాల్లోఆక్రమణలను వెంటనే తొలగించాలి






**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలనుగుర్తించి,తక్షణమే వాటినితొలగించాలని కలెక్టర్ రాజు గాంధీహనుమంతుఅధికారులను ఆదేశించారు. సమీకృత రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసంఆయా ప్రదేశాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలనుగుర్తించేందుకు గాను కలెక్టర్మంగళవారంనిజామాబా ద్ నగర శివారులోని నాగారం, గుండారం ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా గుండారం గ్రామంలోనిప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా పలు ఆక్రమణలుకలెక్టర్ గమనించారు. వెంటనే వాటినితొలగించాలని,ప్రభుత్వ భూములుఆక్రమణలకు గురి కాకుండా పకడ్బందీచర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పైరెండు ప్రదేశాలలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణంతదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఎంత విస్తీర్ణంలో స్థలం అందుబాటులో ఉంది, రాకపోకలకు అనువుగా రోడ్డు మార్గం అందుబాటులో ఉందా అని పరిశీలన జరిపారు. పరిసర ప్రాంతాలలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, తహసీల్దార్ బాలరాజు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఆరు హత్యల కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18నిందితులు తల్లీ కొడుకులుఒకే కుటుంబానికి చెందినఆరుగురిని హత్య చేసిన వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల మంగళవారం తీర్పు వెలువరించారు. ఏడాదిన్నర క్రితం నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రంలో తన్న స్నేహితుడు ప్రసాద్ తోపాటు వారి కుటుంబానికి చెందిన ఐదుగురిని ప్రశాంత్ అనే యువకుడు వేర్వేరు ప్రాంతాల్లో హత్య చేశాడు. ప్రశాంత్ కు ప్రసాద్ తో బంధుత్వంతోపాటు స్నేహం కూడా ఉండడంతో వారితో సన్నిహితంగా ఉంటూ ఆస్తిని కాజేసేందుకు కుట్ర చేశాడు. ఈ క్రమంలో ఒక్కొక్కరిని హత్య చేస్తూ వచ్చాడు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితుడు ప్రశాంత్ సదాశివనగర్ మండలం భూంపల్లి లో ఒక హత్య వెలుగు చూడగా పోలీసులు దర్యాప్తు చేపట్టి మాక్లూర్ మండలవాసిగా గుర్తించారు. ఆ తరువాత వేర్వేరు ప్రాంతాల్లో ప్రసాద్ కుటుంబ సభ్యుల మృతదేహాలు లభించాయి. చివరగా సోన్ బ్రిడ్జి కింద ఓ శవాన్ని గుర్తించిన పోలీసులు ప్రశాంత్ హత్యలకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చారు. ఆరుగురి హత్య కేసులో ప్రశాంత్ తోపాటు అతడికి సహకరించిన తల్లికి సైతం న్యాయమూర్తి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.




# సిడబ్ల్యూసీ సభ్యులు, ఐఎన్టియుసీ జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు

కొండపాక, ఫిబ్రవరి18, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండలంలోని జప్తి నాచారం గ్రామంలో ఐఎన్టియుసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదితి హాస్పిటల్ వారి సౌజన్యంతో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత సిడబ్ల్యుసిసభ్యులు, ఐఎన్టియుసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, తీగుల్ సర్పంచ్ భాను ప్రకాష్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవరెడ్డి కార్మికులకు చేసిన సేవలు మరువలేనివని, దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల ప్రేమానురాగాలతో సంజీవరెడ్డి నిండు నూరేళ్ళు జీవించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, అంకిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ నర్సింగరావు, నాగరాజు, బ్రహ్మం, శ్రీనివాస్, నర్సిములు, వీరబ్రహ్మం, కిషన్, సంజీవ్, కర్ణాకర్, కొమురయ్య, రమేష్, రాజయ్య, మల్లయ్య, భాను చందు, కుంచం రవి, మల్లికార్జున్, సుభాష్, ఐఎన్టియుసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గౌరారంలో జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గౌరారంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గాండ్ల శ్యామ్ (23)కు గత కొద్ది రోజులుగా మానసిక పరిస్థితి బాగాలేదు. ఈ క్రమంలో అతడు ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి పోచవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మనోజ్ తెలిపారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలి





- భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్ర రెడ్డి గార్డెన్స్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,బంజారా ఉత్సవ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంతా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను,వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని,ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు.ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని కలెక్టర్ హితవు పలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకొని , తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తెచ్చే విధముగా విద్యార్థులు చదవాలని,జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభ రాణి,టిజిఓ కోశాధికారి ఉపేందర్ రెడ్డి, %వీ=హా వీూణూ% , ఎమ్మార్వో,ఎంపీడీవో,బంజారా ఉత్సవ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి..



- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మన ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఉదయం పది గంటలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల, పట్టభద్రుల సమావేశం ఏర్పాటు చేసినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్చార్జ్ అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి (తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్), వారితో పాటు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ తో పాటు ముఖ్య నాయకులందరూ పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టభద్రులు మీడియా మిత్రులు అందరూ ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుకెందర్ రెడ్డి, నక్క రాములుగౌడ్, గుంటుకు శ్రీను, సమీర్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనువాస్, జంగం రమేష్ గౌడ్, దప్పు గణేష్, దయాల యాదగిరి, అహ్మదీపూర్ బాలాగౌడ్, శ్రావణ్, మహేష్, కొడకాండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- గ్రాడ్యుయేట్స్ కు కొండంతా అండ కాంగ్రెస్ ప్రభుత్వం
- దేశ చరిత్రలోనే ఒక్క ఏడాదిలో 55 వేల ఉద్యోగుల భర్తీ..
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఏనాడైనా ఇలా ఉద్యోగాలు కల్పించారా..?
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి గ్రాడ్యుయేట్స్ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, ఇతర పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి మోసపోవద్దని సూచించారు. ఇతర అభ్యర్థులు చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు లేనిపోని హామీలు గుప్పిస్తూ గ్రాడ్యుయేట్లను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా వ్యవ హరించాలని సూచించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి ఏ మేరకు కృషి చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇక్కడ మాత్రం అనేక హామీలు ఇస్తూ గ్రాడ్యుయేట్లను మోసం చేసేందుకు బిజెపి నేతలు వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం అవుతాయని, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తయారు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.

## బాధిత కుటుంబనికి సీఎంఆర్ఎఫ్ చెక్కు



- మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండలానికి చెందిన పులి పుష్పలత, సుమన్ దంపతుల కుమార్తె పులి శ్రీనిధికి గుండె ఆపరేషన్ కావడం వల్ల వారి కుటుంబానికి సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి నుండి వారికీ 22 వేల రూపాయల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా మీసం మహేందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిదని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి, దీనికి సహాకరించిన ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదరా రాజానర్సింహాకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిమి బిక్షపతి, చిన్నకోడూరు మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి నాయకులు నక్కరాజు, పెంబర్ల మల్లేశం, మల్కా మహేందర్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్ లను విమర్శిస్తే సహించేది లేదు

- బిఆర్ఎస్ నేతల హెచ్చరిక

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ) కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల పాలన లో జరిగిన అభివృద్ధి పనుల గురించి ప్రజలందరికీ తెలుసని బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య అన్నారు.సిరిసిల్లలో ఈ రోజు అగయ్య, పట్టణ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య స్థానిక మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ , సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి లు తమ అగ్ర నేతలపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు.తోట అగయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అంటేమెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చరల్, నర్సింగ్ కాలేజ్ ల ఏర్పాటు గా పేర్కొన్నారు. కేసీఆర్,కేటీఆర్ ల పటిష్టమైన నాయకత్వాల్లో కె జీ టు పేజీ పాఠశాలలు నిర్మించి విద్యార్థులందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చిన మహనీయుల నీ పేర్కొన్నారు. సిరిసిల్ల నేతన్నల కు ప్రతి ఏటా 350 కోట్ల ఆర్డర్స్ ఇచ్చి ఆదుకున్న కే సీ ఆర్, కే టీ ఆర్ లను సిరిసిల్ల నేతన్నలు మరచిపోరని పట్టణ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి అన్నారు.బకాయిలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు బుకాయిస్తున్నారని వాస్తవానికి 150 కోట్లు రిలీజ్ అయ్యాయని అన్నారు.కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా 200 మంది దరఖాస్తు చేసుకుంటే 70 మందికి కూడా రాలేదన్నారు. వ్యవసాయం లో అనేక మార్పులు చేసి రైతులను ఆదుకున్న ఘనత కేసీఆర్ కి దక్కుతుందన్నారు.తమ నేతలు కే సీ ఆర్ , కే టీ ఆర్ లను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో . కుంభాల మల్లారెడ్డి వెంగళ శ్రీనివాస్ పోచవేని ఎల్లయ్య గజబింకార్ రాజన్న బింగి ఇజ్జగిరి .బింగి విష్ణు తదితరులు పాల్గొన్నారు




## మట్కా నిర్వాహకుడికి జైలుశిక్ష



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 బోధన్ పట్టణంలోమట్కానిర్వాహకుడికి జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. సీఐ వెంకట్ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలో మట్కా నిర్వహిస్తున్నాడనే సమాచారంతో షేక్ గఫార్పై కేసు నమోదు చేశారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. విచారణ జరిపిన న్యాయమూర్తి రెండురోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

# అభివృద్ధికి నోచుకోని ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం

- పాలకమండలి ఏర్పాటు చేయని అధికారులు
- మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్

పాపన్నపేట/తెలంగాణ పత్రిక/ రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల వన దుర్గ మాత దర్శనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా %దీజీవీ% జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ గారు మాట్లాడుత్తు రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి పరచకపోవడం చాలా బాధాకరమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు అసెంబ్లీ సాక్షిగా ఏడుపాయల కు 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి మాటలకే పరిమితం కావడం జరిగింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలతో కాలయాపన చేయడం సిగ్గుచేటు ఏడుపాయల పుణ్యక్షేత్రానికి మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రావడం చాలా సంతోషం కానీ ఏడుపాయల దేవస్థానానికి ఎలాంటి అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయం ప్రభుత్వానికి ఆదాయం తీసుకురాని ప్రభుత్వ ఆధీనంలో లేని మెదక్ చర్చికి 29 కోట్లు ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వానికి ఆదాయం తీసుకొచ్చే దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఏడుపాయల దేవస్థానాన్ని గాలికి వదిలేయడం జరిగింది చర్చికి 29 కోట్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము అలాగే ఏడుపాయల అభివృద్ధి కూడా నిధులు తీసుకురావాలని కోరుకుంటున్నాం ఏడుపాయల అమ్మవారి జాతర సమయంలో కూడా బంగారు నగలు అలంకరించకపోవడానికి గల అంతర్యం ఏమిటి బంగారు నగలు అమ్మవారివి ఎక్కడ ఉన్నాయి అని సూటిగా ప్రశ్నించడం జరుగుతుంది గతంలో ఉన్న దేవదాయ శాఖ ఈవో గారు బంగారు నగలని ఇంటికి తీసుకెళ్లిన కేసు దర్యాప్తు ఎక్కడ వరకు వచ్చింది పాలకమండలి నియమించక పోవడానికి గల కారణం ఏమిటి,వచ్చే శివరాత్రి జాతరకి అమ్మవారి బంగారు ఆభరణాలతో అలంకరించాలని లేనియెడల %దీజీవీ% ఆధ్వర్యంలో %జుూ% కార్యాలయన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించాడం జరుగుతుంది భక్తులకి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే గారు,రాష్ట్ర నాయకులు వాల్దాస్ అరవింద్ గారు,లీగల్ సెల్ కన్వీనర్,గిరి గారు,సతీష్ గారు, జగదీష్,అనిల్ శ్యామ్ కొల్చారం బీజేపీ నాయకులు %దీజీవీ% నాయకులు పాల్గొనటం జరిగింది...



# ఆరు హత్యల కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:- 18నిందితులు తల్లీ కొడుకులుఒకే కుటుంబానికి చెందినఆరుగురిని హత్య చేసిన వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల మంగళవారం తీర్పు వెలువరించారు. ఏడాదిన్నర క్రితం నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రంలో తన్న స్నేహితుడు ప్రసాద్ తోపాటు వారి కుటుంబానికి చెందిన ఐదుగరిని ప్రశాంత్ అనే యువకుడు వేర్వేరు ప్రాంతాల్లో హత్య చేశాడు. ప్రశాంత్ కు ప్రసాద్ తో బంధుత్వంతోపాటు స్నేహం కూడా ఉండడంతో వారితో సన్నిహితంగా ఉంటూ ఆస్తిని కాజేసేందుకు కుట్ర చేశాడు. ఈ క్రమంలో ఒక్కొక్కరిని హత్య చేస్తూ వచ్చాడు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితుడు ప్రశాంత్ సదాశివనగర్ మండలం భూంపల్లి లో ఒక హత్య వెలుగు చూడగా పోలీసులు దర్యాప్తు చేపట్టి మాక్లూర్ మండలవాసిగా గుర్తించారు. ఆ తరువాత వేర్వేరు ప్రాంతాల్లో ప్రసాద్ కుటుంబ సభ్యుల మృతదేహాలు లభించాయి. చివరగా సోన్ బ్రిడ్జి కింద ఓ శవాన్ని గుర్తించిన పోలీసులు ప్రశాంత్ హత్యలకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చారు. ఆరుగురి హత్య కేసులో ప్రశాంత్ తోపాటు అతడికి సహకరించిన తల్లికి సైతం న్యాయమూర్తి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

# పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నాని విజయవంతం చేయండి...

## - కోడం రమణ,పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు



రాజన్న సిరిసిల్లబ్యూరో. ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక.రోజు %జ×ుఖ% పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్ వాటర్ ట్యాంక్ వద్ద మంగళవారం పవర్లూమ్ కార్మికుల సమావేవేశం జరిగింది. ఈ సమావేశంలో పవర్లూమ్ కార్మికులకు సంబంధించిన పాలిస్టర్ మరియు ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాల కూలి పెంపు , 2023 బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీ , వర్కర్ టు ఓనర్ తదితర సమస్యల పైన చర్చించి వెంకంపేట , పద్మనగర్ , అంబికా నగర్ , జెపి నగర్ ఏరియాలకు సంబంధించి 14 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ గారు మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో ఫిబ్రవరి 1వ. తేదీన పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులకు , చేనేత జౌళి శాఖ ఏడి గారికి , లేబర్ అధికారి గారికి , మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు మరియు స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు , రాష్ట్రస్థాయిలో చేనేత జౌళి శాఖ అధికారులకు లెటర్లను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ 15 రోజులు దాటినా కూడా సమస్యల పరిష్కారానికి ఏ ఒక్కరు ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల ఉపాధి మరియు మెరుగైన వేతనాల కోసం పనిచేస్తామని చెబుతున్న ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూడడం సరికాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్చలు జరిపి పవర్లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఫిబ్రవరి 24 న పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు పెద్ద ఎత్తున పవర్లూమ్ కార్మికులతో ధర్నా చేపడతామని స్పష్టం చేశారు ధర్నా కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణంలోని అన్ని ఏరియాలలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పవర్లూమ్ కార్మికులందరూ ఫిబ్రవరి 24 సోమవారం రోజున ఉదయం 9 గంటల వరకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్దకు రావాలని కోరారు.కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్ , సబ్బని వెంకటాద్రి , యేన్నం శేఖర్ , బొద్దుల అశోక్ , యేన్నం సంతోష్ , మిట్టపల్లి వెంకటేశం , గడ్డం గణేష్ , సబ్బని బాలరాజు , గోరింటాకు మల్లేశం , బొప్పరాజు కుమారస్వామి , తాటికొండ రమేష్ , నాగుల కనకయ్య , గడ్డం సంజయ్ కుమార్ , కోడం సత్యనారాయణ , గోరింటాల జగదీష్ , రాపేల్లి లక్ష్మణ్ , సందుపట్ల , పోచమల్లు తదితరులు పాల్గొన్నారుఫిబ్రవరి 24 సోమవారం రోజున పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నాని విజయవంతం చేయండిపవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ పిలుపుఈరోజు %జ×ుఖ% పవర్ లోన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్ వాటర్ ట్యాంక్ వద్ద పవర్లూమ్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పవర్లూమ్ కార్మికులకు సంబంధించిన పాలిస్టర్ మరియు ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాల కూలి పెంపు , 2023 బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీ , వర్కర్ టు ఓనర్ తదితర సమస్యల పైన చర్చించి వెంకంపేట , పద్మనగర్ , అంబికా నగర్ , జెపి నగర్ ఏరియాలకు సంబంధించి 14 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ గారు మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో ఫిబ్రవరి 1వ. తేదీన పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులకు , చేనేత జౌళి శాఖ ఏడి గారికి , లేబర్ అధికారి గారికి , మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు మరియు స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు , రాష్ట్రస్థాయిలో చేనేత జౌళి శాఖ అధికారులకు లెటర్లను ఇవ్వడం జరిగిందని ఇప్పటికీ 15 రోజులు దాటినా కూడా సమస్యల పరిష్కారానికి ఏ ఒక్కరు ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారుకార్మికుల ఉపాధి మరియు మెరుగైన వేతనాల కోసం పనిచేస్తామని చెబుతున్న ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూడడం సరికాదన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్చలు జరిపి పవర్లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఫిబ్రవరి 24 న పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు పెద్ద ఎత్తున పవర్లూమ్ కార్మికులతో ధర్నా చేస్తామని అన్నారు. సమావేశంలో పలువురు పవర్ రూమ్ కార్మికులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఉబుంటు టీం చేయూత



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా, గీసుకొండ మండల కేంద్రానికి చెందిన వీరగొని కుమారస్వామి అనే నిరుపేద వ్యక్తి గత కొంత కాలంగా తీవ్ర గొంతు వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఉబుంటు సేవా సంస్థ మానవత్వంతో స్పందించి, రూ5000/- ల తక్షణసాయం పంపగా, అట్టి నగదును ఉబుంటు ప్రతినిధి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి బాధితుడికి అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉబుంటు సేవా సంస్థ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేదరికం, అనారోగ్యం, విద్య అనే అంశాలకు సంబంధించి పలు సేవాకార్యక్రమాలు చేపట్టి ఇతోధికంగా సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రైతు భరోసా రైతు రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలి

## - తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున స్థానిక సుందరయ్య భవన్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని బాలరాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాటల ప్రభుత్వంగానే ఉన్నదని,చేతల ప్రభుత్వంగా లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీ నేటికీ అమలు చేయలేదన్నారు.అదేవిధంగా రైతు భరోసా ఎకరాకి సంవత్సరానికి 15000 ఇస్తామని మాట మార్చి 12000 ఇస్తామని చెప్పినప్పటికీ నేటికీ రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ కాలేదన్నారు. మండలానికి ఒక గ్రామం పైలెట్ గ్రామంగా నిర్ణయించినటువంటి గ్రామాలలో మాత్రమే రైతు భరోసా డబ్బులు ఖాతాలలో పడ్డాయని అన్నారు. మిగతా గ్రామాలలోని రైతులకు ఎక్కడా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో పడలేదని అన్నారు.రబీ సీజన్ మధ్యలోకి వచ్చిందని, బోర్లు - బావుల కింద 15 రోజుల్లో వరి కోతలు రానున్నాయని అయినా రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రుణమాఫీ, రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలన్నారు.15 రోజుల్లో వరి కోతలు రానున్నందున మార్చి రెండవ వారంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.రైతులు మధ్య దళారుల తోటి మోసపోకుండా ఉండాలంటే సంబంధిత అధికారులు ముందస్తుగా రైస్ మిల్లర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి జహంగీర్,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మంగ నరసింహులు,బూరుగు కృష్ణారెడ్డి, కోట రామచంద్రారెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, కందడి సత్తిరెడ్డి, చీరిక అలివేలు నాయకులు చీరిక సంజీవరెడ్డి,పొట్ట శీను, మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పోతంశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం



కొల్చారం/తెలంగాణ పత్రిక/ఘనంగా పోతంశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు వార్షికోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డివో రాధా కిషన్ వచ్చారు అలాగే విద్యార్థులు డాన్సులు నిర్వహించారు విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన నాయకులు పిట్టల యాదయ్య గౌడ్ శంకర్ ఉపాధ్యాయులు హెచ్ఎం ఉమారాణి సంగయ్య మధుకర్ శ్రీనివాస్ పోచయ్య సునీత తులసి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం,ఆశీర్వచనం అందజేసిన అర్చకులు.



సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ,ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,ఆలయ అర్చకులు,అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు..ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరారాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు..ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు..వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు..మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలిమహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భక్తులకు శీఘ్ర దర్శనం, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు ముమ్మరం చేసి రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించి మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్, ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, మామిడిపల్లి శరత్,వెంకన్న తదితరులు ఉన్నారు..

# కనీస వసతులు లేని, నిర్లక్ష్యం సిబ్బందితో కొనసాగుతున్న పెట్రోల్ బంక్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 రాజపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రీ ఫిల్లింగ్ సెంటర్ కనీస వసతులు లేకుండా,నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందితో కొనసాగుతుండడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.మంగళవారం వివిధ వాహన చోదకులు విలేకరులకు తమ ఇబ్బందులను తెలియజేశారు.గతంలో రెండుసార్లు తక్కువ పెట్రోల్ డీజిల్ పోవడంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న విషయం గుర్తు చేశారు. ప్రస్తుతం నిబంధనల ప్రకారం పెట్రోల్ బంకు కొనసాగకపోవడమే కాకుండా పనిచేస్తున్న సిబ్బంది ప్రవర్తన ఇబ్బందికరంగా ఉందని స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



# రెండు శతాబ్దాల ఘన చరిత్రకు సాక్ష్యం పెద్దగట్టు జాతర

**పెద్దగట్టు జాతర... సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర తెలంగాణ రాష్ట్రంలో జరిగే రెండవ పెద్ద జాతర. దీన్నే 'గొల్లగట్టు' జాతర అని కూడా అంటారు.యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందుకుంటారు. ఇక్కడికి భక్తులు రెండు తెలుగు రాష్ట్రాలలోనుండే కాక పొరుగున వున్న చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తుంటారు. సుమారు 15 లక్షల మంది భక్తులు వచ్చే ఈ జాతర రెండేళ్ళ కొకసారి అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. తెలంగాణలోనే అతి పెద్ద రెండో జాతరగా పేరొందిన పెద్దగట్టు జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఈ నెల 16వ తేదీ నుంచి జాతర ప్రారంభమై ఫిబ్రవరి 20వ తేదీతో ముగియనుంది. లింగమతుల స్వామి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.**







### యాదవుల ఆరాధ్యదైవం లింగమంతులస్వామి...

లింగమంతులస్వామి యాదవులకు ఆరాధ్యదైవం. జాతరకు ఒకరోజు ముందే ఎడ్లబండ్లు,ఆటోలు,ట్రాక్టర్లపై ఇక్కడికి భక్తులు చేరుకుంటారు. మగవాళ్లు ఎరుపు రంగు బనియన్, గజ్జెలు కట్టిన లాగులు ధరించి కాళ్లకు గజ్జెలు, చేతిలో అవసరాలు పట్టుకుని డిల్లెం బల్లెం శబ్దాల నడుమ లయబద్ధంగా నడుస్తూ ఒలిగా...ఓ లింగా...అంటూ హెూరెత్తిస్తారు. మహిళలు తడి బట్టలతో పసుపు,కుంకుమ, పూలదండలు,అగరొత్తులతో అలంకరించిన మంద గంపను నెత్తిన పెట్టుకుని నడుస్తుంటారు.సంతానం లేని మహిళలు బోనం కుండ ఎత్తుకుంటారు. దేవుడికి బలిచ్చే గొర్రెపొట్టేలును తీసుకొస్తారు. ఇక్కడికి రావడానికి ముందుగానే గొర్రెపొట్టేలుకు స్నానం చేయించి పూల దండ వేసి, పసుపు,కుంకుమ బొట్టుపెట్టి దేవుడు ఉన్న దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్లి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు.లింగమంతుడు సహ చౌడేశ్వరి (సౌడమ్మ, చాముండేశ్వరి), గంగాభవాని, యలమంచమ్మ, అకుమంచమ్మ, మాణిక్యాల దేవుళ్ళకు పూజలు చేస్తారు. శాకాహారి అయినా లింగమంతుడికి శాకాహారం నైవేద్యం సమర్పిస్తారు.మిగిలిన దేవతలకు జంతుబలితో మొక్కు చెల్లిస్తారు.రెండేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా భక్తజన లింగనాదాల మధ్య ఘనంగా ప్రారంభం అవుతాయి. రాష్ట్రం నలుదిక్కుల నుంచే కాక ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

### స్థలపురాణం...

పెద్దగట్టు జాతరకు సుమారు 200 ఏళ్ల చరిత్ర ఉంది.రాష్ట్ర కూట వంశానికి చెందిన ధ్రువుడు అనే రాజు తన పేరిట ఇక్కడ గ్రామాన్ని నిర్మించాడని, ఆయన పేరిటే ఈ గ్రామం దురాజ్‌పల్లిగా పేరొందినట్లు భక్తుల నమ్మిక. దురాజ్‌పల్లికి సమీపంలో ఉండ్రుగొండ గ్రామం ఉంది. దీని శివారులో ఏడెనిమిది కొండగుట్టలున్న అటవీప్రాంతం ఉంది. ఇక్కడ శైవ,వైష్ణవ మతాలు వర్ధిల్లినట్టు తెలిపే ఆనవాళ్లు, రాతి కట్టడాల మధ్యన కోనేరు నిర్మితమై ఉంది. గతంలో ఉండ్రుగొండకు సమీపంలోని పెద్దగుట్టపై ఈ జాతర జరిగేదట.కాకతీయుల కాలంలో ఉండ్రుగొండ కొండపై శివకేశవుల ఆలయాలు ఉండేవి.ఇక్కడ ఏటా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించే వారు.ఈ ఉత్సవాల్లో మొక్కులు చెల్లించేందుకు గుట్టకు వచ్చిన ఓ గర్భిణి పైకి ఎక్కుతుండగా జారిపడి మరణించిందని, ఈ ఘటనకు చలించిపోయిన స్వామివారు భక్తులకు వీలుగా ఉండేట్టు పాలసేర్లయ్య గుట్ట పై లింగమంతుల స్వామిగా వెలిశారని చెబుతారు.

### ఐదు రోజులపాటు జరిగే జాతర..

ఈ జాతర ప్రారంభానికి 15 రోజుల ముందు మఘమాసం, అమావాస్య ఆదివారం రాత్రి దిష్టికుంభాలు పోయడం చేస్తారు.దిష్టి పూజ చేయడం ఆనవాయితీ. ఆ తర్వాతే జాతర పనులను ప్రారంభిస్తారు. జాతరలో తొలి అంకమైన దిష్టిపూజను ఫిబ్రవరి 2వ తేదీనే పూర్తి చేశారు.బోనంతో బలిముద్దను తయారు చేసి పరిసరాల్లో ఎలాంటి అపశకునాలు జరగకుండా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు. జాతరకు పది రోజుల ముందుగానే కేసారం గ్రామం నుంచి దేవరపెట్టెను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువస్తారు. లింగమంతుల స్వామి,చౌడమ్మ దేవత, అనేక ఇతర విగ్రహాలను కలిగి ఉండే 'దేవరపెట్టె' జాతరలో కీలకమైన వేడుకగా భావిస్తారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయిపాలెం గ్రామం నుంచి ఈ దేవరపెట్టె వస్తుంది. ఆ తర్వాత కేసారం గ్రామంలోని ఓ ఇంటికి చేరుతుంది.జాతర తొలిరోజు తెల్లవారుజామున ఊరేగింపుగా ఈ దేవరపెట్టెను ఆలయానికి తీసుకవస్తారు. జాతర జరిగే తొలిరోజు భక్తులు రాత్రి తమ ఇళ్లలో గంపలు వెళ్లదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంప్రదాయ ఆయుధాలు తీసుకుని రాత్రికి లోపే ఇక్కడకు చేరుకున్నారు. రెండోరోజు. యాదవ పూజారులు పోలు ముంతలు, బొట్లు,కంకణ అలంకరణలు చేయగా,మహిళలు తెల్లవారు జామునే బోనం వండుకుని లింగమంతుల స్వామికి నైవేద్యం సమర్పిస్తారు. మిగతా దేవతలకు జంతుబలులు సమర్పిస్తారు.మూడో రోజున చంద్రపట్నం వేస్తారు. బియ్యం పిండి, పసుపు కలిపిన పదార్థంతో ఆలయాల ఎదుట ముగ్గు వేసి నాలుగు వైపులా ముంత గురుగులు పెట్టి దీపాలు వెలిగిస్తారు. నాలుగో రోజు నెలవారం. దిష్టిపూజ రోజు పెట్టిన దేవరపెట్టెను తొలగించి గట్టు సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకెళ్లి అక్కడ నిలుపుతారు.దానిని తర్వాత వచ్చే జాతరకు తీసుకొస్తారు. ఐదో రోజు, మూల విరాట్ అలంకరణకు ఉపయోగించే మకర తోరణం తొలగిస్తారు. ఇలా ఐదు రోజుల పాటు ఈ జాతర మహా వైభోగంగా జరుగుతుంది.పెద్దగట్టు జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం రూ.5 కోట్లు కేటాయిస్తూ ఇటీవలే ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టేలా కార్యాచరణను సిద్ధం చేసింది.

### పెద్దగట్టు జాతరలో ముఖ్యమైన విషయాలు...

రెండేళ్లకోసారి జరిగే ఈ పెద్దగట్టు జాతరకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,ఒడిశా,ఛత్తీస్‌గఢ్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తో పాటు మరికొన్ని ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తుంటారు.ఈసారి జరగబోయే జాతరకు పది లక్షలమందికిపైగా వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు తదితర ఏర్పాట్లకు నిధులు వినియోగించనున్నారు. తెలంగాణలో రెండో అతి పెద్ద జాతర గా పేరొందిన సూర్యాపేట దురాజుపల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి- పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై ట్రాఫిక్ ఆంక్షలు కూడా అమలులో ఉంటాయి.



వ్యాసకర్త : పోతుగంటి సంపత్ కుమార్, జర్నలిస్ట్,యాదాద్రి భువనగిరి జిల్లా

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ శరత్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో తాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల ప్రత్యేకాధికారులు ప్రతివారం పర్యటించి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. సమావేశంలో కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ ది కుమార్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులకు డ్రైవింగ్ అత్యవసరం: సీపీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పోలీసుకు డ్రైవింగ్లో నైపుణ్యత ఉండాలని సీపీ సింధూ శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో కొత్తగా చేరిన 345 మంది పోలీసు కానిస్టేబుళ్లకు డ్రైవింగ్లో శిక్షణనిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే 60 మందికి శిక్షణ ఇచ్చామని.. మిగతా వారికి విడతల వారీగా ఇస్తామన్నారు. శిక్షణ తీసుకుంటున్న వారిలో 107 మంది మహిళా కానిస్టేబుళ్లు కూడా ఉన్నారని వివరించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 18,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతూ చనిపోతుల ఉప్పలవ్వ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ఐదు వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి ఆసరాగా ఉంటానని ఆయన తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన యువకుడు మంతెన ప్రవీణ్ (19 )సోమవారం సాయంత్రం మీ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లారని ప్రవీణ్ ఒక్కడే ఇంటి వద్ద ఉన్నాడని చెప్పారు ఈ క్రమంలో ప్రవీణ్ సూసైడ్ చేసుకున్నాడని తెలిపారు అతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు పోలీసులు వచ్చి వివరాలు సేకరిస్తున్నారు

## టీఎంజీఐఈఏ క్యాలెండర్‌ను పంపిణీ చేసిన ప్రసాద్ ముదిరాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పరిధిలోని మంతపురి గ్రామానికి చెందిన బందారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే అటు సమాజసేవ,ఇటు ఉద్యోగం,ముదిరాజ్ ఉనికి కోసం పాటుపడడం చూసి తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టి ఎం జి ఇ ఏ) వారు ప్రసాద్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది.దానికి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన తర్వాత ఆలేరు మండల కేంద్రంలోని టీఎన్జీవో ఆఫీస్ నందు ముదిరాజ్ సంఘం నాయకులు,ఉద్యోగస్తుల సమావేశం ఏర్పాటు చేసి ప్రసాద్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానించి కాలెండర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండ.సోమరాజు ముదిరాజ్(రిటైర్డ్ టీచర్),పూల.నాగయ్య ముదిరాజ్(రిటైర్డ్ పి ఇ టి),ఉపేందర్ ముదిరాజ్(ఆర్టీసీ కండక్టర్),పొన్నం బాలయ్య ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్,కొండల్ ముదిరాజ్,శివ ముదిరాజ్,రమేష్ ముదిరాజ్,యాదగిరి ముదిరాజ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



- ఎస్ఐ కరుణాకర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, ఎన్నికలు వస్తుంటాయని, పోతుంటాయని, వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన వర్గల్ మండల కేంద్రాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని, ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ లను నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష..

**- 21 మందికి రూ. 15 వేల జరిమానా..**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 21మందికి 15 వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 21 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారు. వారిని పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టులో వచ్చింది. మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు వారిని హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి 15వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారని ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. జైలు శిక్ష పడినఅమర్ జిత్ తండ్రి శితల్, రాష్ట్రం ఉత్తరప్రదేశ్, ప్రస్తుత నివాసం గజ్వేల్ పట్టణంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.



## ఇస్కాన్ పేరుతో అమాయక ప్రజలకు

# భూ బకాసురుల వల..?!

## ఇస్కాన్ పేరుతో ప్రజలను బురిడీకొట్టిస్తున్న కేటుగాళ్లు..!






భీమారం ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రంలో ఇస్కాన్ సంస్థ పేరు మరియు లోగో ను వాడుకుంటూ అక్రమ రియల్ ఎస్టేట్ దందాను కొనసాగిస్తున్నారని జైపూర్ ఏసిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీబీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక కస్టమర్ ఎంక్వయిరీ చేయగా ఇది నిజమైన ఇస్కాన్ కాదని అంతా భోగసు తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించిన జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్ తన సిబ్బందితో కలిసి ఇది నిజమైన ఈ ఇస్కాన్ కాదని ఇస్కాన్ సంస్థ పేరు మరియు లోగోని వాడుకొని అమాయకమైన ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు చాలామంది ప్రజలు ఇది నిజమైన ఇసుకన అని చెప్పేసి వెంచర్లకు అడ్వాన్సులు కూడా ఇవ్వడం జరిగిందని ఇంకా కొంతమంది కొనడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇకనుండి ఎవరైనా

ఈ అక్రమ వెంచర్లలో కొనడానికి సిద్ధంగా ఉంటే అవి విరమించుకోవాలని ఈ మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు తమ కష్టాన్ని ఇట్లాంటి అక్రమ వెంచర్లలో వెచ్చించరాదని వివరణ ఇచ్చారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేము ఎంక్వయిరీ చేసిన విధానం ప్రకారం దీన్ని నడిపిస్తున్న సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ మీద మరియు పాలస్ చంద్రదాస్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్కిల్ సిఐ వేనుచందర్, భీమారం ఎస్సై కే శ్వేత,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతలను పెంచుతుంది

### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక): పదోన్నతి బాధ్యతను పెంచుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా కామారెడ్డి , సిద్దిపేట జిల్లాలకు కేటాయించడం జరిగింది. పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరిని కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ రెవిన్యూ ఉద్యోగులను ఉద్దేశించి పలు సూచన చేస్తూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని వృత్తినే దైవంగా భావించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో 04 జిల్లాలో వివిధ కార్యాలయంలో పనిచేస్తున్న 11 మందికి జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి లభించగా, కామారెడ్డి సిద్దిపేట జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ పదోన్నతి పొందిన ఉద్యోగులు ఉన్నారు.

## రాష్ట్రంలో సంచలనం లేపిన ఆరుగురి

# హత్య కేసును చేదించిన జిల్లా పోలీసులు

### అభినందించిన జిల్లా జడ్జి సునీత







నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి18: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒకే కుటుంబానికి చెందిన అరుగురిని హత్య చేసిన కేసులలో నిజామాబాద్ జిల్లా జడ్జీ సునీత కుంచాల రెండు కేసులలో నిందితులు అయిన మాక్లూర్ గ్రామానికి చెందిన ఏ1 మేడిద ప్రశాంత్ ఏ2 మేడిద ఒడ్డెమ్మ లకు కఠిన కారాగార జీవిత ఖైదు విధించినారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలానికి చెందిన పూన ప్రసాద్ మరియు అతని భార్య రమణి, అతని ఇద్దరు చెల్లెలు శ్రావని, స్వప్న మరియు అతని కవల పిల్లలు అయిన కూతురు పూన చైత్రిక, బాబు చైత్రిక్ లను ఆస్తికోసం ఒకరికి తెలియకుండా ఒకరిని మొత్తం ఆరుగురిని అతని తల్లి మరియు ఇతరులతో కలిసి చంపి, నిందితుడు అద్దెకు తెచ్చుకున్న కారు లో అట్టి శవాలను వివిధ ప్రదేశాలలో పడవేయటం జరిగింది. అందులో బాగంగా కవల పిల్లలు అయిన పూన చైత్రిక, బాబు చైత్రిక్ శావాలను వేరు వేరు ప్లాస్టిక్ సంచిలలో మూటకట్టి మెండోరా మండల పరిధిలో గల దూదిగాం గ్రామా శివారులో గల గోదావరి నది సోన్ బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో పడవేయటం జరిగింది. ఇట్టి నేరాలకు సంబందించి మెండోరా పోలీసు స్టేషన్ నందు (2) హత్య కేసులు నమోదు అయినవి, అట్టి కేసులను ఆర్మూర్ రూరల్ సీఐ అయినబి. గోవర్ధన్ రెడ్డి, కె. శ్రీధర్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాకలు చేయగా, అట్టి మెండోరా పోలీస్ స్టేషన్ కి సంబందించిన 2 కేసులలో కోర్టులో విచారణ అనంతరం నిజామాబాదు జిల్లా జడ్జీ సునీత కుందాల, నిందితులు అయిన మాక్లూర్ గ్రామానికి చెందినా ఏ1 మేడిద ప్రశాంత్, ఏ2 మేడిద ఒడ్డెమ్మ (ప్రశాంత్ తల్లి) లకు జీవిత ఖైదు విధించినారని అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి తెలిపారు.

ఇట్టి కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన పి. రాజేశ్వర్ రెడ్డి కోర్ట్ లో వాదనలు వినిపించినారు. ఇట్టి కేసుల విచారణలో అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి ప్రత్యేక శ్రద్ద తీసుకొని ట్రయల్ నడిపించారు. ఇట్టి కేసులో ఏ.సి.పి ఆర్మూర్, కేసులను ఇన్వెస్టిగేషన్ చేసిన సీఐలు బి. గోవర్ధన్ రెడ్డి, కె. శ్రీధర్ రెడ్డి , సాక్షులను కోర్ట్ లో ప్రవేశపెట్టిన మెండోరా ఎస్సై జి.నారాయణ, మెండోరా కోర్ట్ కానిస్టేబుల్ ఎస్.నరేష్ పిసి-2403, ఇంచార్జ్ పోలీసు కమిషనర్ సిహెచ్. సింధు శర్మ ఐ.పి.ఎస్ మరియు అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి అభినందించినారు. నింధితులపై మిగతా నాలుగు హత్య కేసులలో వివిధ కోర్టులలో విచారణ జరుగుచున్నదని జిల్లా ఇంచార్జ్ పోలీసు కమిషనర్ తెలిపారు.




## మోడ్రన్ ట్రెండీ లుక్‌లో.. కృతి శెట్టి

కృతి శెట్టి దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి. నాని, నాగార్జున, నాగ చైతన్య వంటి ప్రముఖులతో కలిసి పని చేసింది. ఆమె బలమైన ప్రదర్శనలకు ప్రసిద్ధి చెందిన కృతి తన ఫ్యాషన్ ఎంపికల కోసం కూడా దృష్టిని ఆకర్షిస్తుంది. ఇటీవల, ఆమె తన ప్రత్యేకమైన శైలిని ప్రదర్శిస్తూ తన మోడ్రన్ మరియు ట్రెండీ లుక్‌లతో వార్తల్లో నిలిచింది. ఆమె రాబోయే చిత్రం 'వా వాతియారే' అభిమానులలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. నలన్ కుమారసామి దర్శకత్వం వహించిన ఈ భారతీయ తమిళ-భాష యాక్షన్ కామెడీలో కార్తీతో పాటు కృతి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం హాస్యం మరియు యాక్షన్‌ను మిళితం చేస్తుంది, ఆమె కెరీర్ చుట్టూ ఉన్న అంచనాలను పెంచుతుంది.

## రాశీ ఖన్నా దుమారం

టాలీవుడ్ టు బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసినదే. ఇక్కడ అడపాదడపా అవకాశాలు అందుకుంటున్న రాశీ ఇటీవల హిందీ చిత్రసీమపైనా గురి పెట్టింది. అక్కడ షాహిద్ లాంటి స్టార్ సరసన నటించింది. పెద్ద తెర, ఓటీటీ రెండు చోట్లా అవకాశాలు అందుకుంటూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. హిందీలో వరుసగా ప్రయోగాలు చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ట్వల్త్ ఫెయిల్ నటుడు విక్రాంత్ మాస్సేతో కలిసి మరో ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది నిజ ఘటనల ఆధారంగా రూపొందుతోంది.గుజరాత్ అల్లర్లు, గోద్రాలో సబర్మతి ట్రెయిన్ దహనం నేపథ్యంలో రూపొందుతున్న సబర్మతి రిపోర్ట్ తన కెరీర్ లో పెద్ద మలుపునిస్తుందని రాశీ భావిస్తోంది. గోద్రా సంఘటన, గుజరాత్ అల్లర్ల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. గతంలో ట్వెల్త్ ఫెయిల్ ఆఫీసర్ మనోజ్ శర్మగా నటించిన విక్రాంత్ మాస్సే ది సబర్మతి రిపోర్ట్‌లో హిందీ జర్నలిస్ట్‌గా నటిస్తున్నాడు. విక్రాంత్- రాశితో పాటు, జవాన్ నటుడు రిద్ధి డోగ్రా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. లండన్ లో రాశీ రియల్ క్వీన్ ని తలపిస్తోందంటూ అభిమానులు ఈ లుక్ కి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం



**- మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యం డి హమీద్ అధ్వర్యంలో మంగళవారం రోజున మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విద్యావంతులను కలసి ఓటు అభ్యర్థించారు హమీద్ మాట్లాడుతూ క్రమసంఖ్య 2 పై మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ఓటింగ్ 27 ఫిబ్రవరి 2025 జరుగుతుందని తెలిపారు ఈ ప్రచారంలో భాగంలో సిరిసిల్ల ఇంచార్జ్ ఆనంద్ తోపాటు పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# యాసంగి'వరి'పై తెగుళ్ల దాడి..

**- సస్యరక్షణతోనే నివారణ..**
**- ఇనుగుర్తి-నెల్లికుదురు 20,800 ఎకరాల్లో వరి సాగు.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు/ ఇనుగుర్తి ఫిబ్రవరి 18: యాసంగి లో సాగు చేస్తున్న వరి పంటపై వివిధ రకాల తెగుళ్ల సోకుతున్నాయి. వరి నాట్లు వేసిన కొద్ది రోజుల నుంచే చీడపీడలు వెంబడిస్తున్నాయి. ఒకవైపు అగ్గి తెగులు,మరోవైపు మొగి పురుగు,ఇంకోవైపు జింకు ధాతు లోపంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వాతావరణం లో వచ్చిన ఆకస్మిక మార్పులతో వరి పంటకు అనూహ్య రీతిలో తెగుళ్ల దాడి చేస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండలంలో 16,300,ఇనుగుర్తి మండలాలలో 4,500 ఎకరాలలో వరి పంట సాగు చేశారు. పలురకాల తెగుళ్ల వరి పంటను ఆశించడంతో కర్షకులు ఆందోళనకు గురవుతున్న తరుణంలో.. పంటలు పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాల్సిన వ్యవసాయ విస్తరణ అధికారులు(ఎఇఒ)లు పలు గ్రామాల్లో డిజిటల్ క్రాఫ్ట్ సర్వేలో బిజీగా ఉన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న ఫెస్టిసైడ్స్ డీలర్ల సూచనలు తీసుకుని వారు చెప్పిన క్రిమిసంహారక మందులు వినియోగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనుసరించాల్సిన నివారణ చర్యలను నెల్లికుదురు-ఇనుగుర్తి మండలాల వ్యవసాయ అధికారులు షేక్ యాస్మిన్,భూక్య మహేందర్ వేర్వేరుగా వివరించారు.

### నాట్లు వేసిన 20 రోజుల్లోనే..

వరి నాట్లు వేసిన 15 నుంచి 20 రోజుల లోనే మొ గి పురుగు ఆశిస్తోంది.వాతావరణ మార్పులతో నారు దశలోనే మొగిపురుగు సోకుతోంది.గతంలో వరి పంట వేశాక పొట్ట దశ నుంచి మొగి



పురుగు ఆశించగా.. ప్రస్తుతం వరి నాట్లేసిన వెంటనే పురుగు సోకి వరికర్రలు కుళ్ళిపోతున్నాయి.పొలం లో వరి పంట సాగు చేయాలేని విధంగా మారుతుంది.

### నివారణ చర్యలు:


ఎకరానికి 2.గ్రాముల కార్బా స్ హైడ్రోక్లోరైడ్ లేదా0.5 మిల్లీలీటర్ల కిట్రానిప్రోల్ లేదా 0.3 మిల్లీలీటర్ల క్లోరంట్రీ నిప్రోల్ లేదా 0.6 మిల్లీలీటర్ల సిరమ్ మందును పిచికారి చేయాలి.

### మొక్క ఎండుతోంది..

వరి పంటలో అగ్గి తెగులు ఆశించడంతో మొక్క ఎండిపోతోంది. ఆకులపై కన్ను ఆకారంలో ఏర్పడిన మచ్చలు పెరిగి పెద్దవై మొక్క అంతా వ్యాప్తి చెందుతోంది. మోతాదుకు మించి నత్రజని ఎరువులను వేయకుండా చూసుకోవాలి.

### నివారణ చర్యలు..

అగ్గి తెగులు నివారణకు ఎకరానికి 1.5 మిల్లీలీటర్ల ఐసో




ప్రొథయోలిన్ లేదా0.4 ట్రైలాక్సీ స్ట్రోబిన్‌ం టబు కాన జోల్ లీటర్ నీటికి కలిపి పిచుకారి చేయాలి.ట్రై సై క్లోజోల్ 18 శాతం మాన్కోజెన్ 62% అయిదు గ్రాములను లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలి.

### జింక్ పోటాష్ లోపం..

వరి పంటలో జింక్ ధాతులోపంతో వరి పంట ఎత్తుగా పెరగదు.తుప్పు పట్టినట్లుగా ఆకులపై మచ్చలు ఏర్పడి క్రమంగా పెరిగి మొక్కలు ఎండిపోతాయి. పంట ఎదుగుదల లోపించడంతో పాటు ఎర్రబారుతోంది.ఆకు రెండు చివరలు వి ఆకారంలో ఎండిపోతాయి.ముదురు ఆకులన్నీ ఎండిపోయి రాలిపోతాయి.

### నివారణ చర్యలు:

జింక్ లోపం నివారణకు ఎకరానికి జింకు సల్ఫేట్ 2 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. పొటాష్ లోపం కోసం మల్టీ-కె 10 గ్రాములను లీటరు నీటిలో కలిపి పంటపై స్ప్రే చేయాలి.(జర్నలిస్ట్ పంజాల వాసు దేవ)

## గంభీరావుపేట పట్టణ అభివృద్ధియే మన జీవిత లక్ష్యం

**- సమస్యల పరిష్కరించే వారికే మా ఎమ్మెల్సీ ఓట్లు**
**- రాచర్ల పార్థసారధి శర్మ రాజు పంతులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18 ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న పట్టబద్రుల అభ్యర్థి చెందిన ఇన్చార్జ్ మాకు మద్దతు ఇవ్వాలని గంభీరావుపేట పట్టణానికి సంబంధించిన సమస్యలను తీర్చడానికి ముందు ఉంటామని రాజు పంతులకు తెలపగా గంబీరావుపేట పట్టణ అభివృద్ధి మా జీవిత లక్ష్యంగా మేం పని చేస్తామని రాజు పంతులు తెలిపారు గత ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నిక్ కాలేజీ తోపాటు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేజీ టు పీజీ ఇక్కడ ఉండగా అందులో హాస్టల్ వసతి లేక దూర ప్రాంతాల నుండి వచ్చే



విద్యార్థులకు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి సమస్యలను పరిష్కరించిన వారికి మా మద్దతు ఉంటుందని రాజు పంతులు తెలపారు

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకుల ప్రచారం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ల గెలుపు కొరకు ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ దేశానికి మోడీయే శ్రీరామరక్ష అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవడం మన ధర్మం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్ పత్తి స్వామి రాజ్ ఖుషి గుంపుల రవి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ జంగిటి రమేష్ రవి బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్ గౌడ్ నర్సింలు ఎర్ర భాస్కర్



హన్మాండ్లు దేవేందర్ నాయక్ హరీష్ శంకర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ సాయికుమార్ ను సన్మానించిన శంకరయ్య కుంట గంగపుత్ర సంఘం సభ్యులు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని శంకరయ్య కుంట గంగపుత్ర సంఘం సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మంగళవారం హైద్రాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వారి గ్రామంలో గంగపుత్రులకు గంగాభవాని దేవాలయం లేనందున వారికి వారి కుల దైవం గంగాభవాని దేవాలయం కట్టాలని ఆలోచనతో గంగపుత్ర సంఘం సభ్యులు వారి సమస్యలను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కి వెళ్ళి తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెంన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను కలిసి తమ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ మీకు ఇంకా ఏ విధమైన సమస్యలు ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. మీకు అన్ని విధాలుగా



సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య కుంట గంగపుత్ర సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## గజ్వేల్ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కార్యవర్గ సమావేశం






గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), గజ్వేల్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రణాళిక అభివృద్ధి కార్యవర్గ సమావేశం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిక్కత్ అంజుమ్ సమావేశానికి వచ్చిన సభ్యుల చేత 2024-2025 విద్యా సంవత్సరానికి గాను కళాశాల బ్రోచర్ను ఆవిష్కరించారు. కళాశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకొని అందులో వారి సహకారం ఈ కళాశాలకు ఎప్పుడు ఉంటుందని వారు హామీ ఇచ్చారు. కళాశాల సిపిటిసి మెంబర్ గా ఉన్న వంటేరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో కళాశాల అడ్మిషన్లు పెరగడానికి కళాశాల వర్గం మరింత కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాజమౌళి కళాశాలకు మౌలిక వసతులకు కావలసిన అవసరాలను ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. కళాశాల సీపిడిసి కమిటీ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ కళాశాలకి సౌండ్ సిస్టమ్ ను ప్రధానం చేస్తానని హామీ ఇచ్చారు. ఇతర సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, శ్రీధర్ ల్యాబ్ లను సందర్శించి తగిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. చివరిగా కళాశాల ప్రిన్సిపాల్ వారిని శాలువాతో సన్మానించారు.

## దుండిగల్ ప్రజలకు అండగా ఉంటా కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు తనతో కలిసి వారి సమస్యలను వివరించారుగత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారుబిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారుదుండిగల్ గ్రామ ప్రజలు,రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూదుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారుఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తానన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ ఎంపీటీసీ బండారి




మహేష్ మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున చెల్కల్ లక్ష్మణ్ పిట్లా సత్యనారాయణ మరియు నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్ దొంతి మహేశ్ ముదిరాజ్ తలారి రాజకుమార్ ముదిరాజ్ కావాలి శశి కుమార్ పండగ శ్రీశైలం ముదిరాజ్ చినంగి మల్లేష్ ఉప్పరి కృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## కనులవిందు చేస్తున్న చండీ హవనం..

( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 18) శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని షటస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ శ్రీ శివ యోగి శివాచార్య మహాస్వామి వారి సాహిద్యమున 7 రోజు లో పాటు కొనసాగుతున్న చండీ హవనంలో భాగంగా ఆరవ రోజు పూజ గురువర్యులు కరకమల అమలచేత చండీ హవనంలో ఆహుతులు సమర్పించారు. మహాలక్ష్మి మహా సరస్వతి మహాకాళి త్రిశక్తి స్వరూపిణి అయినటువంటి చండీ దేవి రాక్షసులపై విజృంభించి లోకమంతా సుభిక్షంగా ఉండాలని చండీ అవతారం తెచ్చింది అని స్వామీజీ అన్నారు. ఆశ్రమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమం అదేవిధంగా భక్తులందరూ కూడా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని గొప్ప సంకల్పంతో ఈ చండీ హవనాన్ని నిర్వహిస్తున్నట్లు గురూజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలు



స్వామి , విజయ్ స్వామి, ఓంకార్ , రవి స్వామి, రాజస్వామి, భక్తులు పాల్గొని అమ్మవారికి హవనం పొడి సమర్పించి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు అని నిర్వాహకులు తెలియజేశారు.

## రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు...

కొల్చారం/తెలంగాణ పత్రిక/ఘనంగా రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు పుణ్య దంపతులు రాచమల్ల రమేష్ గౌడ్ సంధ్య దంపతులు పెళ్లిరోజు కావడంతో ప్రత్యేక పూజలు రేణుక ఎల్లమ్మ కు నిర్వహించారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి గ్రామస్తులు గౌడ్ సంఘం సభ్యులు రాజా గౌడ్ అశోక్ యాద గౌడ్ అంజా గౌడ్ రాజు గౌడ్ గిరిబాబు సురేష్ తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 20న పురపాలక సంఘం కార్యాలయంలో వికలాంగుల మరియు వయోవృద్ధుల పునరావాస పథకం..



**- పురపాలక సంఘం కమిషనర్ జే ఉమా...**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 18) పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉపాధి మరియు పునరావాస పథకంలో దివాంగులు నమోదు చేసుకున్న దరఖాస్తు తో పాటు ధ్రువపత్రాలను 19.2.2025 5 గంటల వరకు సమర్పించాలని పురపాలక సంఘం కమిషనర్ ఉమా మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వివరాల ప్రకారం వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ కోసం ఏర్పాటుచేసిన కాస్తులను పరిశీలించి 20 తారీకున 11 గంటల నుండి రెండు గంటల వరకు జరిగే కాంప్ కార్యాలయంలో అర్జీ పెట్టుకున్న వారందరూ హాజరుకావాలని పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా.. పట్టణ ప్రజలకు మనవి.. పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా 18వ తారీకు నుండి 25 వ తారీకు వరకు త్రాగునీటి సరఫరా పైప్ లైన్ లలో పసుపుపచ్చ నీరు రావడం గమనించవచ్చు ఎందుకనగా జహీరాబాద్ పట్టణ ప్రాంతంలో త్రాగునీరు సరఫరా చేసే పైపులైన్లు లీకేజ్ జరిగినందున అట్టి పైప్ లైన్ నుండి వచ్చు త్రాగునీరు సదాశివపేట పట్టణానికి కూడా సరఫరా జరుగుతుందని కావున సహజ పేట పట్టణ ప్రజలు ఇట్టి నీటిని త్రాగడానికి కాకుండా ఇతరత్రా అవసరాలకు మాత్రమే నీటిని వినియోగించు కోవాలని మనవి. పై సమస్యను దృష్టిలో ఉంచుకొని ఇట్టి లీకేజీలను అరి కట్టుట యొక్క పని అయ్యేంతవరకు పట్టణ ప్రజలు పురపాలక సంఘం సిబ్బందికి సహకరించాలని కోరారు ఫోటో రైట్ అప్. పురపాలక సంఘం కమిషనర్ జే ఉమా ఫైల్ ఫోటో

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కరపత్రాల ఆవిష్కర



రాజన్న సిరిసిల్లబ్యూరో.ఫిబ్రవరి 17.తెలంగాణ పత్రిక. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24, 25 తేదీలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. మంగళవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులందరూ ఇలాంటి పోటీ పరీక్షలు రాసి వచ్చే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.అనంతరం ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 24 25 తేదీలలో జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే విద్యార్థులు చదువులో ముందుండాలని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు వారి లోపల భయాన్ని పోగొట్టి త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విద్యార్థులు ఫిబ్రవరి 23 తేదీ లోపు ఎస్ఎఫ్ఐ నాయకులను లేదా సంబంధిత పాఠశాలలో వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు .గుండెల్లి కళ్యాణ్ 7815924830, జాలపల్లి మనోజ్ 9441760430మల్లారపు ప్రశాంత్ 9908246341 లను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ నాయకులు రాబిన్సన్, సాయి చరణ్, సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ ముసుగులోనే మట్టిదందా..







**- చట్టాలు అధికార పార్టీ చుట్టాలా**
**- పేరుకే మైనింగ్, పర్యావరణ, రెవిన్యూ, పోలీస్ శాఖలు...**
**- మాముళ్ళ మత్తులో అధికార యంత్రాంగం**
**- రెచ్చిపోతున్న మట్టి మాఫియా...**

సూర్యాపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో అధికార పార్టీ ముసుగులో మట్టి వ్యాపారానికి అడ్డాగా మార్చుకున్నారు. అనుమతులు లేకుండా నిబంధనలను విరుద్ధంగా ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో జేసీబీలతో తవ్వి పట్ట పగలు ట్రిప్పర్లతో తరలించి యథేచ్ఛగా మట్టిదందా కొనసాగిస్తూ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. మట్టి చట్టవిరుద్ధ తవ్వకాల వల్ల పరిసర గ్రామాల్లో ఎకోసిస్టమ్ దెబ్బతిని పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోంది. గ్రామాల్లో మంచినీటి కొరత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని నిపుణులు సూచిస్తున్నారు. ఇసుక, మట్టిని తోడేస్తున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని మైనింగ్, రెవెన్యూ, పోలీస్, పర్యావరణ శాఖా అధికారుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. మాముళ్ళ మత్తులో తూలుతున్న అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి దర్యాప్తు జరుగుతుందని కల్లబొలి మాటలతో కాలం వెళ్ళదీస్తున్నారు.

# చక్రపతి శివాజీ శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి



**- డీజే సంస్కృతి మానుకోండి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస**

ఉమ్మడి మహబూబ్ నగర్ :మంగళవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో చక్రపతి శివాజీ శోభాయాత్ర నిర్వహణపై హిందూ వాహిని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం విరాజిల్లుతున్నదని, ఒక మతాన్ని ఇంకో మతం వారిని పరస్పరం ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సంస్కృతి మన వనపర్తి జిల్లాలో ఉన్నదని, అన్ని మతాల సారం ఒక్కటేనని తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు.చక్రప్రతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను జిల్లా ప్రజలంత శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు అవసరం అనుకున్న ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తామని అందుకు ప్రజలంతా పోలీసువారికి పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఊరేగింపులో భాగంగా,సాంప్రదాయ,జానపద నృత్య ప్రదర్శనలు జరుపుకోవచ్చునన్నారు. సన్నాహక కార్యక్రమాలు సంస్కృతీ సాంప్రదాయ బద్దంగా ఉండాలని ఎవ్వరి మనోభావాలకు వ్యతిరేకంగా ఇబ్బంది కలిగేవిధంగా ప్రవర్తించకూడదని సూచించారు. ధ్వని కాలుష్యాన్ని పెంచే అనారోగ్య కారకమైన డిజే సౌండ్ సిస్టమ్స్ ను ఉపయోగించకూడదని ఎస్పీ తెలిపారు.శోభ యాత్ర సమయంలో అక్కడ అక్కడ ఏమైనా చిన్న సంఘటన జరుగుతాయని తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి జిల్లాహిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు, అరుణ్ కుమార్ గౌడ్, వనపర్తి జిల్లాలోని కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేర్, శ్రీరంగాపూర్ హిందూ వాహిని మండల అధ్యక్షులు హిందు వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 6వ మహాసభను జయప్రదం చేయండి..

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజయ్ కుమార్**




కొండపాక, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఆరో మహాసభల సందర్భంగా కొండపాక మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కలాశాలలో మంగళవారం విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. కళాశాల బాత్రూంలో నీరు లేదని, అమ్మాయిలకు సపరేట్గా బాత్రూంలు లేవని, సరిపడా బాత్రూమ్స్ కావాలని, కళాశాల చుట్టూ చెట్లు, రాళ్లు ఉండడంవల్ల పాములు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కళాశాలలో పిచ్చి చెట్లు కొట్టేయించాలని అన్నారు. కళాశాల మెయిన్ రోడ్డుకు ఉండడంవల్ల యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉందని కళాశాల ఎదురుగా రెండు స్పీడ్ బ్రేకర్ లు ఏయించాలని, అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో ఎంసెట్ కోచింగ్ ఫ్రీగా ఇవ్వాలని కళాశాలలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా అనుక్, ఉపాధ్యక్షులుగా అంజి, కార్యదర్శిగా భవాని, సహాయ కార్యదర్శులుగా అనిల్, రాకేష్ లు, కమిటీ సభ్యులుగా రమేష్ దినేష్ ఉన్నారు.

# నర్సంపేటలో ఎంఎల్సీ ఎన్నికల ప్రచారం





**- మథర్స్ ల్యాండ్ స్కూల్లో టీచర్లతో మాట్లాడిన ఈటల రాజేందర్ .**

నర్సంపేట నియోజకవర్గ ఫిబ్రవరి 18నర్సంపేటలో ఎంఎల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా మథర్స్ ల్యాండ్ స్కూల్లో టీచర్ల తో ఈటల రాజేందర్ మాట్లాడుతూ కంపెనీలలో ఉద్యోగాలు మన వాళ్లకి రావడం లేదు. లిఫ్ట్ బాయ్స్, అటెండర్ వరకే పరిమితం అవుతున్నారు. ఇప్పటికే చాలా వేచిచూసాం ఇక ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మరింత గట్టిగా కొట్లాడుతాం. రాష్ట్ర బడ్జెట్ జిల్లాల వారీగా ఎలా ఉండదో.. దేశ బడ్జెట్ కూడా రాష్ట్రాల వారీగా ఉండదు. కొత్త పార్టీ మాట్లాడితే అర్థం ఉంటుంది, కానీ కాంగ్రెస్ పార్టీకి ఆ అవగాహన కూడా లేదా ? గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రం, స్మశాన వాటిక., పారుతున్న మురుగు కాలువలు, పెరుగుతున్న చెట్లు, వెలుగుతున్న లైట్లు, తడి చెత్త పొడి చెత్త షెడ్లకు 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులే అని తెలియదా? రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నిధులు ఇచ్చింది కేంద్రం. రామగుండం ఎరువుల కర్మాగారం,కాచిగూడ కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీ ఇచ్చింది కేంద్రం. ఇదా వివక్ష.. మాట్లాడడానికి అర్థం ఉండాలి. కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్రం వాటా ఇవ్వడం లేదు. అది వివక్ష అంటే. ముందు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. భారత బడ్జెట్ లో లక్షా యాభై వేల కోట్లు పరిశ్రమల కోసం రాష్ట్రాలకు ఇవ్వడానికి మొదటి సారి పెట్టారుబయ్యారం స్టీల్ ప్లాంట్ కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేల కోసం నష్టపరిహారం పెంచాలని పార్లమెంట్ లో మాట్లాడిన వాన్ని నేను అని వారు మాట్లాడారు రేటు నిర్ణయించేది రాష్ట్ర ప్రభుత్వం. ఎక్కువ రేటు నిర్ణయించి రిపోర్ట్ పంపండి. అధికారంలో ఉన్న నేను అడుగుతున్న మీకు అడగడానికి ఏంటి ?అసలు ఈ రాష్ట్రంలో పరిపాలన ఉందా ? లేదా ? రేవంత్ ఆయన బృందం పని చేస్తే అభివృద్ధి జరుగుతుందా ? మంత్రులందరూ ఐక్యంగా పని చేస్తే అవుతుంది. సందర్భం వచ్చినప్పుడు అన్నీ విషయాలు మాట్లాడతాము. పనిచేస్తున్న మమ్మల్ని పట్టుకొని దద్దమ్మలు అంటున్నారు.. ఎవరు దద్దమ్మలో త్వరలో తెలుస్తుంది అని వారు మాట్లాడారు

# తెలంగాణలో మరోసారి కులగణన రీసర్వే...



ఏటూరునాగారం ఫిబ్రవరి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు,ఆన్లైన్ ప్రక్రియ ద్వారా కూడా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులుఅందుబాటులో ఉన్నారు. చిటమట రఘు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఏటూరునాగారం.ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూఏటూరునాగారం మండల ప్రజలకు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి రీసర్వే చేపట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం. తప్పిపోయిన ప్రతి ఒక్క కుటుంబం సర్వే చేపట్టుకోవాలి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించి గొప్ప నిర్ణయం తీసుకుంది.ఈ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేపట్టింది, కుల గణన సర్వేలోతప్పిపోయినటువంటి కుటుంబ సభ్యులకు కూడ మళ్లీ రీసర్వే చేపట్టడం జరుగుతుంది, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 వరకు తేదీని పొడగించి వెసులుబాటు కల్పించింది, ఉపాధి కోసం వివిధ పనుల కోసమని పట్టణాలు చేరిన గ్రామస్తులు కూడా ఆన్లైన్ ద్వారా కూడా సర్వే చేసుకోవచ్చు లేదంటే స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.అదేవిధంగా అధికారులుఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్నారు.కులగణన సర్వే ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూరాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని అన్నారు. తప్పిపోయినటువంటి ప్రతి ఒక్కరు నమోదు చేసుకుని సర్వేను విజయవంతం చేయాలని కోరినారు.

# కాంగ్రెస్ ఎంఎల్ సి క్యాన్డేట్ తరపున ఎన్నికల సన్నాహక సమావేశం



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 18) ఈ కార్యక్రమములో టీజీఐఐసీ చేర్మెన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,సిడిసి ఛైర్మెన్ రాంరెడ్డి,ఆత్మ ఛైర్మెన్ ప్రభు,నియోజక వర్గ ఇన్చార్జి ఆంజనేయులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజుగౌడ్, పిల్లోడు విశ్వనాథం ,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు,వివిధ వార్డ్ ఇన్చార్జి లు పాల్గొన్నారు

# ప్రాణాలు తీసిన వారికి అన్ని వసతులేనా !

**- హెల్త్ సూపర్వైజర్ విచారణలో ప్రాధేయపడుతున్న ఏఎన్ఎం.?- రికార్డులను తారుమారు చేసే పనిలో ప్రత్యర్థులు !- పాప ప్రాణం తీసిన టీకా రికార్డులు అంతా తారుమారు ?- కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న ఏఎన్ఎం భర్త ?- పేట వైద్య శాఖ నిర్లక్ష్యంతో అంగట్లో సరుకుల్లా టీకా ధ్రువీకరణ పత్రాలు- పుట్టుడు దుఃఖంలో ఉంటే ప్రత్యర్థికి సహకరిస్తారా అంటూ బాధితుడు మండిపాటు-కేసును తప్పుదోవ పట్టించేందుకే అధికారులా బెదిరింపుల అంటూ దంపతులు**








అశ్వారావుపేట ఫిబ్రవరి 18. (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నారదాసు రామకృష్ణ వరలక్ష్మి పుత్రిక శ్రావిక ఈనెల ఆరో తారీకు నాడు ప్రభుత్వ వ్యాధి నిరోధిక టీక వికటించి మృతి చెందిందని టీకా వేసిన ఏఎన్ఎం సుజాత పై చర్యలు తీసుకోవాలంటూ ఈనెల 12వ తారీకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాధితులు ఫిర్యాదు చేయటం అట్టి ఫిర్యాదు పోలీసులు తీసుకొని దానిని నిరాకరించినప్పటికీ పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు 17 వ తారీకు సోమవారం నాడు ప్రజావాణి జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో కదిలిన యంత్రాంగం బాధితుల కేసు తప్పుదోవ పట్టించేందుకు ఏఎన్ఎం భర్త ధ్రువీకరణ పత్రాలను పేట బజారు లో న్యూస్ పేపర్ లాగా పంచడమే కాకుండా మృత్యువాత పడిన శ్రావికపై దుష్ప్రచారాలు సైతం కొనసాగించడం దురదృష్టకరంగా మారింది. ఓ నిండి ప్రాణాన్ని బలిగున్న ప్రభుత్వ అధికారి ఏఎన్ఎం పై చర్యలు తీసుకోకుండా ఉండటమే కాకుండా బాధిత దంపతుల ను స్థానికంగా కొందరు బెదిరింపులకు సైతం పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా న్యాయం కోసం రక్షక నిలయం మెట్లు ఎక్కితే బాధిత దంపతులకు న్యాయం దొరికే పరిస్థితి కనపడకపోవడం కాకుండా భయభ్రాంతులను గురి చేసే విషయాలను వారి దృష్టికి తీసుకువచ్చి మానసిక హింసకు గురి అయ్యే విధంగా అధికార యంత్రాంగం నడుచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం పుట్టుడు దుఃఖంలో ఉండి కూడా న్యాయం చేయండి మహాప్రభువు అంటూ అర్థిస్తున్న ఆర్తనాధాలకు ఏ అధికారి సైతం కరుణించి పరిస్థితి లేనట్లు తేటతెల్లమవుతుంది.

**- హెల్త్ మెడికల్ సూపర్వైజర్‌కు విచారణ లో భాగంగా తమకు న్యాయం చేయాలంటూ చరవాణి ద్వారా ప్రాధేయపడిన ఏఎన్ఎం**

ప్రభుత్వ వ్యాధి నిరోధిక టీకా వేయటం వల్లనే తమ పాప నారదాసు శ్రావిక (లేట్) మృత్యువాత పట్టడం జరిగిందని శ్రావిక తల్లిదండ్రులు బాలకృష్ణ వరలక్ష్మి లు ఆరోపించడం వాటిపై ప్రైమర్ హెల్త్ సెంటర్ మెడికల్ సూపర్వైజర్ దుర్గా గత నాలుగు రోజుల క్రితం డాక్టర్ రామదాస్ తో పాటు విచారణలో భాగంగా బాధితులు కుటుంబాన్ని సందర్శించిన సందర్భంలో ఏఎన్ఎం సుజాత మెడికల్ సూపర్వైజర్ దుర్గ ని విచారణ తమకు అనుకూలంగా ఉండేందుకు సహకరించాలంటూ సూచించినట్లు విశ్వసనీయ సమాచారం నిజానికి ప్రత్యర్థి మెడికల్ విభాగంలో పనిచేస్తున్న విచారణ చేసే అధికారులు సైతం తమ పై స్థాయి అధికారులు కావడంతో తమకే అనుకూలంగా రిపోర్టును తయారు చేస్తారని భావనతో ఏఎన్ఎం నేటికీ మృత్యువాత పడిన దంపతులైన రామకృష్ణ వరలక్ష్మి లను పలకరించటం గాని చరవాణి ద్వారా యోగ క్షేమాలు తెలుసుకోవడం గానీ లేనట్లు బాధిత కుటుంబ సభ్యులు నరుదుల రామకృష్ణ వరలక్ష్మి మీడియా ముఖంగా తెలుపుతున్నారు.

**- న్యాయం చేయాలంటూ రక్షక నిలయం మెట్లు ఎక్కితే భయభ్రాంతుల గురు చేయటం దురదృష్టకరం**

తమ బిడ్డను పొట్టను పెట్టుకున్న ఏఎన్ఎం పై చట్టపరమైన చర్యలు కోసం రక్షక నిలయం వైపు అడుగులు వేసిన నరుదుల రామకృష్ణ వరలక్ష్మి లకు చేదు అనుభవాలు ఎదురైనట్లు విశ్వసనీయ సమాచారం నిజానికి న్యాయం చేస్తారని పోలీసులను ఆశ్రయించగా కొందరు అధికారులు మాత్రం మీరు ప్రభుత్వ అధికారులపై కేసులు పెడతారా ! కోర్టుల చుట్టూ తిరగాల్సిందే ! పనులు మానుకొని న్యాయం కోసం ఎన్ని రోజులు తిరుగుతారు.

ఈ కేసులో పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారు ? మీడియా మి త్రులు ఉన్నారు ? కేసులు లేకుండా ఏదన్నా రాజీ కుదుర్చుకోండి.? మీ మంచికే చెపుతున్నాము.? మీ పనులు మానేసుకొని కోర్టు చుట్టూ తిరగటం మీకు సాధ్యపడుతుందా ! అంటూ భయభ్రాంతులను గురి చేయటం దురదృష్టకరంగా ఉందని నిజానికి న్యాయం చేయవలసిన యంత్రాంగం ఇటువంటి భయం కొలిపే మాటలు చెప్పటం దురదృష్టకరంగా ఉంటుందని పుట్టుడు దుఃఖంలో ఉండి కూడా న్యాయం శాఖ వైపు చూడటం సర్వసాధారణమే అయినప్పటికీ యంత్రాంగం మాత్రం రాజీ పెట్టుకోవడం మంచిదంటూ హెచ్చరించటం దురదృష్టకరంగా ఉన్నట్లు తెలుస్తుందని దంపతులు మీడియా ముఖంగా తెలపడం జరిగింది.

**-పేట బజారులో అంగట్లో సరుకుల టీకా ధ్రువీకరణ పత్రాలు**

ఒక పసిపాప మరణానికి సంబంధించిన టీకా ధ్రువీకరణ పత్రాలను ప్రత్యర్థులు అయినా ఏఎన్ఎం సుజాత భర్త ఒకరు అటువంటి పత్రాలను బజారులో ప్రతి ఒక్కరికి వాటిని చూపిస్తూ మృత్యువాత పడిన శ్రావికకు ముందుగా అనేక రోగాలు ఉన్నాయంటూ ప్రచారాలు చేయటం దురదృష్టకరంగా మారిందని విచారణలో భాగంగా మా ఇంటికి కొందరు హెల్త్ విభాగానికి చెందిన డాక్టర్ రామదాసు మరియు హెల్త్ సూపర్వైజర్ దుర్గా తో పాటు ఆశా వర్కరు కూడా రావడం జరిగిందని తమ వద్ద టీకా సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ లు ఇవ్వవలసిందిగా కోరడం జరిగిందని వాటికి మేము సైతం సహకరించడం జరిగిందని కానీ ప్రత్యర్థి అయినా ఏఎన్ఎం సుజాత భర్త (ఓ పత్రిక విలేఖరి) ధ్రువీకరణ పత్రాలను అంగిట్లో సరుకుల్లా అశ్వరావుపేట బజారు నందు ప్రతి ఒక్కరికి వాటిని చూపిస్తూ మృత్యువాత పడిన తమ బిడ్డపై అసత్య ప్రచారాలు కొనసాగించడం దురదృష్టకరంగా మారిందని ప్రత్యార్థి చేతికి ధ్రువీకరణ పత్రాలను ఇవ్వడం వెనక హెల్త్ సంబంధించిన అధికార యంత్రాంగం అన్ని రకాలుగా కృషి చేస్తుందని అనుమానంగా ఉన్నట్లు మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నా కుమార్తెను మృత్యువాత గల కారుకులైన సుజాత పై ఉన్నతాధికారులు స్పందించి శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే తమకు న్యాయం జరిగే విధంగా ఉన్నత అధికారులు సహకారాలు అందించాలంటూ పసిపాప తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై స్థానిక ప్రైమర్ హెల్త్ సెంటర్ డాక్టర్ రామదాసు చరవాణి ద్వారా వివరణకు ప్రయత్నించగా స్పందన కరువైంది

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ అమీద్, ఆర్డీవోలు రామ్మూర్తి, సదానందం, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, ఎస్ఇ ఆర్డబ్ల్యూఎస్ శ్రీనివాస చారి, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, డిపిఓ దేవకీదేవి, డిస్టిక్ ఇరిగేషన్ ఆఫీసర్. విద్యుత్ శాఖ ఎస్ఇ సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 18ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్ ఆధ్వర్యంలో బహుళ జాతి మొక్కజొన్న విత్తనాలైనా హైటెక్ ,సింజంట కంపెనీలు అధిక దిగుబడి వస్తది అన్న ఆశ చూపించి రైతులను మభ్యపెట్టి గిరిజన రైతులను మోసం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాన 1,50,000 నష్టపరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని రైతులకు తగు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున వెంకటాపురం మండల తాసిల్దార్ కి, అగ్రికల్చర్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ ,మండల కార్యదర్శి సాధన పల్లి విజయ్ మండల యువమోర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, కలవచర్ల నవీన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్



కొండపాక, ఫిబ్రవరి18, (తెలంగాణ పత్రిక): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఒక వరం లాంటిదని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కొండపాక మండలం దుద్దెడకు చెందిన గాజులపాటి మధు రూ.14500, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ మదార్ బి రూ. 58 500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు నూనె కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అకస్మాత్తుగా అనారోగ్యం బారినపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి ఒక వరం లాగా పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజలు ఎవరైనా అకస్మాత్తుగా అనారోగ్యం పాడిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లయితే సీఎంఆర్ఎఫ్ లేదా ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయంకి తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి హరీష్ రావుకు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు కొమ్ము కనుక నర్సింలు, ముజ్జు, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో

# గోల్డ్ మెడల్స్ సాధించిన నరేంద్ర విద్యార్థులు

గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18) రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫూ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన స్పార్క్ కుంగ్ ఫూ అకాడమీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ఇందులో నరేంద్ర విద్యాలయం నుండి ఆరవ తరగతి విద్యార్థులు ఎస్. నందిత్, పి. తేజ లు గోల్డ్ మెడల్ సాధించగా,ఎ.ఆశీస్ విద్యార్థి బ్రోంజ్ సాదించిన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు కరాటే తో పాటు, యోగ,మెడిటేషన్ వంటి అంటే వాటిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రంగాలను



అవగాహన పెంచుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల కొమ్ముకాస్తున్న విద్యా శాఖ

## ఒకవైపు విద్యార్థులు బలి..మరోవైపు అమ్మాయిలపై వార్డెన్ ల దాష్టికం.

**- విద్యా సంవత్సరం కాకముందే అడ్మిన్స్ ఎలా చేస్తారు?- మరోసారి మేధా స్కూల్ ఘటనపై మండిపడ్డ విద్యార్థి సంఘాలు.- కళ్లుమూసుకున్న విద్యా శాఖ అధికారులు.!- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు.- ప్రవేట్ విద్యా సంస్థలకు,ప్రైవేట్ విద్యా సంస్థల తీరుపై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు.- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ హెచ్చరిక.**



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :విద్యా సంవత్సరం కాకముందే ప్రైవేట్ పాఠశాలలో అడ్మిన్స్ ఎలా చేస్తారని మండిపడుతున్నారు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్...మరో రెండు నెలల్లో విద్యా సంవత్సరం పూర్తి కానున్న సందర్భంగా నియోజకవర్గంలో చాలామంది ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న అడ్మిన్స్ పై మీడియా ద్వారా ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,,,వార్షిక పరీక్షలు ఇంకా పూర్తి కాకముందే ప్రవేట్ విద్యా సంస్థలలో అడ్మిన్స్ ఎలా అనుమతి ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే కాదా అంటూ మండిపడ్డారు..ప్రవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తా ఉన్నదని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తికాక ముందే వచ్చే విద్యా సంవత్సర ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రైవేట్ విద్యా సంస్థలకు మద్దతు కల్పిస్తున్నారా అని అటు విద్యా శాఖ పై ఇటు ప్రభుత్వం పై మండిపడ్డారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో నాడు విద్యార్థులు ఎన్నో ఆత్మహత్యలకు గురవుతున్నా గానీ నేటికి ఈ అధికారి కూడా స్పందించిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే గత సెప్టెంబర్ నెలలో పట్టణంలోని మేధా స్కూల్ ల్లో బాలికలపై హాస్టల్ లో వార్డెన్ గా పనిచేయడానికి వచ్చిన 18 ఏండ్ల యువకుడు బాలికలపై అసభ్య ప్రవర్తన ఘటన విషయంలో విద్యా శాఖ అధికారులు ఎందుకు స్పందించలేదో అర్థం కావడం లేదని అన్నారు.యాజమాన్యం ఒత్తిడి వల్ల సంబంధిత అధికారులు స్పందించలేదా? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..ఇదంతా విద్యా శాఖ అధికారులకు తెలిసిన ఎందుకు పట్టించుకోలేదో అంటున్నారు.ఇంకోవైపు ప్రభుత్వం ఆ కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సంబంధిత శాఖ అధికారులు సమాధానం చెప్పాలని అని ఆకాష్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యార్థి సంస్థలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోదా.? ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని (ఏఐఎస్ఎఫ్) అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.లేనియెడలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

## - రైతు భరోసా కి షాక్, రైతు భరోసా వెబ్సైట్ లక్షల ఎకరాలు బ్లాక్ - పెట్టుబడి సహాయం బంద్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):పెద్ద సంఖ్యలో రైతుల భూముల వివరాలు వెబ్సైట్లో కనిపించడం లేదని, రైతు భరోసా రావడం లేదని, రైతులలో ఆందోళన నెలకొందని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 8500 సర్వే నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టి దాదాపు 2 లక్షల మంది రైతులకు రైతు భరోసాను ఎగ్గొట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేల సర్వే నంబర్లు బ్లాక్ తో పాటు లక్షల ఎకరాలకు రైతు భరోసా గల్లంతు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పెట్టుబడి సహాయం బంద్ చేయడం ఏమిటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని వంటేరు ప్రతాపరెడ్డి ప్రశ్నించారు. ఈ 8500 వందల సర్వే నంబర్లలో గల రైతులపై వాస్తవంగా ఉండవలసిన భూమికన్నా ఎక్కువ భూమి సర్వేలో గుర్తించినట్టు సమాచారం, దీంతో ఒక సర్వే నెంబరులో ఉండాల్సిన భూమి కన్నా ఎక్కువ భూమి ఏ విధంగా ఉంటుందని సందేహంతో ఈ భూములను తాత్కాలికంగా బ్లాక్ లిస్టులో పెట్టి ఈ సర్వే నంబర్ల గల భూమిని రైతు భరోసాను బంద్ చేయటం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వానికి దమ్మ్ముంటే ఆర్ఎస్ఆర్ సర్వే చేపియాలని డిమాండ్ చేశారు. తమ గ్రామంలో సదరు రైతుకు రైతు భరోసా వచ్చి తనకెందుకు రైతు భరోసా రాలేదని రైతులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఆందోళన గురువుతున్నారన్నారు. పాత వాళ్లకు సగమే రైతు భరోసా ఇస్తూ కొత్త వాళ్లకు మొత్తం రైతు భరోసా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి దమ్ముంటే ఆర్ఎస్ఆర్ సర్వే చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు గద్దెను నిర్మించాలి



తుర్కపల్లి, ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను అధికారులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బిజెపి, విహెచ్పి, కొండాపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వెంటనే అక్కడికి యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, యాదగిరిగుట్ట సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, బొమ్మలరామారం ఎస్సై శ్రీశైలం యాదవ్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ తో సహా 50 మంది పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా నివారింపజేశారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గత 20 రోజుల నుండి కొండాపూర్ గ్రామంలో గ్రామస్తులు చందాలు వేసుకొని శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గద్దెను నిర్మించుకోవడం జరిగిందని , అట్టి గద్దెను సోమవారం రాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అట్టి గద్దెను మరల అధికారులు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. లేని పక్షంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, నాయకులు మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, డొంకన రాజు గౌడ్, విహెచ్పి మండల అధ్యక్షుడు ఇమ్మడి సంతోష్ కుమార్ ,ఆకుల సైదులు, కందుకూరి చిన్న చలమయ్య, సందీప్ చారి ,బానోతు నరేందర్ నాయక్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రమేష్, డొంకెన్ వంశీ, ఎలగల భాను, భానోతు రమేష్, కొండాపురం గోనె కృష్ణమూర్తి, సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మర్కుక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు అప్పల మల్లేష్, కాసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ బట్టు శ్రీనివాస్, గోనె విజయ్, కొన్నె కరుణాకర్, లింగాల సత్యం, డొంకెని ప్రభాకర్ ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డిని గెలిపించాలి

## - మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్



కోడిమ్యాల ఫిబ్రవరి 18. తెలంగాణ పత్రిక. . రామడుగు మండలం రంగసాయిపల్లి గ్రామంలో బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల ప్రచారం ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గెలుపు పై ధీమా వ్యక్తం చేసిముమ్మరంగా ప్రారంభించిన ప్రచారం పట్టభద్రులు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ములక కొమరయ్యల విజయానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల శక్తి కేంద్రం ఇంచార్జ మరియు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ పిలుపునిచ్చారు .రంగసాయి పల్లి గ్రామ బిజెపి మండల నాయకులు మునిగంటి శ్రీనివాసచారి .బూత్ అధ్యక్షులు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ సూచన మేరకు ఎమ్మెల్సీ బూత్ ఇన్చార్జి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కూటమి సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న పోలింగ్ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చిన్న మైల్ అంజిరెడ్డి ములక కొమరయ్యలకు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.వారు మాట్లాడుతూ,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇస్తానని నిరుద్యోగుల ఓట్లను దండుకొని మోసం చేసిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని.నిరుద్యోగులను, ఉద్యోగస్తులను,మోసం చేసిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా కోల్పోయిందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టబద్రుల, టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని అన్నారు,ఈ కార్యక్రమంలో రంగసాయిపల్లి గ్రామ బిజెపి భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో ఉత్తమపీ.యు మేనేజర్ గా అవార్డు అందుకున్న వర్ణ సింధు రెడ్డి

## - ప్రపంచంలోని 16దేశాల నుండి 26సంస్థల పనితీరు పరిశీలన..- నవ క్రాంతి రైతు ఉ త్పత్తిదారుల సంస్థ పనితీరుపై హర్షం..- మేనేజర్ వర్ణ సింధు రెడ్డికి ఘన సన్మానం..



చిగురుమామిడి,ఫిబ్రవరి18 (తెలంగాణ పత్రిక):ఉత్తమ ప్రత్తి యాజమాన్య పథకం(బి.సి.ఐ) అంతర్జాతీయ కాన్ఫరెన్స్ మలేషియా దేశంలో ఫిబ్రవరి 12నుండి 15వరకు జరిగిన ప్రపంచంలోని 16దేశాల నుండి 26సంస్థలకు చెందిన వివిధ ప్రతినిధుల సదస్సులో పాల్గొన్నట్లు నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ మేనేజర్ వర్ణ సింధూ రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం ప్రపంచ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేనేజర్ ను ఎంపిక చేయడంలో భాగంగా ఈ సంవత్సరం 16దేశాలలోన 26సంస్థల పనితీరును పరిశీలించి అత్యంత ప్రతిభ కనబరిచిన మన దేశానికి చెందిన నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పనిచేస్తున్న హుజురాబాద్ కు చెందిన వర్ణ సింధూ రెడ్డి అను తనను ఉత్తమ పి.యు మేనేజర్ గా ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టుగా నవక్రాంతి రైతు ఉత్పత్తి ధారుల సంస్థ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డులను నవ క్రాంతి రైతు ఉ త్పత్తిదారుల సంస్థ తరపున ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్ మలేషియా దేశంలో స్వీకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఉ త్తమ ప్రతిభ కనబరిచిన వర్ణ సింధూ రెడ్డిని, ఉత్తమ ప్రాజెక్టు గా నిలబెట్టిన బొట్ల సతీష్ కుమార్ ని,సిబ్బందిని వివిధ దేశాల ప్రతినిధులు నవ క్రాంతి రైతు ఉత్పత్తి ధారుల సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది,సభ్యులు,రైతులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ లో వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.డబ్ల్యూ. ఎఫ్- ఇండియా అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరి వంశీకృష్ణ,ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్,పి-యు మేనేజర్ మహేందర్, భారతదేశం,వివిధ దేశాలకు చెందిన 80మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు వివరించారు.

# ఇద్దరు డాక్టర్లు ఉన్న రోగులకు నర్సే దిక్కు..

## - సమయపాలన పాటించని వైద్యుడు.. అదే దారిలో వైద్య సిబ్బంది..- మీటింగుల పేరుతో వైద్యుల ఇష్టారాజ్యం





నర్సంపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): కంచె చేను మేస్తే కాసే వారెవరు అన్నసందంగా మారిన దుగ్గొండి ఆరోగ్య కేంద్రం పరిస్థితి.దుగ్గోండి మండల ప్రజలకు వైద్యసేవలు అందెందుకు గాను ఇద్దరి వైదులను కేటాయించారు.పేద ప్రజలకు రోగాలు వస్తే ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు ఉన్న చివరికి ఒక్క నర్సే దిక్కుగా మారిన పరిస్థితి నెలకొన్నది.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న దుగ్గొండి మండల కేంద్రంలోని అందుకు భిన్నంగా వైద్యులు అందుబాటులో ఉండడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని గత ప్రభుత్వంలో పల్లె దవాఖానలు ఏర్పాటు చేస్తే నేటి ప్రభుత్వం కార్పొరేట్ కు దీటుగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని కంకణం కట్టుకుంది కానీ వైద్యులు మాత్రం అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బహుబాటంగానే చెప్పుకుంటున్నారు కంచె చేను మేస్తే కాసే వారెవరు అన్నట్లుగా దుగ్గొండి మండల వైద్యాధికారి అదే దారిలో వైద్య సిబ్బంది పనితీరు అలా ఉంది.విధులు నిర్వహించాల్సిన డాక్టర్ రాగానే హాజరు



పట్టికలో హాజర్ వేసుకుని ఆ తర్వాత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు . ఒకపక్క డ్యూటీకి డుమ్మ కొట్టిన వైద్యులకు మెమోలు సైతం సంబంధిత ఉన్నతాధికారి జారిచేసిన వీరికి మాత్రం భయం లేదు అని చర్చించుకుంటు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా డ్యూటీ కి డుమ్మా కొట్టి సమయపాలన పాటించకుండా డ్యూటీలో ఉన్నప్పుడు సక్రమంగా విధులు నిర్వహించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడమే

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఉద్దేశం

## - రక్షణ, ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం-గజ్వేల్ ఏసీపీ పురోషోత్తం రెడ్డి





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక): ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడమే కాంటాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యమని ఏసీపి పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపోచమ్మ ఆలయ పరిధిలో కమ్యూనిటీకాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, మర్కుక్ ఎస్ఐ దామోదర్, గజ్వేల్ రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# -ఘనంగా నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పండుగ





పాలకుర్తి/రాయపర్తి(తెలంగాణ పత్రిక):వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలోని గుట్టమీద భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించబడింది. ఈ పండుగలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా, భక్తులతో కలిసి ఝాన్సీ రెడ్డి గంప నెత్తినెత్తుకొని అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తి మయమైన ఈ వేడుకల్లో వారు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి అనుగ్రహం అందరికీ కలగాలని కోరారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మనోభావాలను మరింత బలపరిచేలా ఉంటాయన్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను పటిష్టంగా కొనసాగిం చాల్సిన బాధ్యత మనందరిదన్నారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి, ఆలయ అభివృద్ధి గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు,యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక మహిళలు, భక్తులు గంపలతో అమ్మవారికి తమ భక్తి అర్పించారు.

# మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖావారి అవగాహన సదస్సు

చిగురుమామిడి,ఫిబ్రవరి18 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత,శైలజ మాట్లాడుతూ విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో, విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోతున్నారో వాస్తవిక సంఘటనల ఆధారంగా వివరించారు.మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్,తెలుగు ఉపాధ్యాయ బృందం సరిత ఝాన్సీ పావని, రమ్య పాల్గొన్నారు.



## గాయపడిన రమేష్ కన్నుమూత.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 18: మండలంలోని లైన్ తండా వద్ద అనుమానాస్పద స్థితిలో ఈనెల 11 న,తీవ్రంగా గాయపడిన గుగులోతు రమేష్ (36)కన్నుమూ శాడు.ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం..మీట్యా తండకు చెందిన గుగులోతు రమేష్, అదే తండాకు చెందిన గుగులోత్ శంకర్ లకు పాత గొడవలున్నాయి.పని కోసం ఒంగోలు వెళ్దామని శంకర్ రమేష్ ను ఈనెల 10 న,రాత్రి ఇంటి నుంచి బయటకు తీసుకువెళ్లాడు.మరుసటి రోజు లైన్ తండా వద్ద రక్త గాయాలతో పడి ఉండగా చికిత్స కోసం ఎంజీఎం కు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదు గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ ఈనెల 17( సోమవారం) రాత్రి కన్నుమూశాడు.శంకర్ కొట్టడం వలననో లేనిపక్షంలో కిందపడటంతోనో మరేదైనా కారణంతో గాయాలపాలై మృతి చెందవచ్చని రమేష్ బావమరిది బానోతు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ కరెన్సీ పట్టివేత



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెద్దమొత్తంలో విదేశీ కరెన్సీ పట్టుబడింది. మంగళవారం నాడు ఉదయం హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి వెళ్తున్న ఓ ప్రయాణికుడి కదలికలపై సీఐఎస్ఎఫ్ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 22 లక్షల విలువైన విదేశీ కరెన్సీ లభించింది. కరెన్సీని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ప్రయాణికుడిని అమీర్ అహ్మద్‌గా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

## బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 : ఎమ్మెల్సీ ఎన్నికల్లోబీజేపీ అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. మంగళవారం అర్బన్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందూరు కాషాయానికి అడ్డా అని.. ఉద్యోగులు, మేధావులు బీజేపీ వైపు ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## గోగుల జయశ్రీ చిత్రపటానికి నివాళులర్పించిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

నర్సంపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి జయశ్రీ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన , మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారి వెంట బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అజ్మీర సీతారాం నాయక్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గుగులోత్ స్వరూప,గందె సుధాకర్,పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్ , బైరి కృష్ణ , సిద్ధం నగేష్, తదితరులు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణను గెలిపిద్దాం
## నియోజకవర్గ దళిత, బహుజన సంఘాల నాయకులు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణగౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు దళిత, బహుజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు మంగళవారం హుస్నాబాద్ లోని ఒక ప్రైవేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రసన్న హరికృష్ణగౌడ్ విజయం కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపార విద్యావేత్తగా, జ్ఞానిగా పేరుపొందిన ప్రసన్న హరికృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు కోయడ కొమురయ్య, దళిత సంఘాల నాయకులు



లింగాల సాయన్న, కండ సుధాకర్, అరసం రాష్ట్ర సభ్యులు వడ్డేపల్లి మల్లేశం, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, మారపల్లి సుధాకర్, తాళ్లపల్లి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, మొలుగూరి సునీత మాదిగ, డాక్టర్ పోలు సుధాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో గోల్డ్ స్కీం, చిట్టీల పేరుతో భారీ మోసం- నిందితుడి అరెస్టు

**- సుమారు కోటి రూపాయల టోకరి- పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు- నిందితుడి వద్ద గోల్డ్ స్కీం బుక్స్, సెల్‌ఫోన్ స్వాధీనం- నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు-మోసానికి పాల్పడ్డ నిందితుడు**

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :షాద్ నగర్‌లో గోల్డ్ స్కీం, చిట్టీల పేరుతో భారీ మోసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల అంకిత్ జువెలరీ యజమాని అవుసుల నరేష్ అనే వ్యక్తి లక్ష్మీనరసింహ గోల్డ్ షాప్ పేరిట ఈ మోసాన్ని నిర్వహించేవాడు.అవుసుల నరేష్, స్థానికంగా ఉన్న బంగారం షాప్‌లను చూపిస్తూ "గోల్డ్ స్కీం" "చిట్టీలు" పేరిట ప్రజలను నమ్మబలికాడు.నెలకు రూ,1000 చొప్పున 20 నెలలు,చెల్లించాల్సిందిగా చెప్పి బంగారం వస్తువులను అందజేస్తానని హామీ ఇచ్చాడు.అలాగే, 8 తులాల బంగారం కోసం ముందుగానే డబ్బులు,తీసుకునేవాడు.మోసపోయిన బాధితులు, డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా నిందితుడు రూ. 1 కోటి వరకు దండుకొని,పరార య్యాడు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుతేదీ: 02-09-2024- మోసపోయిన బాధితుడు కావలి ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు.తేదీ17 ఏప్రిల్ 2025 టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా పోలీసులు నిందితుడిని ట్రాప్ చేసి అరెస్టు చేశారూ.ఈ కేసును చేదించడంలో శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసిపి రామ్ కుమార్, షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగింది.విచారణ అధికారి: వెంకటేశ్వర్లు (డిఐ క్రైమ్),డిఎస్ఐ: శివారెడ్డి, మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీపోలీసుల బృందం మోసపూరిత వ్యవహారాన్ని ఛేదించి



నిందితుడి వద్ద గోల్డ్ స్కీం బుక్స్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసును విజయవంతంగా పరిష్కరించిన పోలీసు అధికారులకు అభినందనలు రివార్డులు అందజేశారు. గోల్డ్ స్కీం, చిట్టీల వంటి ప్రలోభాలకు లోనవకుండా జాగ్రత్త,వహించాలి, ఏదైనా,అనుమానాస్పదమైన లావాదేవీల గురించి పోలీసులకు సమాచారం అందించాలి.నియమితంగా ఆర్థిక లావాదేవీలను, పరిశీలించుకోవా లిఇలాంటి మోసాలకు పాల్పడ భద్ర వ్యాపారుల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

## ప్రభుత్వ దవాఖానలో వంద పడకల భవనం నిర్మించాలి

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అవసరమైన వైద్య సిబ్బందిని, పరికరాలను ఏర్పాటు చేయాలి**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18:బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇంచార్జ్ తడికల శివకుమార్ ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని సిహెచ్ సి సెంటర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అనస్థీషియా వైద్యులు లేరని తెలిపారు. వైద్యం సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు. అంతే కాకుండా హాస్పటల్లో ఉన్న బెడ్లని రిపేర్ చేయాలని బెడ్ షీట్లు పిల్లో లు కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు స్వీపర్సు, ఎంఎన్ఓ, సెక్యూరిటీ గార్డు అదనపు ల్యాబ్ టెక్నీషియన్స్ కూడా ఇక్కడ అవసరం ఉందని పేర్కొన్నారు. తక్షణమే సీహెచ్ సి ఆసుపత్రికి కావలసినటువంటి సిబ్బందిని పరికరాలని ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, పార్టీ సీనియర్ నాయకులు సువ్వ వెంకటేష్, ఎన్నమల్ల నారాయణ మూర్తి, తాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ -**

చెన్నూర్/ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): రైతులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ కోరారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై రైతులందరికీ అవగాహన ఉండాలని, పథకాల విధి విధానాలు తెలుసు కోవాలని సూచించారు. తద్వారా పథకాల వినియోగం జరిగి రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు.అదే విదంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వంటి పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఉద్యానవన అధికారి కల్యాణి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు,సబ్సిడీ వివరాలు,సూక్ష్మ సేద్య పరికారాలపై సబ్సిడీ,పందిరి కూరగాయల సాగు,ఆయిల్ పామ్ లో అంతర పంటగా కొకోవా సాగు,తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన,ఎస్ బీ ఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అధికారి రాజేష్ రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పశు సంవర్ధక శాఖ,ఉద్యానవన శాఖ,మత్స్య శాఖ, పట్టు పురుగుల పెంపకం,తేనెటీగల పెంపకం వంటి అంశాలపై రైతులకు కావలసిన సమాచారం కోసం సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖ తోడ్పడుతుందని తెలిపారు.సమావేశంలో పంచాయతి కార్యదర్శి సవ్య, రైతులు కమల మనోహర్, ఫిరోజ్, రాయమల్లు, ఆసంపెల్లి రాజయ్య, ఖలీమ్, గౌస్, ముజఫర్, మహేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ రజిత



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,18):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ రజిత, మంగళవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం, రక్తపోటు, మధుమేహం, టీబీ, లెప్రసి నివారణ వంటి కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, మాతా శిశు మరణాలు తగ్గించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో వైద్య అధికారిని ప్రియాంక, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను విడుదల చేయిస్తా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 :నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందించిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల ప్రతినిధులు. గత మూడు సంవత్సరాల పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు, బోధన రుసుములు విడుదల చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే 25 శాతం పెండింగ్ బిల్లులను వచ్చే వారంలో విడుదల చేపించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## బియ్యం వితరణ



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18:మండలంలోనిరాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అందే కొజ్జా మల్లయ్య కుటుంబానికి అంబేద్కర్ సహాయమిత్ర ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం కుటుంబానికి ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ బొల్లి నవీన్ అనిల్ దేవరాజ్ విక్రమ్ మధు తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో వివో ల సమీక్ష సమావేశం నిర్వహించారు: డిఆర్ డి ఓ శ్రీనివాసరావు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి18 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం వివోల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి డిఆర్డిఓ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్యాంకు లింకేజీ టార్గెట్ పెంచాలని, ఎన్పీఏ0.5% కు తగ్గించాలని, శ్రీనిధి టార్గెట్ అచీవ్మెంట్ 130 శాతం చేయాలని, ఎన్ పి ఏ ఐదు శాతానికి తగ్గించాలని సూచించారు. నా మొక్క నా బాధ్యత కార్యక్రమంలో మహిళలు మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం గంగారం, ఏపీఎం శంకరయ్య, సిసి లు సత్యం, యాదగిరి, కిషన్, రజిత, శ్రీనిధి ఏఎం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## కోర్టు ఆదేశాలతో విధుల్లో చేరిన 2008 డిఎస్సీ టీచర్లు

యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 కోర్టు ఆదేశాలతో 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్ధతిలో మంగళవారం ఇద్దరు రాజపేట మండలంలో విధుల్లో చేరారు.మొదటగా ఎమ్మార్సీలో ఎంఈఓ చందా రమేష్ ద్వారా నియామక పత్రం తీసుకున్నారు. రేణిగుంట ప్రాథమిక పాఠశాలకు సరిత, రఘునాథపురం ప్రాథమిక పాఠశాలకు ఎం. రామచంద్రం లు 31, 500 ఫిక్స్ రూపాయల వేతనంతో విధుల్లో చేరారు. మరో నలుగురు ఉపాధ్యాయులు రాజపేట మండలానికి నియమితులయ్యారు. వారు త్వరలో విధుల్లో చేరుతారని ఎంఈఓ చెప్పారు.

## ఈనెల 19 నుంచి 28 వరకు

# స్వర్ణగిరి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు....

### - నేడు ఒక ప్రకటనలో వెల్లడించిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు..- హాజరైన ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18 :యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఈనెల 19 నుండి 28 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో నవాహ్నిక పంచకుండాత్మక ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 19 తేదీ నుండి 28వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొదటిసారిగా అద్భుతమైన విశేషం. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో అంకురార్పణ రోజున ఉదయం 6 గంటల నుండి 7 గంటల మధ్యలో మూలవిరాట్ పాదపద్మాలను స్పర్శించనున్న సూర్య కిరణాలు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని శ్రీవారి భక్తులందరూ దర్శించుకోని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. మొదటి సంవత్సరం బ్రహ్మోత్సవాలను స్వర్ణగిరి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 9 రోజుల పాటు విశేష సేవలు , హోమాలు అలాగే స్వామివారికి ప్రత్యేకంగా తయారు చేయించిన 12 రకాల వాహనాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహన సేవలో స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఆలయ మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

స్వామి వారి బ్రహ్మోత్సవాల విశేష కార్యక్రమాలు..

19-02-2025 బుధవారం రోజు ఉదయం 3 గంటలకు విశ్వక్సేన ఆరాధన , పుణ్యాహవాచనం ఉత్సవారంభస్న పనం విశేషాలంకరణ. సాయంత్రం 6 గంటలకు భగవదనుజ్ఞ శుభ పరిషత్ ప్రార్థన విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం , రక్షాబంధనం , మృత్సంగ్రహణం , అంకురార్పణ హవనం , వైనతేయపటాదివాసం , 20-02-2025 గురువారం ఉదయం 8 గంటలకు వైనతేయహవానం , ధ్వజారోహణం , అగ్ని ప్రతిష్ట , మూర్తి కుంభారాధన , వైనతేయాఇష్టవాహనం , పల్లెకి సేవ, సంతానం లేని వారికి గరుడ ప్రసాదం ఇవ్వబడును. ఉదయం 11 గంటలకు చిన్న శేష వాహన సేవ , సాయంత్రం 7 గంటలకు బేరితాడనం , దేవతహ్వానం పెద్ద శేష వాహన సేవ , 21-02-2025 శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు సూర్య ప్రభ వాహన సేవ లక్ష్మీనారాయణ ఇష్ట హవానం (అన్యోన్య దాంపత్యం కొరకు) సాయంత్రం 7 గంటలకు చంద్రప్రభ వాహన సేవ , 22-02-2025 శనివారం ఉదయం 11 గంటలకు కల్పవృక్ష వాహన సేవ నర్సింహా ఇష్ట హవానం ( సకల శుభప్రద నివారణ , ఆరోగ్యం కొరకు ) సాయంత్రం 7 గంటలకు పల్లకి సేవ , 23-02-2025 ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి గజవాహన సేవ అమ్మవారికి హంస వాహన సేవ , (లోక కళ్యాణం కొరకు) పరమేష్టహవానం నిశా చూర్ణోత్సవం సాయంత్రం 7 గంటలకు సింహ వాహన సేవ ఎదుర్కోల ఉత్సవం,24-02-2025 సోమవారం ఉదయం 9 గంటలకు పల్లకి సేవ సుదర్శన ఇష్టహవానం , నరదృష్టి , శత్రు బాదనివారణార్థం సాయంత్రం 6 గంటలకు స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం , గరుడ వాహన సేవ , 25-02-2025 మంగళవారం ఉదయం 9 గంటలకు పల్లకి సేవ సకల కార్యసిద్ధి కొరకు విశ్వక్సేన ఇష్టహవానం , సాయంత్రం 7 గంటలకు హనుమంత వాహన సేవ , 26-02-2025 ఉదయం 9 గంటలకు పల్లకి సేవ విద్యా ప్రాప్తి కొరకు హయగ్రీవ ఇష్టహవానం,సాయంత్రం 7 గంటలకు అశ్వవాహన సేవ , 27-02-2025 గురువారం రోజు ఉదయం 9 గంటలకు పల్లకి సేవ ధన్వంతరి ఇష్ట హవానం సంపూర్ణ ఆరోగ్యం రోగ బాధ నివారణార్థం సాయంత్రం 7 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య రథోత్సవం. 28-02-2025 శుక్రవారం రోజు ఉదయం 8 గంటలకు పల్లకి సేవ అష్టోత్తరశతకలశాభిషేకం చక్రస్థానం సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవ పుష్పయాగం,ద్వాదశరాధన , దేవతోద్వాసన , ద్వారా బలిహరణ,మహా పూర్ణాహుతి,ధ్వజారోహణం , సప్తవరణ,మహా కుంభ ప్రోక్షణ , శాత్తుమొఖై , వేద విన్నపములు, ఋత్వీక్వరణ, వేద ఆశీర్వచనం ,తీర్థ ప్రసాద గోష్టి. ఇలా 9 రోజులపాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతున్నాయని , స్వామివాయి బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తులకు మెరుగైన వసతులు అందేలా ప్రణాళికలుసిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు ప్రతి భక్తునికి అందేలా చూస్తామన్నారు.ప్రతిరోజు స్వామివాని దర్శించుకునే భక్తులందరికీ స్వామి వారి మహాప్రసాదాన్ని ఉదయం 8 నుండి నిరంతరాయంగా అందజేస్తామని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చే వారి కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలతో పాటు పార్కింగ్ ,శానిటేషన్ వ్యవస్థ కూడా అందుబాటులో ఉండనున్నట్లు వారు తెలిపారు. ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని,మంచినీటి సౌకర్యాలను అందుబాటులో ఉంచనున్నట్లు , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ వారి సూచన మేరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే భక్తులలో పిల్లలు వృద్దులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనల మేరకు ఆలయ ఆవరణలో అంబులెన్స్ తోపాటు ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో జరిగే విశేష కార్యక్రమాలను భక్తులందరూ దర్శించుకొని తరించేలా తగిన ఏర్పాట్లు




చేస్తున్నామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్త రెడ్డికి

# మీ మొదటి ఓటు వేసి గెలిపించాలి


### మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

నర్సంపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ.. పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూ దున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, %+ూ% 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి గారు ముఖ్యులని అన్నారు.ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం



జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, గుగులోత్ స్వరూప, బైరి మురళీకృష్ణ మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జింక ప్రాణాలు కాపాడిన పూడూరు గ్రామస్తులు






కొడిమ్యాల ఫిబ్రవరి 18. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో మంగళవారం అటవీ ప్రాంతం నుంచి తప్పించుకొని చుక్కల జింక గాయాలతో పూడూరు వాగులో నీరు తాగుతుండగా కుక్కలు వెంబ డించగా భయంతో కుక్కల భారీ నుండి తప్పించుకుని పరిగెత్తి పూడూరు గ్రామంలో రోడ్డు పక్కన ఇంట్లోకి చొరబడిపోయింది. ఈ విషయాన్ని గమనించిన ఇంటి యజమాని స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు ఆటవిశాఖ అధికారులకు జింకను అప్పగించారు. జింక గాయాలతో ఉన్నది గమనించిన అధికారులు చికిత్స నిమిత్తం కొడిమ్యాల మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు తీసుకువెళ్లారు ఉదయం డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కాంపౌండర్ వచ్చి గాయాలతో ఉన్న జింకకు ఇంజక్షన్ ఇచ్చి ట్రీట్మెంట్ చేశారు అనంతరం కొడిమ్యాల ఫారెస్ట్ అధికారి మౌనిక కరీంనగర్ జింకల పార్క్ కి తరలించి జింకల పార్క్ బీట్ ఆఫీసర్ సురేష్ కు అప్పగించారు అని కొడిమ్యాల ఆటవిశాఖ అధికారులు తెలిపారు. చుక్కల జింకను కాపాడిన పూడూరు గ్రామస్తులను ఆటవిశాఖ అధికారులు అభినందించారు.ఫారెస్ట్ అధికారి గులాం మోహినుద్దీన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక సిబ్బంది మహేందర్ దేవేందర్ బబులు తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 20 రూపాయలకు డైట్ చార్జీలు పెంచాలి

## ప్రభుత్వ హైస్కూల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక):స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలు కేవలం రోజుకి 8 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు అన్నారు.ఈ ఎనిమిది రూపాయలతో విద్యార్థులకు ఏమాత్రం నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. కావున ప్రభుత్వం శారీరకంగా ఎదిగేటువంటి దశలో ఉన్నటువంటి విద్యార్థులకు సరైన పౌష్టికమైన విలువలు కలిగినటువంటి ఆహారం అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైనటువంటి తాగునీరు అందే విధంగా విద్యార్థులు చూడాలన్నారు. ప్రభుత్వమే పాఠశాలకు విద్యార్థులకు సరిపడినటువంటి మైదాన ప్రాంతం కూడా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. అలాగే



పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్టడీ అవర్స్ సందర్భంగా స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, అఖిల్, సాయి జిల్లా కమిటీ సభ్యులు వంక అఖిల్, పి.పవన్, ఉదయ్ పాల్గొన్నారు

## ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం

### - ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం- ఏసీపీ మధు







చిన్నకోడూరు, ఫిబ్రవరి 18,(తెలంగాణ పత్రిక):ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు నేరుగా తెలుసుకోవడమే కాంటాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ లో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నామని అన్నారు. ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా ఉంటుందని ఆయన తెలిపారు. పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్-(32), ఆటో ఒకటి, సీజ్ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని సూచించారు. రెండు బెల్ట్ షాపులపై రైడ్ చేసి 16 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. గ్రామంలోఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కాలు అమ్ముతున్నా, కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, భూంపల్లి ఎస్ఐ హరీష్, మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్, రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు అల్పాహారం

తెలంగాణ పత్రిక ఖమ్మం/వైరా ఫిబ్రవరి 18మండల పరిధిలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు మంగళ వారం పాఠశాల పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్, కాకాని శ్రీవాణి లు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.వారికి రాష్ట్ర ప్రభుత్వం అల్పాహారం అందించటం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అయితే తాము కూడా ఇదే పాఠశాలలో అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు,ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అందించిన స్ఫూర్తితో తాము విద్యనభ్యసించామని, చదువుకునే విద్యార్థులు ఉంటే తమకెంతో ఇష్టమని విద్యార్థులకు ప్రభుత్వం అందించే అల్పాహారంతో పాటు,తాము ఒకరోజు అందించాలని



నిర్ణయం తీసుకున్నామని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌తో రాజా వరప్రసాద్ మర్యాదపూర్వక భేటీ

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ ఉద్యమ కాలంలో "జై తెలంగాణ...! జై జై తెలంగాణ..!" అంటూ నినదించిన తెలంగాణ ఉద్యమ పులిబిడ్డ, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర తెలంగాణ సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా రాజా వరప్రసాద్ రెండు చేతులు జోడించి కేసీఆర్‌కు నమస్కారం పెట్టగా, కేసీఆర్ ఎంతో ఆప్యాయంగా "రావయ్యా రాజయ్యా!" అంటూ పలకరించి భుజంపై చేయి వేశారు.రాజా వరప్రసాద్ మాట్లాడుతూ "తెలంగాణ కోసం పోరాడిన కేసీఆర్ నమ్మిన సిద్ధాంతాలను, ఉద్యమ స్ఫూర్తిని మరువలేము. ఆయన నాయకత్వంలోనే తెలంగాణ సాధ్యం అయింది."కేసీఆర్ వంటి వాగ్దాటి కలిగిన నాయకుడి స్ఫూర్తితోనే నేను రాజకీయాల్లో వాగ్దాటిని



అలవాటు చేసుకున్నాను." తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఉద్యమించిన కేసీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాను."

# కలెక్టర్‌ను అభినందించిన చీఫ్ సెక్రటరీ

వరంగల్ జిల్లా ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లాలోని 75 ప్రభుత్వ సంక్షేమ శాఖల గురుకులు, వసతి గృహాల్లో వినూత్నంగా విద్యార్థుల డార్మెటరీల్లో ఫిర్యాదుల పెట్టె అమార్చే పద్ధతిని తీసుకొచ్చి, చలికాలంలో వేడి నీరు అందించడం, తరుచూ గురుకులాలను, పాఠశాలలను సందర్శిస్తూ.. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని. దీని ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, మౌలిక వసతులు కల్పించ బడుతున్నాయని, గురుకులాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులుహౌనిర్వర్తిస్తున్నారని కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించగా చీఫ్ సెక్రెటరీ కలెక్టర్ ను అభినందించారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా





చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోని అన్ని ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వ్యవసాయ రబీ సీజన్ లో 2 లక్షల 28 వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, రైతు భరోసా క్రింద లక్ష 63 వేల మందికి గాను 91 వేల రైతులకు వాటి ఖాతాల్లో డబ్బుకు జమ చేయడం జరిగిందని, సి ఎస్ సూచనల మేరకు ఈ ఈ స్థాయి లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ, పోలీసు విభాగాలను సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రమం గా ఫీడర్ చేసే వారిని అడ్డుకుంటూ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తరచుగా తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత, విద్య బోధన మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ చైతన్య సదస్సు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, గొల్లపూడి భానుమతి

కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):మాట్లాడుతు, రైతులు విత్తనాలు మరియు పురుగు మందులు పురుగులు కొనుగోలు సమయంలో కచ్చితంగా లైసెన్స్ షాపులోనే తీసుకోవాలని, అలాగే విత్తనాలు కొన్న, పురుగు మందులు కొన్న కచ్చితంగా రసీదు తీసుకోవాలని వారు సూచించారు.ఆళ్ళపల్లి మండలం పెద వెంకటాపురం రైతుల అభ్యర్థన మేరకు, త్రీఫేస్ మోటార్ కరెంట్ లైన్, మరియు రోడ్డు, సంబంధిత విషయాలుఅధికారుల ద్వారా, తక్షణమే న్యాయం జరిగేటట్లుగా చూస్తాము అని, అలాగే యువత మత్తు పదార్థాల కు బానిసలకు కాకుండా, సన్మార్గం వైపు నడవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మరియు మోటార్ వెహికల్ లైసెన్సు ఉండాలి అని, అలాగే ఇన్సూరెన్స్ కూడా ఉండాలని, ఒకవేళ వారికి లేనట్లయితే, 50 నుంచి 100 మంది ఉన్నట్లయితే వారికి ఇన్సూరెన్స్ కంపెనీ పిలిచి ఇన్సూరెన్స్ కలిపిస్తామని, అలాగే ఆర్టిఏ వారిని పిలిచి లైసెన్స్ కూడా ఇప్పించడంజరుగుతుందని పేర్కొనడం జరిగింది. మారుమూల గ్రామాలలో జరిగే బాల్య వివాహాలు పద్ధతిని ప్రోత్సహించకూడదని, అలా ఎవరైనా జరిపితే, వివాహము చేసిన వారిపైన, ఆవివాహానికి హాజరైన వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే బాల బాలికలను ఎవరైనా బాల కార్మికులగా పనిలోచేర్చుకుంటే, వారి పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఉన్న వసతి గృహాలను తనిఖీ నిర్వహించారు.



విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని హాస్టల్ వార్డెన్లను సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, పి ఎల్ వి గుండె బోయిన రామకృష్ణ, వ్యవసాయ అధికారి, ఏవో, కే అనిల్ కుమార్, ఏ.ఈ.ఓ. రావూరి విజయ వంశీ,ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,మండలంలోని ఆళ్లపల్లి, ఇప్పన పల్లి, పెద్ద వెంకటాపురం, రామానుజగూడం, మైలారం, పాతూరు, ఈ గ్రామ రైతులు మరియు గ్రామ పెద్దలు యువకులు, గోగ్గెల లక్ష్మయ్య, జార రాజేందర్,ఈసం వెంకయ్య, కుంట వెంకటరాములు, గౌరబోయిన సుబ్బారావు, నాగపాణి, కండె రామ్మూర్తి, గాద రాజు, చెన్నయ్య, సందీప్, మహేష్, రవి,నవీన్, చందు,ప్రదీప్, శ్రీను, శేఖర్, తదితర గ్రామ పెద్దలు రైతులు, మరియు యువకులు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక)అధికారిక సేవాలాల్ జయంతి వేడుక జయప్రదం చేయండి రేపు జరిగే సేవాలాల్ జయంతి,...... కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి వేడుక.... హరిత కన్వెన్షన్ హాల్,.. ఇల్లందు క్రాస్ రోడ్డు, ఉదయం 10: 00లకు జయప్రదం చేయండి..... రేపు అనగా 19-02-2025 సోమవారం నాడు ఉదయం.10.00 గంటలకు లక్ష్మీదేవిపల్లి మండలం హరిత హెూటల్ ప్రాంగణంలో జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు బంజార జాతి బిడ్డలుమాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు గిరిజన సంఘ గిరిజన నాయకులు ప్రజా సంఘాల ఉద్యమకారులు ఉద్యోగులు విద్యార్థులు మేధావులు సంత్ శ్రీ సాధువులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం ఆ మహనియుడి 286వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు, మరియు జిల్లా ఉన్నతాధికారులు గిరిజన సంఘాల నాయకులు హాజరవుతున్నారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భూక్య శ్రీనివాస్. భూక్యా రాంబాబు. రమేష్ రాథోడ్. భానోత్ మోహన్. రమేష్ నాయక్ జర్పుల ఉపేందర్. బానోత్ సక్రు. శివ. గుగులోత్ బద్రు గుగులోత్ బద్రు. మాలోత్ రామనాథం. ఉపేందర్. బట్టు ఉషన్. అంగోత్ నగేష్. దుర్గాప్రసాద్. బానోత్ పరశురాం. బానోత్ భరత్. భూక్యా వంశీకృష్ణ. భుక్య లక్ పతి. తదితరులు పాల్గొన్నారు

# గుడిమెట్లను కూల్చిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18 మండలంలోని దుమాల గ్రామ సమీపంలో గల మడలేశ్వర స్వామి ఆలయ మెట్లను కూల్చివేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మంగళవారం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమాల సమీపంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ తీర్మానం చేసి రజకులకు 14 గుంటలను భూమిని ఇవ్వడం జరిగిందన్నారు దానిలో ఆలయం నిర్మాణం చేసుకొని తమ కులవృత్తిని కొనసాగిస్తుండగా ఈ మధ్యకాలంలో ముగ్గురు వ్యక్తులు ఆ 14 గుంటలలో మా స్థలం ఉన్నదని ఐదు రోజుల క్రితం చెట్లను నరికివేసి స్తంభాలను కూల్చి వేయడం జరిగిందన్నారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇరువర్గాలు సంయమనం పాటించాలని పోలీసులు నిర్దేశించారు అయినప్పటికీ కొంతమంది వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున గుడిమెట్లను కూల్చి వేయడం జరిగిందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు ఆలయ మెట్లను పరిశీలించారు జిల్లా రజక సంఘం అధ్యక్షులు దుబ్బాక రమేష్ మండల మండల రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు నాయకులు కొన్ని కొన్నే పోచయ్య బాలమల్లు రవి సతీష్ రజక సంఘం సభ్యులు ఉన్నారు

# వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి..!

## - జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారులు సమన్వయంతో కార్యచరణ రూపొందించాలి-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశం

– ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం వివిధ శాఖల అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు సూచించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు



భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమి ప్రక్రియను వేగవంతం చేయాలి

## - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం పాపన్న పేట మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో రమాదేవి, ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమిని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలోని తమ్మాయిపల్లిలో, పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి, ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్, సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక ) సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసుబుక్కులను ఇవ్వాలని,సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని,సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సిఎంపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మంగళవారం నాడు కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజియన్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రీజినల్ కమిషనర్ శ్రీమతి ఎం కనకమ్మ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ కిష్టాఫర్ లు ఈ ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎం పిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎం పీఎఫ్ సంస్థ వారు మరియు సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాల నుండి సీఎం పిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లేదని ప్రశ్నించారు. అప్డేట్ చేసి వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ లో పర్మినెంట్ కార్మికుల మాదిరిగా లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు. దిగిపోయిన కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ జాప్యం కాకుండా వచ్చేటట్లుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్,సురేష్, సంజీవరావు, రమణ, వినోద్, ఏసు, వెంకటలక్ష్మి, వాసవి, శ్రీను, నిర్మల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కు అందజేత



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా పరిధిలోని నిజాంపేట మండలంలో గల వెంకటాపూర్ (కె)గ్రామంలో గ్రామానికి చెందిన మంగలి మణెమ్మ,కు 14వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కుక్కుదుఅనిల్, కాస నర్సింలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి సేవలో ముస్లిం భక్తుడు.. బిక్కం సాహెబ్ రూ.5116 విరాళం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 18: రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధరణ సేవా కార్యక్రమాలలో ముస్లిం వ్యక్తి పాలుపంచుకుంటున్నాడు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ బిక్కం సాహెబ్ గ్రామంలోని హిందువులతో కలిసి విరాళాలు ఇస్తున్న దాతల నుంచి స్వీకరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.తాను స్వయంగా రూ. 5116 విరాళం ఇచ్చాడు. ఆయనతోపాటు మహమ్మద్ సుభాన్,మహమ్మద్ మైబెల్లి సైతం రూ. 5116 చొప్పున విరాళాలు అందజేశారు.ఈ సందర్భంగా బిక్కం సాహెబ్ మాట్లాడుతూ.. తాను భారతీయ ముస్లింనని మతాల పట్ల భేదభావం లేదన్నారు. గ్రామానికి ఉత్తరీశాన్య దిక్కున గుట్ట ఉండడం అరిష్టమని, దీని నుంచి కాపాడడానికి స్వామివారు స్వయంగా వెలిశాడని అందుకే గ్రామ హిందూ సోదరులతో కలిసి సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-18 నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్. సింధు శర్మ , ఐపీఎస్ ., ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్ బిలోలి గ్రామ శివారులో పేకాట స్థావరంపై రైడ్ చేసి ఆరుగురు పేకాటరాయుళ్ళని, మరియు ఐదు ద్విచక్ర వాహనాలను, నాలుగు సెల్ ఫోన్లు మరియు రూపాయలు 31,100/- స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం రెంజల్ పి.ఎస్ ఎస్సై కు అప్పజెప్పనైనది.

## ఇట్టి వ్యక్తి కనబడితే పోలీస్ ఖానాపురంకు సమాచారం ఇవ్వగలరు



నర్సంపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) వజ్జ నారాయణ తండ్రి వీరయ్య, గ్రామం పదుగోని గూడెం, మండలం గుండాల, జిల్లా భద్రాద్రి కొత్తగూడెం మంగళవారం రోజు ఖానపూర్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ధరకాస్తు ప్రకారం తన పెద్ద కుమారుడైన సాయి వర్ధన్,:17 , ఖానాపూర్ మండలం లోని, అశోక్ నగర్ గ్రామంలో గల సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు, తేది 16.02.2025 నాడు ఉదయం తోటి విద్యార్థులతో జరిగిన గొడవను మనసులో పెట్టుకొని, 17.02.2025 శుక్రవారం నాడు ఉదయం అందజ 06:00 గంటలకు, స్కూల్ నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్ళినాడని ధరకాస్తు ఇవ్వగా, మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు . విద్యార్థి స్కూల్ నుండి వెళ్ళునపుడు వైట్ టీ షర్ట్, లోయర్ ధరించి ఉన్నాడు. ఎవరికైన ఇట్టి వ్యక్తి యొక్క సమాచారం తెలిసినచో ఎస్సై ఖానాపురం సెల్ నెంబర్ .8712685234, పోలీస్ స్టేషన్ 8712585025 లకు సమాచారం. అందించగలరని ఎస్సై రఘుపతి కోరారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






తెలంగాణ పత్రిక, నల్లగొండ ఫిబ్రవరి 18:వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని , ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు.వనమహోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయేందుకు ఆస్కారం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా పారిశుధ్యం తదితర విషయాలలో వార్డు అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు సమస్య ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇటీవల వీఆర్వోల నుండి వార్డ్ ఆఫీసర్లు గా నియమించిన సిబ్బంది వారి పని విధానాన్ని తెలుసుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పురోగతిని ఆమె సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో శానిటేషన్ ,తడి చెత్త ,పొడి చెత్త,చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మర్రిగూడ బై పాస్ లో ఎం ఎన్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను,మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠ దామాన్ని పరిశీలించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ,విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



తెలంగాణ పత్రిక ఖమ్మం/వైరా ఫిబ్రవరి 18తల్లాడ పట్టణంలో కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు నాగులు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రారంభించారు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పుల్లారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ముందుగానే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఓటమిని అంగీకరించి అభ్యర్థులను నిలపలేదని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మూడు స్థానాలను కైవసం చేసుకుంటుందని ఉపాధ్యాయ గొంతుకై సర్వోత్తమ రెడ్డి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారని తప్పకుండా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా తల్లాడ పట్టణంలోని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దామోదర ప్రసాద్, ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు నాయుడు,రాఘవరావు,సుదర్శన మిశ్రా,మట్టాప్రసాద్, సాయిచంద్,కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు,రాయల రమేష్,చౌడ నాగేశ్వరావు,అశోక్,కటికి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యార షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):మైనంపల్లి హనుమంతరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గజ్వేల్ లో గల గ్యార షరీఫ్ దర్గాలో మంగళవారం గజ్వేల్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్కల్ మైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శులు నాయిని యాదగిరి, గోపాలరావు పంతులు, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, కాలకల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ పంతులు, కాలకల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, జగదేపూర్ కాంగ్రెస్ నాయకులు బంగారు రెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని తిరుపతి, ఉప్పల ప్రవీణ్ గుప్తా, బాలయ్య గారి రాజు, మామిడి కృష్ణ, కరుణాకర్ రెడ్డి, సమీర్ ఇర్షద్, సూరజ్, జమీల్ మిర్షద్, ఖలీమ్, ఇర్షద్ బాబా, మహమ్మద్ రహీం, ఆరిఫ్ బాబా, నాగరాజు, చంద్రయ్య తదితరు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం (కైలాసపురం) రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత యాదయ్యగౌడ్ దంపతులు, బాలేష్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శ్రీ రేణుకఎల్లమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని, రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని, అందులో భాగంగా మంగళవారం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, దైవ నామస్మరణ తోటి మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ నెల 23 న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ కూసినా నిద్రలేవని యంత్రాంగం....



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఉమ్మడి నిజాంబాద్ జిల్లా పరిధిలోని కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా? లేదా? అని ప్రజలు నివ్వెర పోతున్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున ప్రభుత్వం ఫిబ్రవరి 3 నుండి ఏప్రిల్ 3 వరకు ఎన్నికల కోడ్ అమలు చేసింది. అయితే పిట్లం మండలంలో ఎన్నికల కోడ్ అసలు అమలు కావడంలేదనె విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, డాబాలలో మద్యం సేవించడం,రాజకీయాల గురించి చర్చించడం, ఎన్నికలకు సంబంధించిన బ్యానర్రు ఫ్లెక్సీలను అతికించడం జరప కూడదనే నియమము ఉన్నప్పటికీ, దానికి విరుద్ధంగా డాబాల్లో మద్యం సిట్టింగ్ లు జరుగుతున్నాయని, విచ్చల విడిగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలనే ఉద్దేశంతో ,ప్రభుత్వం ఎన్నికల నియమావళి విధించినప్పటికీ, దానిని తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. దీనికి సంబంధించి పోలీసు అధికారులు నిమ్మకు నిరెత్తి నట్టు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు లేవనెత్తుతున్నాయి. ఇకనైనా సంబంధిత పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ సదస్సు.

# ఇంఫాక్ట్ ఇంటర్నేషనల్ బృందం వారిచే....




నిజామాబాద్ జిల్లా. కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18. కోటగిరి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ బృదాం చేత విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీహరి మోటివేషనల్ స్పీకర్స్ నక్క నవీన్ నరహరి , అనిల్ రెడ్డి విఠలేశ్వర్ పాల్గొని తమ అద్భుతమైన ఉపన్యాసాల ద్వారా విద్యార్థులకు ప్రేరణను కల్పించారు.విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు జీవితంలో ఎదగడానికి క్రమశిక్షణ, నైతిక విలువల పై పలు అంశాలను క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ తమ తల్లిదండ్రుల పట్ల విధేయత కలిగి ఉండి వారి కష్టాన్ని గుర్తించి చదువుకోని జీవితంలో ఎదగాలన్నారు.తల్లిదండ్రుల పట్ల విద్యార్థుల బాధ్యతను తెలియజేసినందుకు విద్యార్థులంతా ఎంతో భావోద్వేగానికి గురికావడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..... విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలకు వక్తలుగా వచ్చిన అతిథులకు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున శాలువా వేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు బర్ల సాయిలు మల్లికార్జున్ విజయ్ కుమార్ గణేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యారిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఎంపీపీ యస్ స్కూల్లో 4వ క్లాస్ చదువుతున్న వేల్పుల జైతిక్

### అంబేద్కర్ గారు అంటే ఈ పిల్లోడికి అపార అభిమానం



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ స్కూల్లో ఫోర్త్ క్లాస్ చదువుతున్న వేల్పుల జైతిక్ అంబేద్కర్ మీదన్న అపార అభిమానంతో అంబేద్కర్ వారసుడుగా,వాళ్ళ ఇంట్లో అంబేద్కర్ భావజాలం ఉండటం వలన ఇతనికి కూడా అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలనే తపన. ఈ బాబు పుట్టినరోజు నుండి కొన్ని సంవత్సరాల వరకు పేరు పెట్టలేదు" కుటుంబ సభ్యులు అందరూ ముద్దుగా బన్నీ అని పిలుచుకునేవారు "గుర్తెరిగాక తనకు జై భీమ్ లో జై అనే పదం ఉండాలని కోరుతూ.. జైతీక్ అనే పేరుని పెట్టించుకున్నాడు. ఈ పిల్లాడు పుట్టిన తేదీ ఏప్రిల్ 13" కానీ అంబేద్కర్ పుట్టినరోజు తన పుట్టినరోజు కూడా జరుపుకోవాలని నిర్ణయించుకున్నాడు అలాగే కొనసాగుతున్నది. ఏది ఏమైనా,, ఈ వయసులో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించటం మంచి వ్యక్తిత్వం. స్కూల్లో జరిగిన చిల్డ్రన్ ప్రోగ్రాంలో అంబేద్కర్ గారి వస్త్రధారణతో అందరి ముందు అంబేద్కర్ భావాన్ని ఇలా ప్రదర్శించడం గొప్ప విషయం. వర్ధిల్లాలి అంబేద్కర్ గారి ఆలోచన విధానం.



## విజ్ఞాన్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల ఇంటర్నెల్ మార్కుల తనిఖీ



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18 మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి జి. కృష్ణహరి అధ్వర్యంలో ఉపాధ్యాయ అధికారులు పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల మార్కులను తనిఖీ చేశారు. మార్చి 21 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు వార్షిక పరీక్షలలో కలపనున్నందున విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల రికార్డులలో వేసిన మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల, పాఠశాల పరిస్థితులను కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహరాచారి, బొప్పాపూర్ హై స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి , అల్మాస్‌పూర్ హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక, నల్లగొండ ఫిబ్రవరి 18: వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని , ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు.వనమహోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయెందుకు ఆస్కారం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా పారిశుధ్యం తదితర విషయాలలో వార్డు అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు సమస్య ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇటీవల వీఆర్వోల నుండి వార్డ్ ఆఫీసర్లు గా నియమించిన సిబ్బంది వారి పని విధానాన్ని తెలుసుకోవాలని కోరారు.

నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పురోగతిని ఆమె సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో శానిటేషన్ ,తడి చెత్త ,పొడి చెత్త,చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మర్రిగూడ బై పాస్ లో ఎం ఎన్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను,మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠ దామాన్ని పరిశీలించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ,విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## జనావాసాల్లోకి చుక్కల జింక



కొడిమ్యాల ఫిబ్రవరి 18.తెలంగాణ పత్రిక. అడవిలో నుండి దారితప్పి చుక్కల జింక జనావాసాల్లోకి మంగళ వారం వచ్చింది.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలోని ఓ ఇంటి శివారులో ఉదయం చుక్కల జింక కనపడడంతో గ్రామస్తులు ఆటవిశాఖ అధికారులకు సమాచారం అందించారు.ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని జింకని పట్టుకన్నారు. వెనక కాలు విరిగిపోయి తీవ్ర రక్తస్రావం కావడం తక్షణమే ఆటోలో కొడిమ్యాల మండల కేంద్రంలోని పశువుల వైద్యశాలకు తరలించారు. ఉదయం పూట హాస్పటల్ లో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కాంపౌండర్ ట్రీట్మెంట్ చేసిన అనంతరం కరీంనగర్ డిర్ పార్క్ తరలించారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహిమొద్దీన్ మాట్లాడుతూ చుక్కల మగ జింక గాయాలతో పూడూరు లో ఓ ఇంటి సమీపంలో దొరికిందని ప్రభుత్వ ఆసుపత్రి ట్రీట్మెంట్ తర్వాత కరీంనగర్ లోని డీర్ పార్క్ కు తరలిస్తామని తెలిపారు.

## చర్ల మండలంలో హల్ చల్ చేస్తున్న దొంగల ముటా



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక): చర్ల మండల కేంద్రం లో గత కొన్ని నెలలు గా రాత్రి సమయంలో దొంగతనాలు జరుగుతున్నాయి. చర్ల కేంద్రంలోనే కాక మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఉన్న గృహంలో ఎవరు లేని సమయాన్ని లక్ష్యంగా పెట్టుకొని వరుస దొంగతనాలకు పాల్పడు తున్నారు. చర్ల మండల పరిధిలో గల సత్యనాపురం గ్రామ నివాసి నడిమిపల్లి రామచంద్రరావు రాజు కుటుంబ సభ్యులు గృహంలో లేని సమయంలో మంగళవారం రాత్రి సమయంలో విలువైన వస్తువులు, నగదు దొంగిలించినట్లు తెలుస్తుంది. రామచంద్రరావురాజు వారి బంధువుల ఊరికి వెళ్ళిన సమయంలో ఈ సంఘటన జరిగిందని సత్యనారాయణ పురం గ్రామస్తులు, వారి బంధువులు, తెలిపారు. ఈ సమాచారం మండల పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వటంతో సీఐ రాజువర్మ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, ధర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.. హెల్మెట్ ధరించాలి..: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, 18, (తెలంగాణ పత్రిక): రోడ్డు భద్రతా నియమాలు పాటించండి, హెల్మెట్ ధరించండి, ఇది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు, కలెక్టరేట్ కార్యాలయ వివిధ శాఖల ఉద్యోగులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలో వివిధ శాఖల్లో పని చేయుచున్న బైక్ కలిగిన ఉద్యోగులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని హెల్మెట్ యొక్క ఉపయోగం ట్రాఫిక్ నిబంధనలపై వారికి డిఆర్ఓ భుజంగరావు ఆధ్వర్యంలో సంబంధిత సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, కలెక్టరేట్ ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచన చేశారు. ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యమని బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణించవద్దని, మనకోసం మన కుటుంబం ఆధారపడి ఉందని, మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కుని కోల్పోతుందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బైక్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రజలలో చైతన్యం కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఒలంపియాడ్ లో సత్తా చాటిన 'డఫోడిల్స్' విద్యార్థులు

### పాఠశాల స్థాయి నుంచే ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెట్టాలి
### డఫోడిల్స్ (సీ.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్
### పాఠశాల యాజమాన్యనికి,విద్యార్థులను ప్రముఖులా అభినందనలు!



నర్సంపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) ప్రస్తుత పోటీ ప్రపంచంలో జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్, మెడికల్ సీటు సాధించడం కష్టతరంగా మారింది. పాఠశాల స్థాయి నుంచే ఉత్తమ ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెడితే నేటికాలంలో సీటు సాధించడం సులభమవుతుందని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాల విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటిన సందర్భంగా విద్యార్థులుకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..విద్యార్థులు రాబోయే పరీక్షల్లో కూడా కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలో చెప్పిన పాఠాలే కుకుండా, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి వద్ద కూడా నిరంతరం చదువుపై దృష్టి సారించేలా చూడాలని ముఖ్యంగా ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని దాగి ఉన్న సృజానాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.తమ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థిని తమ ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారని, వారి అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులకు సిలబస్‌లో ఉన్న పాఠాలే కాకుండా, ప్రత్యేక పాఠ్యాంశాలను కూడా జోడించి బోధిస్తున్నామని అన్నారు.అనంతరం పాఠశాల యాజమాన్యనికి విద్యార్థులను ప్రముఖులా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులుసి.హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, అనూష ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కంఠమేశ్వరునికి బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మండలం ముతోజిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమేశ్వరుని బోనాల పండుగకు నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముతోజిపేట గౌడ సంగం బొట్టు పెద్ద మనిషి వేముల చిన సాంబయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మండ కుమార్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు దూపటి మల్లయ్య గౌడ్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంగళవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాన్ గౌడ్, టీపీసీసీ నభ్యులు పెండెం రామానంద్,మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ , మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,కార్యదర్శి పోశాల రాంబాబు గౌడ్, ,దూపటి సుదర్శన్ గౌడ్,కోశాధికారి తాళ్లపెల్లి రవీందర్ గౌడ్ విగ్రహా ల దాత మండ రాజు గౌడ్, దూపటి కనుకయ్య గౌడ్,బూర సుమన్ గౌడ్, గాదెగోని శ్రీనివాస్ గౌడ్, మండ మహేందర్ గౌడ్, తాళ్ల పెల్లి విజేందర్ గౌడ్,దూపటి చేరాలు గౌడ్, దూపటి ఆనంద్ గౌడ్,సుదర్శన్ గౌడ్,గాంధీ గౌడ్, బుచ్చిరాములు గౌడ్, వెంకటేవర్లు గౌడ్, దూపటి కిరణ్ గౌడ్, దూపటి నవీన్ గౌడ్, దూపటి కర్ణాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్సమన్ నాయక్, బైరి మురళి, గజ్జి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బంకుల్లో 'స్మార్టుగా' మోసాలు?



రాంనగర్ : పెట్రోల్ బంకుల్లో రోజురోజుకూ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇటీవల హైదరాబాద్, సూర్యపేట, నల్లగొండ, సిద్దిపేట ప్రాంతాల్లో ఘటనలు వెలుగు చూశాయి. వాహనదారులు అప్రమత్తంగా ఉంటే మోసాల బారినపడకుండా ఉండొచ్చు.. కానీ, ఏమరుపాటుతో మోసపోయే సందర్భా లెన్నో ఉన్నాయి. మోసాలను గుర్తించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తూనికలు, కొలతలశాఖ అధికారులు సూచిస్తున్నారు. బంక్‌లో పెట్రోల్ కొట్టడం ప్రారంభించగానే 1,2,3 రీడింగ్ కనిపించకుండా నేరుగా 5,6,7,8కు జంప్ అవుతుందట. దీంతో రావాల్సిన పెట్రోల్ కన్నా తకువగా వస్తుంది. మాటల్లో పెట్టి తకువ ఇంధనం నింపి, ఎకువ డబ్బులు వసూలు చేస్తుంటారు. రూ.100 పెట్రోల్ అడిగితే అటెండెంట్ అంతకుముందు కొట్టిన రూ.50రీడింగ్ నుంచి ప్రారంభిస్తాడు.

దీంతో కేవలం రూ.50 ఇంధనాన్ని మాత్రమే పొందుతారు. ఇది షార్ట్ ఫ్యూయలింగ్ మోసం. కార్లలో ఇంధనం నింపుకొనేవారు వాహనం కిందకు దిగరు. దీంతో రీడింగ్ మార్చకుండానే ఫిల్ చేస్తుంటారు. ఎప్పుడు పెట్రోల్ కొట్టించినా కారు దిగి మీటర్ దగ్గరికి వెళ్లి పోయించుకోవాలని సూచిస్తున్నారు. పెట్రోల్ పోసే వ్యక్తి మిషన్‌ను తరచుగా నిలిపివేస్తుంటే మోసం చేస్తున్నట్టుగానే భావించాలి. మిషన్ వేగంగా పనిచేస్తున్నా ఇంధనం తక్కువగా వచ్చే అవకాశం ఉం టుంది. అనుమానం వస్తే పెట్రోల్‌ను పరీక్షించాలని బంక్ యజమానులను డిమాండ్ చేయాలి. రూ.100,2 00,500,1000 ఇలా రౌండ్‌ఫిగర్‌గా పెట్రోల్‌ను పోయించుకోవడంతో సులభంగా మోసం చేస్తారు. వీలైనంత వరకు రౌండ్‌ఫిగర్‌గా ఫ్యూయల్ కొట్టించుకోకూడదు. మెషీన్, మీటర్ పూర్తిగా ఆగిన తర్వాతే ట్యాంక్ నుంచి నాజిల్‌ను బయటికి తీయాలని అటెండెంట్‌కు ముందుగానే చెప్పాలి. పెట్రోల్ కల్తీ అయినట్టు అనుమానం వస్తే వెంటనే లిట్మస్ పేపర్‌తో పరీక్షించాలి. వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం..

బంకు యాజమాన్యం లిట్మస్ పేపర్లను అందుబాటులో ఉంచాలి. లిట్మస్ పేపర్‌పైకొన్ని చుకల పెట్రోల్ పోస్తే అది పూర్తిగా ఆవిరైన తర్వాత ఎలా ంటి మరకలూ కనిపించకపోతే అది స్వచ్ఛమైన పెట్రోల్‌గా, మరకలు ఉంటే అది కల్తీ పెట్రోల్‌గా నిర్ధారించుకోవాలి.

పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాలపై పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ లేదా సంబంధిత ఆయిల్ కంపెనీ వెబ్‌సైట్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు. బంకుల్లో ఉండే కంప్లయింట్ బుక్‌లోనూ ఫిర్యాదును రిజిస్టర్ చేయవచ్చు. ఆడిట్, తనిఖీల సమయంలో వాటిని సమీక్షిస్తుంటుంది.

## అన్విత... మోసాల పంట..?

హైదరాబాద్: తెలంగాణలో రియల్ భూం కొన్ని కంపెనీలకు కాసుల పంట కురిపిస్తోంది. వివాదాస్పద భూముల్లో పాగా వేయడం, కస్టమర్లకు అంటగట్టి తప్పించుకోవడం షరా మామూలే. కొన్ని కంపెనీలు అయితే ప్రీలాంచ్ పేరుతో డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేస్తాయి. దీనికి చక్కటి ఉదాహరణ సాహితీ ఇన్‌ఫ్రా. సామాన్యుల సొంతింటి కలను ఆసరాగా చేసుకుని ప్రీలాంచ్ పేరుతో డబ్బులు వసూలు చేసే కంపెనీలు చాలానే ఉన్నాయి. వాటిలో అన్విత బిల్డర్స్ ఒకటి. తాజాగా ఈ కంపెనీకి సంబంధించిన ఆఫీసులు, ఓనర్ల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలకు దిగడంతో ఈ కంపెనీ వ్యవహారాలపై చర్చ జరుగుతోంది.అన్విత బిల్డర్స్ కార్యాలయాల్లో ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాలు నిర్వహించారు ఐటీ అధికారులు. వచ్చిన ఆదాయానికి చెల్లించిన పన్నులకు మధ్య భారీగా తేడాలు ఉన్నట్టు గుర్తించారు. అంతేకాదు భారీగా పన్ను ఎగవేసినట్టు కూడా తేలింది. అన్విత బిల్డర్స్ కార్యాలయాల్లో భారీగా రికార్డులను సీజ్ చేశారు. జూబ్లీహిల్స్, రాయదుర్గం, చైతన్యపురి, మలక్‌పేట్, కొల్లూరులోని ఎండీ బొప్పన అచ్యుతరావు, డైరెక్టర్ బొప్పన అనూప్ ఇళ్లు, ఆఫీసుల్లో ఈ సోదాలు చేశారు అధికారులు. సింగపూర్, దుబాయ్‌లో ఇంటీరియర్ బిజినెస్ ద్వారా భారీగా ఆదాయాన్ని సంపాదించినట్టు గుర్తించారు అధికారులు. అసలు ఈ కంపెనీకి పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయన్న దానిపై యాజమాన్యం, డైరెక్టర్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు కూడా తేల్చినట్టు తెలుస్తోంది.